

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

2-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 30, పేజీలు : 10+4 వెల : 6.50


దేశంలో నిరుద్యోగం 7.45%కి పెరుగుదల

గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం, 36 మంది సజీవ దహనం

5లో

## పెళ్లి కాదందని పొడిచి చంపాడు

### కాకినాడ యువతిపై బెంగళూరులో కత్తితో దాడి

### 16 సార్లు పొడిచిన 'సహోద్యోగి'

### ఆసుపత్రికి తరలిస్తుండగా యువతి మృతి



హత్యకు గురైన లీలా పవిత్ర (ఫైల్)

**బెంగళూరు, మార్చి 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి లీలా పవిత్ర (28) దారుణ హత్యకు గురయింది. తనను దూరం పెట్టి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధం అయిందన్న కోపంతో ఆమె ప్రియుడు అత్యంత కిరాతకంగా ఆమెను పొడిచి చంపేశాడు. బెంగళూరు నగరంలోని జీవనబీమా నగర పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 7.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లీలాపవిత్ర స్వస్థలం కాకినాడ. ఉద్యోగ నిమిత్తం బెంగళూరు వెళ్లి దొమ్లూర్‌లోని ఒక ప్రైవేటు ల్యాబ్‌లో పనిచేస్తోంది. అదే లేబ్‌లోపనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లాకుచెందిన దివాకర్ అనే వ్యక్తితోఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి బంధం గురించి లీలా తన ఇంట్లో వారికి చెపితే పెళ్లికి అంగీకరించలేదు. ≫2



దివాకర్ (ఫైల్)

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హబ్‌లు

● ఆస్పత్రులు ఏర్పాటుచేస్తే ఐదెకరాల స్థలం ● ప్రత్యేక వైద్యులకు స్థిర నివాసం

● ఆస్పత్రుల నిర్వహణకు ప్రత్యేకాధికారులు ● అందరికి అందుబాటులో వైద్యం: సిఎం జగన్



**విజయవాడ, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అత్యాధునిక వైద్య, ఆరోగ్యసేవలు అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రతి జిల్లా కేంద్రంలోను, నగరాల్లో కచ్చితంగా ఒక హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. హబ్‌ల పరిధిలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించడానికి ముందుకువచ్చే వారికి ప్రభుత్వం అయిదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తుంది. సామాన్యులు, మధ్యతర గతి వర్గాలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది.

పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ఆధ్యానిక ఆస్పత్రులన్నిం టిని స్థానికంగా అందుబాటులోకి తీసుకుని వస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు. సూపర్ స్పెషాలిటీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. గ్రామ వార్డుల నుంచి నగరాల వరకు ప్రతి కుటుంబానికి అత్యంత సమీపంలోవైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చెపట్టారు. రాష్ట్రంలో హెల్త్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. హెల్త్ హబ్‌లో ఆధునీక వైద్యశాలలు ఏర్పాటు చేసేవారికి స్థల వసతి కల్పించే విషయం లోను ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్యసేవలను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి బోధనాస్పత్రి వరకు అనేక ఆధునీకసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రుల్లోలేని ఆధునిక వైద్య సదుపాయాలు, సాంకేతికంశాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆస్పత్రుల నిర్వాహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించామన్నారు, ఆస్పత్రుల కార్యనిర్వాహణ విషయంలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నందు వలన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఏ విషయంలోను అవినీతి, అవకతవకలకు తావులేకుండా ప్రయోజనకరమైన రీతిలో రోగులకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రత్యేక అధికారులు బిల్డింగ్ సర్వీసులు, ఫెసిలిటి మేనేజ్‌మెంటు సర్వీసులు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సేవలను నిర్వహించాల్సి వుంటుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుంచి బోధనాస్పత్రుల వరకు ఆస్పత్రుల నిర్వాహణ కోసం అధికారులను నియమించేందుకు అనుమతినిచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఉత్తమ నిర్వాహణ పద్దతులకు అనుగుణంగా కొత్తగా నిర్మిస్తోన్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్మాణాలు ఉండాలని అధికారులను ఆదేశించారు, ఆస్పత్రుల్లో బెడ్ల నిర్వహణ, బాత్రూమ్‌ల నిర్వహణ, పరిశుభ్రత విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రోగులకు అందించే ఆహారంలో నాణ్యతతో పాటుగా, పోషక విలువలుండాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం పారదర్శకత లోపించినా బాధ్యులపై కఠిన చర్యలుంటాయని తెలిపారు. అలాగే రోగుల విషయంలోగాని, ఇతరుల విషయంలోగాని ఆస్పత్రుల్లో రిసెప్షన్ విధానం ఉండాలన్నారు. అత్యుత్తమ నిర్వాహణ పద్దతులను ప్రభుత్వాస్పత్రుల్లో పెట్టాలన్నారు. హెల్త్ కార్డుల్లో సంబంధిత వ్యక్తి ఆరోగ్య వివరాలన్ని కుడా క్యూఆర్‌కోడ్ చేయాలని సూచించారు. పరీక్షలు, వాటి ఫలితాలు చేయించుకుంటున్న చికిత్సలు వినియోగిస్తున్న మందులు, ఇలా ప్రతి వివరాలను ఆ వ్యక్తి డేటాలో భద్రపర్చాలన్నారు, రాష్ట్రంలో కరోనా థర్డ్‌వేవ్ వచ్చినా తట్టుకునే దిశలో అన్ని చర్యలను చేపడుతున్నట్లు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం ≫2

## మళ్లీ భగ్గుమన్న గ్యాస్

### ఇళ్లకు రూ. 50, వాణిజ్యావసరాలకు రూ. 350.50 పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలోని చమురు కంపెనీలు సామాన్యుల నెత్తిన గ్యాస్ భారాన్ని మరోసారి పెంచాయి. మార్చి నెల మొదటి తారీఖున చమురు కంపెనీలు గృహ వినియోగదారులు వాడే ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50ని పెంచాయి. దీనికి తోడు వ్యాపారులు వినియోగించే కమర్షియల్ సిలిండర్ ధరలను కూడా రూ.350.50ను పెంచుతున్నట్లు చమురు కంపెనీలు ప్రకటించాయి. 2023 ప్రారంభంలో జనవరి నెలలో కమర్షియల్ సిలిండర్ల ధరను రూ.25 పెంచిన విషయం విదితమే. తాజా పెంపు తర్వాత గృహ వినియోగదారులు ఉపయో గించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరలు ఢిల్లీలో రూ.1,103, ముంబైలో రూ.1,102.5, కోల్‌కతాలో రూ.1,129, చెన్నైలో రూ.1,118.5, హైదరాబాద్‌లో రూ.1,105కి చేరుకు న్నాయి. ఇక వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగిన తర్వాత ఢిల్లీలో ≫2

## ఈ సమ్మర్ మరింత వేడి!

### రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఫిబ్రవరిలోనే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవిచాలా హాట్‌గా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతవారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 11 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. దేశంలో 1877 తర్వాత ఈ ఫిబ్రవరిలోనే గరిష్ట సగటు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ యేడాది సగటు ఉష్ణోగ్రత 29.54 డిగ్రీలుగా నమోదయిందని గ్లోబల్ వార్మింగ్ కారణంగానే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై మార్చి 1 నుంచి రోజువారిగా నిఘా ఉంచాలని ఆదే ≫2

## రూ.2,2929 కోట్ల రుణానికి కేంద్రం అనుమతి

**విజయవాడ, మార్చి1, పభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్కరణల అమలుకు అనుగుణంగా రాష్ట్రానికి కేంద్రం కొత్తగా రుణం తీసుకునేందుకు అనుమతి నిచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును ఉచితంగానే అందిస్తుంది. విద్యుత్తు వినియోగానికి సంబంధించి రైతుల వ్యవసాయ భూములకు మోటార్లు బిగిస్తుంది. తదనుగుణంగా బిల్లు వచ్చినా ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ మొత్తాలను రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసింది. రైతుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా రా ష్ట్రమంతటా అమలు చేయాలని నిర్ణయించింది. ఇలా విద్యుత్తు సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలు తమ జీఎస్‌డీపీలో 0.5శాతం మేర అదనపు రుణం తీసుకునేందుకు కేంద్రం అనుమతినిచ్చింది. విద్యుత్తు సంస్కరణలు అమలుచేస్తున్న క్రమంలో వ్యవసాయ మోటార్లుకు ప్రభుత్వం మీటర్లు పెడుతుంది. ఇందుకు అవసరమైన డబ్బును రుణంగా పొందెందుకు కేంద్రం రాష్ట్రానికి రుణం తీసుకునే అవకాశం కల్పించింది. గత నెల్లో రెండవ విడుత 2,929 కోట్లును రుణంగా తీసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మొత్తంతో కలిపితే నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో రూ.55,718 కోట్లు బహిరంగ మార్కెట్ ద్వారా రుణాలు పొందేందుకు రాష్ట్రానికి కేంద్రం అనుమతిని ఇచ్చింది. ఇందులో ఫిబ్రవరిలోనే రూ.5,858 కోట్ల మేర రుణం తీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు సంస్కరణల అమలు నేపథ్యంలోనే కొత్త రుణంతీసుకునేందుకు కేంద్రం అనుమతించింది. ఇంధనశాఖ సిఫార్సు మేరకే రుణంతీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు మోటార్లకు మీటర్లును అమలు చేసే కార్యక్రమాన్ని క్రమంగా అమలు చేసింది.

## జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షల కోట్లు

5లో

## గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

### వెళ్లిపోతున్న కంపెనీలను వెనక్కి తెస్తాం

### చితూరు కేంద్రంగా క్రీడల వర్సిటి: విద్యార్థులతో నారాలోకేష్



**పాకాల/చంద్రగిరి, మార్చి 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా నాడు నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా వుండేదనీ, నేడు గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, గాదంకి టోల్‌ప్లాజా నుండి బుధవారం 31వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. పాకాల మండలం, ఇర్రంగారి పల్లిలో విద్యార్థులు, యువతతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం చేపట్టాక ఏటా జాబ్ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు వంద రోజుల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకువస్తామన్నారు.

ప్రతి నియోజకవర్గంలో బిసి, ఎస్సీ, ఎస్టీ యువతకు ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెళ్ళడించారు. విద్యార్థులకు కేజి నుండి పిజి వరకు పార్యాంశాల ప్రక్షాళన గావించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు మహిళల కష్టాలను వివరించి, వారిని గౌరవించే విధానం అలవరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో అనీషా బి.టెక్ విద్యార్థిని రాష్ట్రం నుండి కంపెనీలు వెళ్ళిపోతున్నాయనీ, ఎటువంటి చర్యలతో తిరిగి కంపెనీలను తీసుకువస్తారని ప్రశ్నించింది. దీనిపై ఆయన స్పందిస్తూ చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్, ఆయనకు ఒక ప్రత్యేకమైన ట్రాక్ వుందన్నారు. లక్ష కోట్లు ప్రజాధనం దోచుకుని జైలుకు వెళ్లిన జగన్ పాలనలో పెట్టుబడులు ఎవరు పెట్టగలరని ఎద్దేవా చేశారు. విద్యార్థుల కష్టాలను తీర్చేందుకై ఆర్టీసి బస్సు చార్జీలు తగ్గించడంతో ఉన్నత విద్య చదివే వారికి ఉచితంగా బస్‌పాస్‌లు ఇస్తామన్నారు. అదేవిధంగా పాత ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం తీసుకువస్తామన్నారు. విదేశీ విద్య పథకం అమలు చేస్తామన్నారు.

"శ్రీధర్" ప్రశ్నకు సమాధానమిస్తూ అమరరాజా తెలంగాణకు తరలిపోవడంతో దాదాపు 20 వేల మంది యువత ఉపాధి కోల్పోయినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సౌకర్యాలపై 'పవిత్ర' ప్రశ్నించడంతో ప్రస్తుతం మంగళగిరిలో ఎన్టీఆర్ సంజీవని అమలు చేస్తున్నామనీ, ఇందులో ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిపై (హెల్త్ ప్రొఫైల్ స్టెడీ) అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయ ≫2

## వివేకా హత్యకేసు


### వైఎస్ భాస్కర్ రెడ్డికి మళ్లీ

## సిబిఐ నోటీసులు

**కడప క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు శరవేగంగా సాగుతోంది. ఈ కేసులో సిబిఐ అన్ని కోణాల్లో విచారణ ముమ్మరం చేసింది. తాజాగా వివేకా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్.భాస్కర్‌రెడ్డికి సైతం సిబిఐ మరో మారు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 12న కడపలో విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. పులివెందులలోని ఆయన ఇంటికి వెళ్లిన సిబిఐ అధికారులు భాస్కర్‌రెడ్డికి నోటీసులు అందజేశారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు కేంద్ర కారాగార అతిథి గృహానికి విచారణకు రావాలని పేర్కొన్నారు. ఇప్పటికే వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డిలను హైదరాబాదులోని సిబిఐ కార్యాలయంలో 2 సార్లు ప్రశ్నించారు. తాజాగా వైఎస్‌భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి నోటీసులు అందజేశారు. వివేకా హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలో సాక్షాధారాలు చెరిపివేయడంతో పాటు కేసులో బారీ కుట్ర కోణం దాగి ఉన్న అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి భాస్కర్‌రెడ్డిని సిబిఐ విచారణకు పిలిచినట్లు సమాచారం. వివేకా హత్య జరగడానికి కొన్ని గంటల ముందు నిందితుడు సునీల్‌యాదవ్ భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఉన్నట్లు సీబీఐ అధికారులు గూగుల్ టేక్ ఔట్ ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. ఈ మేరకు భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి ఈనెల 12న హాజరు కావాలన్నారు. గత నెల ఫిబ్రవరి 23న నోటీసులు జారీ చేయగా అప్పట్లో భాస్కర్‌రెడ్డి రాలేనని సమాధానం ఇచ్చారు. అయితే 2వ సారి విచారణకు రావాలనడం ఈ కేసులో ప్రాధాన్యత సంతరించుకుంది.

## హైదరాబాద్‌లో రాలిన మరో విద్యార్థి

### క్లాస్ రూమ్‌లోనే ఉరివేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



### నార్సింగి శ్రీచైతన్య కాలేజీలో ఘటన

### న్యాయం చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ఆందోళన

"అమ్మా నాన్న అన్న నేను ఈపనిచేస్తున్నందుకు నన్ను క్షమించండి. మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. మీరు బాధపడితే నా ఆత్మ శాంతించదు..అన్నా అమ్మానాన్నలను నువ్వే బాగా చూసుకోవాలి. అన్నా నేనులేని లోటు అమ్మానాన్నలకు రానీయకు. ప్రిన్సిపల్ ఇంచార్జ్, లెక్చరర్ల వల్లే చనిపోతున్నా .కృష్ణారెడ్డి, ఆచార్య శోభన్, నరేష్ వేధింపులలు తట్టుకోలేక పోతున్నా ...ఈముగ్గురూ హాస్టల్‌లో విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు. నన్ను వేధించిన ఈముగ్గురిపై చర్యలు తీసుకోండి .అమ్మా నాన్న లవ్ యూ, మిస్ యూ ఫ్రెండ్స్ "అంటూ ఇంటర్ విద్యార్థి సాత్విక్ రాసినసూసైడ్ నోట్.

**హైదరాబాద్ (నార్సింగి) మార్చి 1 ప్రభాతవార్త :** కార్పోరేట్ కళాశాల యాజమాన్యం ఒత్తిడికి ఎంతో భవిష్యత్తు ఉన్న మరో విద్యా కుసుమం రాలిపోయింది. తను నిత్యం చదువుకుంటున్న తరగతి గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తనువు చాలించాడు. తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా నిర్లక్ష్యం చేయడంతో నిండుప్రాణం గాలిలో కలిసిపోయింది. స్నేహితులంతా కలిసి తలుపులు బద్దలు కొట్టి ఉరేసుకున్న విద్యార్థిని బయటకు తీసుకువచ్చినా యాజమాన్యం మానవత్వం చూపలేదు. ఆసుపత్రికి వెళ్లేందుకు వాహనాన్ని సమకూర్చలేదు. చేతులపై ≫2

## రాష్ట్రంలో పాలన ఉందా?

### కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి



**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పరిపాలన అనేది ఎక్కడ ఉందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి ఆరోపించారు. అమరావతి రైతులు ఎంతో క్రమశిక్షణగా ఎన్నో రోజుల నుంచి నిరసన తెలుపుతున్నప్పటికి, కనికరించలేని కఠిన మనస్సు సిఎం జగన్‌కు ఉందన్నారు. విజయవాడలో ఆమె కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో బుదవారం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రగతి అనేదే కనిపించని పరిస్థితి ఇవాళ ప్రజలను వేధిస్తూ, పేదలను వెక్కిరించేలా రోజుకో పథకం అంటున్నారు తప్ప, అభివృద్ధి మాత్రం ఒక్కటి లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ మోహన్‌రెడ్డి దివాళా తీసే పరిస్థితికి తీసుకుని వచ్చారన్నారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని మహిళలు, రైతులు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిరసన తెలియజేసినా వారికి న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని దుయ్యబట్టారు. ఏమైనా అంటే కులాలను అడ్డం పెట్టుకుని మాట్లాడుతున్నారన్నారు. సీఎం జగన్ పాలన చూసి ప్రజలు అసహ్యాంచుకుంటు న్నారన్నారు. ఎపిలో శాంతి భద్రతల పరిస్థితులు దారుణంగా వున్నాయన్నారు. స్త్రీల, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతటి దుర్మార్గపు పాలనను ఉహించలేదన్నారు. కాంగ్రెస్ ఎపిలో బలీయంగా ఉందన్నారు. కచ్చితంగా వచ్చే శాసన సభ ఎన్నికల్లో ఓటర్లుపై గట్టి ప్రభావం చూపుతుందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో కాంగ్రెస్ క్యాడరులోనే కాక ప్రజల్లో మనకు ఒక భరోసా ఉందనే నమ్మకాన్ని కలిగించిందన్నారు. తెలంగాణలోను తమ పార్టీ ఈ పర్యాయం అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులంతా సంఘటితంగానే పనిచేస్తామన్నారు.



బుధవారం బెంగళూరులోని దొడ్డగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# గిరిజనుల రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కేంద్ర కుట్ర

## కార్పోరేట్ల చేతుల్లోనే దేశ సంపద: ఎంపి బృందాకరత్

**మిర్యాలగూడ క్రైం,మార్చి 1 ప్రభాతవార్త:** కార్మికులు, కర్షకులు శ్రమించిన వచ్చిన అదాయంతో అదాని, మోడీ ధ్వయం దేశ సంపదను కొల్లగొట్టి కార్పోరేట్లకు దారాదత్తం చేస్తుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమరంగానికి గాలికి వదిలేసిందని మాజీ ఎంపి, అదివాసి అధికార్ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమె మాట్లాడుతూ మోడి బుల్డోజర్ రాజకీయాన్ని అడ్డుకుంటామని, మోడి పతనం మిర్యాలగూడ సభ నుండి ప్రారంభమైందన్నారు. గిరిజన సంక్షేమంలో కోత విధించి గిరిజనుల సంక్షేమం కొరకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందన్నారు. దేశ జనాభాలో 8.6 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 2.7శాతం నిధులు మాత్రమే బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం, గిరిజన ఉపప్రణాళికను తొలగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేదలకు పనులు కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర కుట్ర చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తివేసేందుకు కుట్రచేస్తుందని, అందులో భాగంగానే ఇన్సూరెన్స్ కంపెనీల్లో అదాని కంపెనీల షేర్లతో అర్థిక వ్యవస్థ నీరుగారిపోయిందన్నారు. దేశంలో ధరలు అకాశాన్నంటాయని, వాటిని తగ్గించకపోవడంతో కనీసం నిత్యావసర సరుకులు, గ్యాస్‌ను కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూల కంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు రాయితీపై అహార పదార్థాలు అందించే రేషన్‌షాపులను ఎతివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కెసిఅర్ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలయ్యారని, అటవీ హక్కుల్లో భాగంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమిని అర్హులైన రైతులకు అందిస్తామన్న ప్రకటన వాస్తవవిరుద్ధంగా ఉందని, అందుకు అసెంబ్లీ సాక్షిగా 11.5లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తామనడం శోచనీయమన్నారు. గిరిజన యూనివర్సిటీని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలోనిది కానప్పటికీ వారిని మభ్యపెటేందుకు జిఓల నాటకం అడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు పార్టీకి అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న సమరశీల ఉద్యమాలకు బాటసగా నిలువాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాటాడుతూ గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్‌కుగా చూస్తున్నాయని, గిరిజనుల అభ్యున్నతికి అయా ప్రభుత్వాలు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్నారు.

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హబ్‌లు

>>చేసారు. ఇందుకు అవసరమైన పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగం సంసిద్ధమై ఉండాలన్నారు.ఈ వేవ్‌లో కరోనా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలున్నట్లుగా వైద్యాధికారులు,శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో ఆ దిశలో అన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నారు.పిల్లలకు కోవిడ్ వైద్య చికిత్స కోసం మూడు కోవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఇక్కడ అత్యుత్తమ సేవలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రాంతంలో ఒకటి, తిరుపతిలో ఒకటి, విశాఖలో ఒకటి ఉండే విధంగా పీడియాట్రిక్(పిల్లల)కోవిడ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో సెంటరుకు రూ.180కోట్లు వ్యయంతో నిర్మాణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఇవి అన్ని సమయాల్లోను ఇతర పిల్లల వైద్య సేవలు అందించే దిశలో చర్యలుండాలన్నారు.బోధనాస్పత్రుల్లోను నాడు, నేడు పనులు మరింత వేగవంతంగా నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు.మహిళలు,బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. బాలికల ఆరోగ్య సంరక్షణకు నెలకు ఒక్కసారి కార్యక్రమం పెడుతున్నామన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల నియామకాల్లో మహిళడాక్టర్ ప్రాధాన్యతనివ్వా గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలను ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.వైద్యం కోసం నగరాలకు వెళ్లే పరిస్థితులు లేకుండా ప్రతి గ్రామంలో విలేజీ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇవి రిఫరల్ కేంద్రాలుగాను ఉంటాయన్నారు. ఆరోగ్యశ్రీపై గ్రామ, వార్డు సచివాలయాల్లో హోర్డింగ్‌లు పెట్టాలన్నారు. ఇందులో ఎమ్‌ప్యానెల్ ఆస్పత్రులు, ఆరోగ్యమిత్రల ఫోన్‌నెంటర్లు ఉండాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేస్తున్న 16వైద్యకళాశాల నిర్మాణంలో కొన్నింటి పురోగతి, స్థలాల సేకరణ,ఇతర సాంకేతికంశాలపై ఆయన అధికారులనుంచి తాజా సమాచార నివేదికలు తీసుకున్నారు, కొత్త మెడికల్ కాలేజీల విషయంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన వ్యవస్థను ఏర్పాటుచేసే దిశలో వైద్యరంగంలో ఖర్చులకు వెనుకంజవేయకుండా పలు కీలక మార్పులను తీసుకుని వస్తోన్నట్లు స్పష్టం చేసారు.వైద్యం అందక ఇబ్బంది పడ్డామనే పేదవారు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు అనుగుణంగా వైద్య, ఆరోగ్యరంగంలో అనేక సంస్కరణలను చేపట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో మౌలిక వైద్య సదుపాయాలను కల్పించడంతో పాటుగా ప్రతి జిల్లా కేంద్రంలో హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వీటితో పాటుగా రాష్ట్రంలోని నగరపాలక సంస్థల పరిధిలో హెల్త్‌హబ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. 258 మండలాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.క్రమంగా రాష్ట్రమంతా పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు.ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం నెలకు రెండు సార్లు 104 ద్వారా సంచార వైద్యసేవలు ఉండే విధంగా విధి విధానాలు రూపొందించుకోవాల న్నారు. వీటిలో నిర్దేశిత వైద్య సిబ్బందితో పాటుగా రోగుల అవసరతలకు అనుగుణంగా అన్ని మందులు అందుబాటులో ఉండాలన్నారు. జనభాను దృష్టిలో ఉంచుకుని,తదనుగుణంగా 104 వైద్య సర్వీసుల వినియోగం జరగాలన్నారు.నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలు కుడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. విలేజీ క్లినిక్కుల విధి విధానాలను ఖరారు చేస్తూ ఎస్‌వోపీలు సిద్ధం చేయాలన్నారు.ఆరోగ్య బీమా కంపెనీలు చెల్లిస్తున్న చార్జీలతో పోలిస్తే ఆరోగ్యశ్రీ కింద చెల్లిస్తున్న చార్జీలు చాలా మెరుగ్గానే ఉన్నారు. ఎవరు ఎక్కువ బెడ్లను ఆరోగ్యశ్రీకి కేటాయిస్తే వారికి హెల్త్ హబ్‌లో ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలన్నారు.ప్రత్యేక నిపుణతలు గల మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడి మంచి వైద్యసేవలను అందించే అవకాశం హెల్త్ హబ్స్ ద్వారా నేరవేరుతుందన్నారు. అవయవ మార్పిడి చికిత్సలు చేసే ఆస్పత్రుల ఏర్పాటుపై హెల్త్ హబ్స్‌లో ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటయ్యే ఆస్పత్రుల్లో కనీసం యాభైశాతం బెడ్లను ఆరోగ్యశ్రీ రోగులకు కేటాయించాలన్నారు.వైద్యం కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా హబ్స్‌లో ఆస్పత్రులు ఉండాలన్నారు.

# పొడిచి చంపాడు

>> దీనితో గడచిన రెండునెలలనుంచి లీలా దివాకర్‌ను దూరంపెడుతూ వస్తోంది. ఇటీవలే ఆమెకు మరో వ్యక్తితో వివాహం నిశ్చయమైందని తెలుసుకున్న ప్రియుడు ఆమెపై పగపెంచుకున్నాడు. రాత్రి విధులు ముగించుకుని బయటకు వచ్చిన లీలాపై ఆఫీసు బయటే కత్తితో దాడి చేసాడు. సహోద్యోగులు చూస్తుండగానే పలుమార్లు విచక్షణారహితంగా పొడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దివాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన లీలాను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె ఒంటిపై 16 చోట్ల కత్తితో పొడిచిన గాయాలున్నట్లు తెలిపారు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.



బుధవారం న్యూఢిల్లీలో 'జన్‌ఔషధి రథ్'ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కుటుంబ సంక్షేమ మంత్రి మన్సుఖ్ మాండవీయ

# జి20కూటమిలో తొలిసారిగా విదేశాంగమంత్రుల సదస్సు

**న్యూఢిల్లీ,మార్చి 1:** జి20 దేశాల కూటమి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా భారీ ఎత్తున విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిస్తోంది. జి20 కూటమికి అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ గురువారం ఈసమావేశాన్ని రాష్ట్రపతిభవన్ సాసంస్కృతిక కేంద్రంలోనిర్వహిస్తోంది. సుమారు 40 ప్రతినిధిబృందాలు ఈ సమావేశంలో పాల్గొంటున్నాయి. అలాగే 30కిపైగా అంతర్జాతీయ సంస్థలు కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు విదేశాంగశాఖ కార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు.జపాన్ విదేశాంగమంత్రి మోషిమాసా హాయాషి కూడా ఈసమావేశానికిరావడంలేదన్నారు. భారత్ జపాన్ రెండుదేశాలమధ్య దౌత్యబంధాలు, ద్వైపాక్షిక వాణిజ్య బంధాలు పటిష్టంగా ఉన్నాయన్నారు. అలాగే భారత విదేశాంగమంత్రి డా.జైశంకర్ తన చైనా విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్‌తో భేటీ అవుతారు. ఇప్పటికే విదేశాంగమంత్రి వివిధ దేశాల తన శాఖల మంత్రులతో సంప్రదింపులు చర్చలుప్రారంభించారు. రెండోరోజుకూడా జైశంకర్ మరికొందరు మంత్రులను కలుసుకుంటారు. ఉక్రెయిన్‌రష్యా మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఖచ్చితంగా జి20 విదేశాంగమంత్రుల సమావేశంలో ఇదొక అంశంగా చర్చకు వస్తుందన్నారు. అలాగే యుద్ధం వల్ల ఆర్థిక ప్రభావం, అభివృద్ధిపై ప్రభావం వంటి వాటిపైనా చర్చలుజరుపుతారు. ఈ చర్చల్లో బ్రెజిల్;తుర్కియే, ఆస్ట్రేలియా, నైజీరియా, మెక్సికో వంటి దేశాలకు చెందిన మంత్రులు ఇప్పటికే హాజరయ్యారు. ఇక విదేశాంగ మంత్రుల సమావేశంపరంగా భారత మంత్రి రెండు సెషన్లకు అధ్యక్షత వహిస్తారు. మొదటి సెషన్‌లో ఆహారభద్రత, ఇంధన సంరక్షణ, భద్రత అంశాలుంటాయి.

# గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

>>నున్నట్లు తెలిపారు. 'గోపి' ప్రశ్నకు చిత్తూరు కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఆయన యువత జీవితాలు బాగుపడాలంటే బాబు సిఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి, యువజన నాయకుడు పులివర్తి వినీల్, టిడిపి నాగరాజు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఫల్గుణ, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సావిత్రమ్మ, మాజీ జడ్పీటిసిలు సురేష్ చౌదరి, విజయలక్ష్మి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు డేవిడ్ సురేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ భగ్గుమన్న గ్యాస్

>>రూ.2,119.5, కోల్‌కతాలో రూ.2,221.5, ముంబైలో రూ.2,071.5, చెన్నైలో రూ.2,268, హైదరాబాద్‌లో రూ.2,234గా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం ఉన్న ధరలో దాదాపు సగం ధరకే లభించేది. ప్రస్తుతం రెండు సిలిండర్ల ధరకు ఒక సిలిండర్ లభించటే స్థాయికి ధరలు పెరగడంపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో వస్తువులు, ఉత్పత్తుల ధరలు పెరిగనంత వేగంగా తమ ఆదాయాలు పెరగడం లేదని వారు వాపోతున్నారు. ఆదాయం పెరగకున్నా ఇంటి ఖర్చులు పెరిగిపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:01/03/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
| 1st Prize Rs.100000/- 972418 | 1st Prize Rs.100000/- 386257 |
| 2nd Prize Rs.7000/- 32599 | 2nd Prize Rs.7000/- 72473 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13906 20162 34172 49546 50863 | 15847 18460 23503 46262 59336 |
| 61901 64136 68549 86076 95757 | 67625 72147 72346 83727 85918 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0675 1028 1101 1361 1908 2648 3200 | 0646 1307 2453 3363 3499 3737 4957 |
| 6197 7160 7898 | 5042 5895 8727 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0011 1204 2222 3841 4776 5929 6777 | 0224 3631 3819 4483 4853 5306 6857 |
| 7520 7942 8598 | 6913 8240 9568 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0202 1756 3307 4612 6194 7382 9131 | 0247 2516 3404 4818 5971 7863 8942 |
| 0360 1841 3349 4657 6268 7423 9147 | 0432 2557 3411 4879 6254 7917 8973 |
| 0399 1888 3510 4887 6294 7464 9268 | 0450 2604 3465 4961 6264 7939 8988 |
| 0408 2094 3550 4915 6355 7812 9304 | 0726 2653 3483 5030 6377 8086 9207 |
| 0612 2328 3941 4957 6377 7833 9342 | 0758 2686 3638 5043 6522 8266 9316 |
| 0660 2430 3972 5054 6383 7903 9354 | 0909 2713 3644 5199 6603 8292 9338 |
| 0668 2604 3988 5211 6409 8070 9361 | 0971 2994 3693 5573 6799 8330 9452 |
| 0802 2661 3994 5232 6521 8176 9592 | 1369 3028 3778 5585 7015 8343 9686 |
| 1068 2672 4263 5243 6542 8229 9627 | 1523 3062 3876 5586 7024 8430 9722 |
| 1077 2691 4285 5541 6556 8434 9889 | 1778 3182 3997 5624 7114 8482 9853 |
| 1431 2810 4344 5808 6645 8481 | 1887 3253 4265 5665 7232 8556 |
| 1550 2850 4430 5845 6720 8726 | 2041 3254 4463 5796 7289 8619 |
| 1645 2883 4442 6088 7073 8789 | 2390 3255 4468 5802 7532 8636 |
| 1671 3098 4448 6098 7131 8991 | 2421 3317 4607 5815 7781 8693 |
| 1755 3250 4583 6119 7326 9105 | 2475 3323 4816 5880 7822 8885 |

| ROSA DEAR PEARL WEDNESDAY DrawDate on:01/03/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
| 1st Prize Rs.100000/- 457539 | 1st Prize Rs.100000/- 236186 |
| 2nd Prize Rs.7000/- 93850 | 2nd Prize Rs.7000/- 97232 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00167 16934 26939 29073 29986 | 27001 27078 42108 42681 53245 |
| 37317 43162 51071 70581 71546 | 62792 76200 79171 81016 97346 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3647 5569 5760 6497 6722 7098 8696 | 0332 1117 1706 2713 4468 5540 5745 |
| 8812 8850 9383 | 6621 8897 9119 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0496 0905 3349 4104 4180 5734 5841 | 1240 2399 2591 3115 3432 4770 5226 |
| 6260 6324 7937 | 6320 9199 9758 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 1751 3504 5385 6854 7781 8785 | 0137 1472 2857 4192 6303 7359 9087 |
| 0166 1953 3699 5480 6861 7787 8790 | 0165 1510 3032 4363 6523 7467 9254 |
| 0336 2245 3771 5536 6864 7828 8997 | 0270 1635 3043 4423 6538 7470 9314 |
| 0393 2328 3796 5591 6913 7957 9101 | 0521 1729 3063 4494 6670 7526 9497 |
| 0414 2405 3864 5715 6957 8083 9171 | 0558 1861 3084 4512 6723 7720 9646 |
| 0718 2440 3892 5801 7017 8245 9398 | 0605 1870 3098 4522 6877 7843 9651 |
| 0765 2455 3927 5837 7120 8262 9406 | 0621 1902 3116 4769 6999 7978 9819 |
| 0859 2531 4084 5922 7168 8289 9622 | 0632 2341 3174 4906 7058 8021 9931 |
| 1146 2549 4528 5928 7233 8527 9698 | 0732 2412 3184 5043 7061 8234 9932 |
| 1345 2955 4869 5939 7359 8600 9964 | 0902 2424 3235 5594 7146 8256 9936 |
| 1385 2997 4874 5941 7400 8602 | 0973 2507 3321 5721 7163 8409 |
| 1551 3169 4907 6006 7685 8662 | 1040 2538 3648 5850 7183 8539 |
| 1616 3212 5080 6205 7713 8663 | 1167 2583 3683 5876 7197 8821 |
| 1618 3220 5227 6568 7751 8697 | 1192 2620 3708 5877 7219 8915 |
| 1647 3261 5240 6622 7776 8752 | 1469 2780 3776 5959 7288 8981 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:01/03/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
| 1st Prize Rs.100000/- 718162 | 1st Prize Rs.50000/- 612345 |
| 2nd Prize Rs.7000/- 30253 | 2nd Prize Rs.7000/- 61106 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12032 12316 22216 31213 40624 | 01244 28862 33606 41529 41775 |
| 62202 79183 80879 90362 99190 | 43110 50755 52401 68405 75602 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0977 1102 1135 3761 4089 5869 6374 | 0993 2222 3232 3247 4729 4972 6841 |
| 8288 9070 9205 | 7359 7776 8886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0273 0642 2172 2758 3045 3141 6197 | 0133 0918 1327 1461 2655 2813 2896 |
| 7779 7946 9482 | 8131 8168 9747 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0139 1656 3030 5101 6916 7753 9021 | 0114 1069 2502 4155 5736 7362 8699 |
| 0255 1686 3142 5417 7017 7799 9089 | 0147 1070 2641 4350 6013 7435 8742 |
| 0338 1697 3168 5502 7052 7978 9303 | 0153 1151 2642 4405 6047 7446 9058 |
| 0347 1745 3408 5533 7085 8092 9398 | 0156 1199 2699 4494 6403 7472 9168 |
| 0369 2001 3523 5587 7168 8199 9435 | 0423 1249 2772 4602 6793 7516 9170 |
| 0508 2105 3589 5753 7209 8422 9451 | 0498 1296 2778 4738 6844 7549 9235 |
| 0583 2144 3647 5762 7237 8530 9611 | 0528 1422 2789 4921 6863 7787 9340 |
| 0680 2322 3724 5969 7241 8642 9877 | 0560 1571 2925 5015 6904 7793 9529 |
| 0712 2343 3756 6218 7325 8645 9912 | 0619 1614 3087 5117 6989 7878 9584 |
| 0753 2411 3840 6308 7424 8652 9955 | 0811 1789 3163 5222 7000 7896 9727 |
| 1105 2455 3846 6359 7482 8677 | 0829 1843 3219 5278 7083 7965 |
| 1207 2571 3921 6383 7490 8688 | 0844 1858 3299 5312 7097 8309 |
| 1395 2750 4026 6461 7506 8707 | 0864 2200 3367 5324 7124 8358 |
| 1458 2763 4113 6776 7644 8933 | 0898 2332 3564 5429 7147 8498 |
| 1471 3000 4543 6865 7716 8939 | 1057 2438 3904 5513 7336 8538 |

| NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:01/03/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
| 1st Prize Rs.50000/- 398426 | 1st Prize Rs.50000/- 439633 |
| 2nd Prize Rs.7000/- 95687 | 2nd Prize Rs.7000/- 94611 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11198 15372 19266 35875 37245 | 01633 04906 11413 16401 16771 |
| 53489 64635 84249 95354 99284 | 35883 62406 77054 88559 91000 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0853 2889 3490 3992 4589 4813 6222 | 0473 1508 2567 4108 4421 5821 6331 |
| 7116 7178 8548 | 6575 7557 8238 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1297 3383 3737 3764 3835 3838 6546 | 1717 2352 2615 3847 5572 8158 8848 |
| 6737 6766 7367 | 9275 9383 9952 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 2312 3354 4232 5651 6867 8787 | 0068 1431 3296 4776 6088 7809 9212 |
| 0041 2324 3421 4321 5654 7273 8828 | 0076 1604 3370 4833 6135 7937 9257 |
| 0100 2437 3423 4354 5656 7376 8898 | 0166 1780 3424 4841 6397 8212 9413 |
| 0291 2526 3432 4534 5657 7388 8925 | 0587 1905 3429 4890 6403 8246 9438 |
| 0351 2792 3537 4654 5769 7585 8951 | 0630 2111 3704 4896 6455 8271 9485 |
| 0381 2827 3546 4659 5799 7828 8976 | 0669 2126 3759 4929 6471 8332 9570 |
| 0531 2829 3547 4825 5846 7980 8978 | 0724 2341 3884 4933 6678 8394 9640 |
| 0927 3028 3735 5107 5912 7989 9202 | 0728 2392 3996 5071 6683 8534 9751 |
| 1322 3106 3738 5341 5989 8079 9625 | 0737 2500 4055 5288 6916 8603 9855 |
| 1434 3213 3792 5432 6345 8182 9798 | 0865 2549 4211 5570 6958 8774 9858 |
| 1759 3230 3831 5434 6547 8202 | 0895 2593 4336 5586 6959 8946 |
| 1817 3231 3836 5464 6576 8292 | 1034 2721 4357 5631 7230 8984 |
| 1963 3232 3837 5465 6747 8363 | 1119 2865 4368 5647 7338 9053 |
| 1982 3238 3938 5467 6756 8388 | 1135 3261 4495 5804 7395 9127 |
| 2190 3242 3939 5634 6778 8721 | 1331 3262 4712 5941 7522 9164 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:01/03/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
| 1st Prize Rs.50000/- 126314 | 1st Prize Rs.50000/- 838413 |
| 2nd Prize Rs.7000/- 45445 | 2nd Prize Rs.7000/- 62529 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00046 19424 37071 40118 41057 | 02359 06013 14997 18178 39819 |
| 46761 59824 89170 90724 92557 | 64475 68824 73598 89211 92862 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3139 4464 5176 5938 6382 7080 7854 | 0339 0572 1392 2790 6235 7164 7447 |
| 8369 9026 9886 | 7622 8682 9305 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0064 1879 3666 4542 5032 5283 7232 | 1279 1760 2670 3548 4382 4477 5673 |
| 7399 7714 8632 | 6066 6448 9134 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1130 2907 4214 5883 7122 8669 | 0041 1519 3168 4177 5579 7403 9230 |
| 0111 1206 2928 4307 5967 7407 8722 | 0087 1566 3432 4266 5677 7497 9262 |
| 0182 1262 2941 4440 5971 7428 9082 | 0291 1681 3443 4317 5759 7952 9346 |
| 0208 1445 2944 4565 6010 7479 9275 | 0386 1708 3500 4376 5897 8044 9517 |
| 0225 1583 2945 4621 6043 7589 9304 | 0513 1803 3519 4588 6003 8125 9647 |
| 0296 1652 2955 5051 6082 7628 9648 | 0599 1939 3558 4636 6182 8381 9706 |
| 0401 1866 2985 5073 6088 7633 9685 | 0636 2028 3559 4732 6323 8498 9724 |
| 0426 1992 2990 5085 6240 7674 9754 | 0772 2160 3656 4797 6432 8528 9727 |
| 0450 2168 2991 5086 6482 7703 9806 | 0829 2396 3738 4839 6638 8569 9816 |
| 0610 2424 3012 5169 6540 7811 9847 | 1017 2526 3761 4888 6808 8894 9881 |
| 0623 2466 3114 5401 6764 7998 | 1069 2587 3850 4941 6862 8902 |
| 0692 2611 3159 5553 6792 8144 | 1082 2843 3963 4949 7005 8961 |
| 0737 2682 3164 5602 6805 8220 | 1134 2973 3975 5093 7114 8988 |
| 0796 2773 3551 5650 6851 8278 | 1297 2993 4029 5150 7197 9180 |
| 0933 2836 4119 5658 7095 8382 | 1473 3159 4053 5168 7287 9184 |

| SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:01/03/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
| 1st Prize Rs.50000/- 546842 | 1st Prize Rs.50000/- 612103 |
| 2nd Prize Rs.7000/- 79800 | 2nd Prize Rs.7000/- 45784 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13809 24702 35716 46508 57281 | 12576 23667 34604 45210 56703 |
| 57723 68335 79210 81967 92531 | 67537 78183 78521 89442 91522 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0576 1953 2205 2375 2581 5624 7767 | 0364 0808 1357 2551 4610 4734 6223 |
| 8447 8779 9694 | 9307 9445 9548 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0086 1038 1186 2078 4284 5691 5868 | 0327 0545 0772 1519 2160 2648 3793 |
| 7586 8003 9982 | 7504 7818 8243 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1962 3413 4694 6197 7720 8533 | 0106 1727 2994 4359 6000 7527 8442 |
| 0089 2070 3431 5056 6239 7841 8555 | 0220 1728 3200 4369 6019 7747 8499 |
| 0226 2114 3503 5192 6299 7874 9081 | 0330 1812 3257 4582 6031 7790 8573 |
| 0695 2309 3525 5342 6354 7890 9175 | 0500 1987 3550 4608 6209 7801 8669 |
| 0815 2320 3600 5439 6504 7969 9273 | 0507 2134 3575 4609 6346 7809 8795 |
| 0824 2405 3607 5523 6566 8023 9534 | 0867 2302 3675 4643 6447 7887 8951 |
| 0885 2454 3921 5590 6668 8060 9666 | 0991 2407 3839 4804 6551 7899 9263 |
| 0956 2731 4059 5696 6871 8073 9671 | 1095 2417 3855 4878 6559 7914 9313 |
| 1024 2788 4089 5784 6881 8098 9796 | 1226 2418 3860 5002 6589 8026 9574 |
| 1082 2812 4185 5898 7184 8114 9898 | 1294 2619 3947 5126 6768 8063 9588 |
| 1113 2907 4218 5999 7212 8247 | 1409 2688 4013 5214 7000 8079 |
| 1230 3183 4275 6009 7298 8267 | 1424 2727 4143 5269 7037 8122 |
| 1277 3347 4369 6045 7315 8336 | 1612 2819 4181 5375 7128 8155 |
| 1619 3375 4522 6052 7478 8445 | 1614 2827 4294 5462 7225 8266 |
| 1841 3408 4672 6102 7704 8459 | 1644 2964 4322 5733 7245 8272 |

# ఈ సమ్మర్ మరింత వేడి!

>> శించింది. ఈ మేరకు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్‌నత కింద అన్ని జిల్లాల్లోనూ సమీకృత ఆరోగ్య సమాచార వేదిక ఏర్పాటు చేయాలి. వడగాల్పులకు గురైన వారి వివరాలు, మరణాలకు నిబంధనల ప్రకారం రూపొందించాలి. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ జారీ చేసే వడగాల్పుల తీవ్ర వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి ఆసుపత్రులకు అందజేయాలి. అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు రాష్ట్ర, జిల్లా, నగరస్థాయి వైద్య ఆరోగ్య విభాగాలు ప్రణాళికలు రూపొందించాలి. వైద్యాధికారులు, వైద్యసిబ్బంది, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల తీవ్రత గురించి అవగాహన కల్పించాలి.

# రాలిన మరో విద్యార్థి

>> రోడ్డుపైకి తీసుకువచ్చి 'లిఫ్ట్' అడిగి ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. దీంతో విద్యార్థులంతా నిర్ఘాంతపోయారు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసులు తెలపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన సాత్విక్(16) ఈ విద్యా సంవత్సరమే నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరాడు. రెండు నెలల క్రితం కూడా తనను ప్రిన్సిపాల్, అడ్మిన్, వార్డెన్, క్లాస్ టీచర్ తీవ్రంగా అవమానిస్తున్నారని, కడుపులో తన్నారని, ఇష్టం వచ్చినట్లు కొట్టారని సాత్విక్ తల్లిదండ్రులకు తన బాధను వెళ్లబుచ్చుకున్నాడు. దీంతో నీ భవిష్యత్తు కోసమే, నీవు చదువాలని ఉపాధ్యాయులు కొట్టి ఉంటారని తమ బిడ్డకు సర్ది చెప్పుకొని తిరిగి కళాశాలలో చేర్పిచామని తల్లిదండ్రులు తెలిపారు.మంగళవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో సాత్విక్ సూసైడ్ నోట్ రాసిపెట్టి తోటి స్నేహితులతో చెప్పకుండా ముభావంగా తరగతి గది వైపుకు వెళ్లాడు. అతడిని గమనిస్తుండాలని తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా ఆయన పట్టించుకోలేదు. పది నిమిషాలైనా సాత్విక్ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులంతా తరగతికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తలుపులు బద్దలు కొట్టుకొని వెళ్లి కిందకు దించారు. విషయాన్ని అక్కడున్న వాచ్‌మెన్, వార్డెన్‌లకు తెలిపారు. వాహనాన్ని రప్పించాలని ఆసుపత్రికి తీసుకెళ్తామని ఎంత అడిగినా స్పందించలేదని, తామే చేతులపై బయటకు తీసుకువచ్చి ఇతరుల వాహనాన్ని "లిఫ్ట్" అడిగి అసుపత్రికి తీసుకెళ్లామని, అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారని వివరించారు. ఇంత జరిగినా ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లకుండా కళాశాలకు సెలువులు ఇచ్చామని, అందరూ ఉదయం లేవగానే మీ ఊర్లకు వెళ్లాలని ఆదేశించారని విద్యార్థులు తెలిపారు. తామే సాత్విక్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని విద్యార్థులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని, విద్యార్థి మృతదేహంను ఉస్మానియా మార్చురీకి తరలించారు.

బుధవారం ఉదయం కళాశాలకు వచ్చిన తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థులు అందరూ కలిసి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేస్తూ నార్సింగిలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి అతి కష్టంగా ధర్నాను విరమింపచేశారు. నా బిడ్డను నాకు ఇవ్వాలని, సదువుల కోసం పంపిస్తే... సంపేస్తారా... అంటూ సాత్విక్ తల్లి గుండెలవిసేలా రోధించిన తీరు అక్కడి వారందరిని కంట తడి పెట్టించింది. మేమిచ్చే పైసలపై ఉన్న ప్రేమ, మా బిడ్డల ప్రాణాలపై ఉండదా? అంటూ ప్రశ్నించారు. మార్కులు తగ్గితే కులం పేరుతో దూషించడం, వాచ్‌మెన్లకు కూడా పనికి రారని, ఇష్టం వచ్చినట్లు తన్నడం, గుద్దడం దారుణమని, అల్లారు ముద్దుగా పెంచుకున్న మా బిడ్డలను పశువుల కన్నా హీనంగా కొట్టడం జరిగిందన్నారు. సార్లు కొడుతున్నారని కళాశాలకు వెళ్లనని మా బిడ్డ చెప్పినా నీ భవిష్యత్తు కోసమేనని, వచ్చే సంవత్సరం కళాశాల మారుస్తామని సర్ది చేప్పి పంపామని, ఇప్పుడు నా బిడ్డ ప్రాణాలే తీసుకున్నారని ఆ తల్లిదండ్రులు చేసిన ఆర్తనాదాలు అరణ్య రోదనలయ్యాయి.

**రూ.50.లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి :**

మృతుడి కుటుంబానికి కళాశాల యాజమాన్యం రూ.50.లక్షల నష్టపరిమారం ఇవ్వాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎన్ని డబ్బులిచ్చినా ఆ తల్లిదండ్రులకు సాత్విక్‌ను తిరిగి తెచ్చి ఇవ్వలేమని పేర్కొన్నారు. కార్పోరేట్ కళాశాలలకు కేవలం ర్యాంకులు, మార్కులే కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విద్యా సంఘాల ప్రతినిధులు సాత్విక్ దుర్మరణంపై కళాశాల యాజమాన్యం తీరుపై మండి పడుతున్నాయి. ఉజ్వలమైన భవిషత్తు ఉన్న విద్యార్థులు మధ్యలోనే ఉసురు తీసుకోవడానికి కార్పోరేట్ కళాశాలల ర్యాంకులు, మార్కుల దాహమే కారణమని మండి పడ్డారు. కళాశాల యాజమాన్యం ఇప్పటి వరకు సాత్విక్ మృతిపై స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

**ఐపిసి 305 సెక్షన్ కింద కేసు నమోదు చేశాము : ఎసిపి**

నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి సాత్విక్ మృతికి ఒత్తిడే కారణమని తెలుస్తుందని ఎసిపి రమణాగౌడ్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కళాశాల యాజమాన్యంతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులపై 305.సెక్షన్ కింద కేసులు నమోదు చేశామని వివరించారు. మంగళవారం రాత్రి మాకు ఈ సమాచారం అందగానే ఇక్కడికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూశామన్నారు. ఈ కళాశాలకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నామని ఎసిపి రమణాగౌడ్ స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

2-3-2023 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం

దశమి ఉ.07-50; ఆరుద్ర మ.01-53

వర్జ్యం 03-05 ల 04-50

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో సమస్యలు.

**వృషభం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** వృధా ఖర్చులుంటాయి. ప్రారంభించిన పనుల్లో విజయం.

**కర్కాటకం:** బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది.సంతానాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** విలువైన వస్తువులు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచన.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వస్తువుల కొనుగోలు-అమ్మకాలు సామాన్యం.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. పనుల్లో ఆటంకాలు.

**మకరం:** ముఖ్యమైన పనుల్లో విజయం. స్వల్ప ధన లాభసూచనలున్నాయి.

**కుంభం:** మానసిక చింతనకు లోనవుతారు. కుటుంబంలో కలతలు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంచనాకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

## ఫిబ్రవరి నెల కానుకలు రూ.114.19కోట్లు



**ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:** నూతన ఆంగ్ల సంవత్సరం(2023) ఆరంభంలోనూ కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల రాబడి వందకోట్లరూపాయలకు తగ్గలేదు. 2023 జనవరినెలకు సంబంధించి 20.78లక్షల మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకోగా, మొక్కుల ద్వారా కానుకల రూపంలో హుండీకి 123.07కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. తాజాగా ఫిబ్రవరినెలలో 28రోజులే అయినప్పటికీ వెంకన్నకు కానుకల రూపంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం ఏమాత్రం తగ్గలేదు. టిటిడి రికార్డుల అంచనాకు తగ్గకుండా ఫిబ్రవరినెలకు 114.19కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

నెలరోజులు 17,50,467 మంది భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు. 2023 నూతన ఆంగ్ల సంవత్సరంలోనూ టిటిడి ఆదాయం భారీగానే రావచ్చని అంచనా వేస్తున్నారు. ఆపదమొక్కుల వాడు, అనాథరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని కోట్లాదిమంది హిందు భక్తులు దేశ విదేశాల్లో స్థిరపడి వున్నవాళ్లంతా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకోవడానికి ఉవ్విళ్లూరుతుంటారు. ఇక గత ఏడాది మార్చిలో వెంకన్న హుండీకి 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌లో 127.50కోట్లు, మేనెలలో 130.5కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు రూపాయలు, జులైనెలలో 139.45కోట్లు రూపాయలు,గత ఆగస్టునెలలోనూ హుండీకి 140.14కోట్లు ఆదాయం లభించింది.ప్రస్తుతం ఫిబ్రవరి నెల 28రోజుల హుండీ ఆదాయమే 114.19కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే ఫిబ్రవరి 27వతేదీ హుండీ ఆదాయం 5.71కోట్లు రూపాయలు, ఫిబ్రవరి 6వతేదీ హుండీ ద్వారా 5.33కోట్లు రూపాయలు, 8వతేదీ 5.07కోట్లు రూపాయలు, 4న 4.74కోట్లు, 19న 4.44కోట్లు వరకు ఆదాయం లభించింది.ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల నుంచి 4.20కోట్ల రూపాయలపైగానే ఆదాయం చేకూరింది.

ఫిబ్రవరినెలలో తిరుమలకు చేరుకున్న భక్తుల సంఖ్య సరాసరి 17.50లక్షలమంది వరకు ఉన్నారు. ఫిబ్రవరి 26వతేదీ ఆదివారం 81,170మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 25న 76,736మందిభక్తులు, 19న 79,555మంది భక్తులు, 12వతేదీ 80,969మంది భక్తులకు, 13న,18న రెండు రోజులు 71వేల మందిపైగా భక్తులు, ఫిబ్రవరి 5వతేదీ 78,340 మంది భక్తులకు దర్శనం కల్పించారు. పెరిగిన భక్తులతో బాటు శ్రీవారికి సమర్పించుకున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు 3వతేదీ(రేపు) శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## యుద్ధప్రాతిపదికన అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌పనులు

### రూ.15కోట్లతో మొదటిదశ ప్రారంభం



**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం అభివృద్ధే అజెండా పరిపాలన అందిస్తున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఒప్పించి పథకాలకు నిధులు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నో సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో ఇక్కడ భూగర్భ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలని 2 సంవత్సరాల క్రితం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలసందర్భంగా జరిగిన సమావేశంలో విద్యుత్ అధికారులతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు. అప్పటిలో మొదట రూ.4కోట్లతో తరువాత సంవత్సరం రూ.7కోట్లతో అంటూ అంచనాలు వేసుకున్నారు. అయితే ప్రస్తుతం రూ.15కోట్లతో పనులు చేపట్టారు. ముఖ్యంగా మొదటిదశలో నాలుగుమాడవీధుల్లో పనులు ప్రయోగాత్మకంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు గతానుభవం ఉన్న కంపెనీకి టెండర్ ఇచ్చారు.

**యుద్ధ ప్రాతిపదికపై పనులు:**

మహాశివరాత్రికి 50రోజుల ముందు పనులు చేపట్టారు. మహాశివరాత్రికి పనులు పూర్తి చేయాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి పనులు చేపట్టిన కంపెనీని కోరారు. ఈ మేరకు వారు పనులుచేపట్టారు. అయితే నాలుగు మాడావీధుల్లో ఒక్క నగరి వీధిలో మాత్రం రెండువైపులా పనులు పూర్తి చేయగల్గినారు. నెహ్రూవీధిలో ఒక వైపు తేరువీధిలో ఒక వైపు మాత్రం పూర్తి చేయగల్గినారు. అయితే పనుల నిర్వహణలో ప్రత్యేకంగా పర్యవేక్షణకు నియమించిన ఎఇఇ పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నా అభ్యంతరాలు ఎదురయ్యాయి. ఇక శాఖా పరంగా కూడా వివిధ శాఖల సహకారం లభించలేదు. మున్సిపల్, పోలీసులు సహకరించటం లేదు. పోలీసులు పగలు పనులు చేయటానికి వీలులేదని పేచీపెట్టారు. ప్రస్తుతం తేరు వీధిలో పనులు వేగంగా చేపట్టారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షలో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులకు ఉత్సవాలు పూర్తి అయిన వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కోరారు.ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే ఇక నాలుగుమాడావీధుల్లో బయటకు విద్యుత్ లైన్లే కనబడవు.

**ఓం నమఃశివాయ: విద్యుత్‌లైట్లు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఓంకార నాదం వినిపించటమే కాకుండా రాత్ర వేళల్లో విద్యుత్ దీపాలు కూడా పంచాక్షరిని తలపించే విధంగా ఉండాలని ఎంఎల్‌ఏ సూచించారు.ఈ మేరకు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్యలు తీసుకుంటున్నారు.నాలుగుమాడావీధుల్లో మొదటి దశలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేయాలని పరిశీలిస్తున్నారు.

## సద్దుమణిగిన జిఒ 22ఎ

### పరిష్కారదిశగా ప్రభుత్వం చొరవ

**తిరుపతి,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని కొన్ని ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా విడుదలపై ఎట్టకేలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవ తీసుకుని వివాదాన్ని పరిష్కరించారు. దీంతో తిరుపతి నగరంలోని తాళ్ళపాక అన్నమాచార్యుల వారి, టిటిడికి సంబంధించిన 75ఎకరాల భూముల రిజిస్ట్రేషన్‌లు యధావిధిగా చేసుకునేలా ఐజి రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్‌కు లేఖరాశారు. అంతేగాక టిటిడి ఇచ్చిన నిషేధిత జాబితాను నిలుపుదలచేయాలని లేఖలో పేర్కొన్నారు. ఏళ్లతరబడి తిరుపతిలో పలు ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు జిఒ 22ఎ ఉపసంహారణతో ఊరటలభించింది.

## తొలిరోజే దాదాపు 92శాతం మందికి పెన్షన్ కానుక పంపిణీ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం వేకువ జామునే ప్రారంభించారు.సాయంత్రానికి సుమారు 92శాతం మంది లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం జనవరి నుంచి వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఇతరులకు రూ.2500 పెన్షన్ మొత్తాన్ని 2750కి పెంచి అందిస్తున్నది.బుధవారం ఈ ఏడాది ఆరంభం నుంచి పెన్షన్లు పంపిణీకి సంబంధించి ఆరంభించిన ఆనవాయితీ ప్రకారం రోజు ప్రారంభం తొలిగంటల్లోనే పెన్షన్లు పంపిణీని ఆరంభించారు.

ఇలా చేయడం వలన అందుబాటులో వున్న పెన్షన్‌దారులకు తెల్లవారే సరికే పెన్షన్ కానుక చేతిలో ఉంటుంది.. రాష్ట్ర వ్యాప్తంగా 63,87,275(వీరిలో రెండు లక్షలకుపైగా కొత్తవారు) మంది లబ్దిదారులకు వీరిలో దివ్యాంగులు,దీర్ఘ కాలిక, వ్యాధిగ్రస్తులు,వివిధ రకాల వృత్తిదారులు ఉన్నారు. మొత్తం లబ్దిదారులకు రూ.1,759,99 కోట్లు పంపిణీ చేయతలపెట్టారు.వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు.

అవ్వతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత,కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లివిరిసింది.లబించిన సమాచారాన్ని అనుసరించి బుధవారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది. సాయంత్రానికి 90శాతం మంది పెన్షన్ అందజేసారు.వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు వరుస అయిదు రోజుల్లో పెన్షన్ అందిస్తారు.తగిన కారణాలుంటే ఆ తరువాత ఒకటి,రెండు దినాల్లోను పెన్షన్‌ను అందజేస్తారు.



## రేపటి నుంచి తిరుమల దేవుని తెప్పోత్సవాలు

### పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 1ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజుల పాటు వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామి వారి పుష్కరిణిలో ఏర్పాట్లుచేశారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి.ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవ రోజు 5వతేదీ శ్రీదేవి భూదేవిసమేతంగా మలయప్ప స్వామి మూడుచుట్లు పుష్కరిణిలోచుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవ రోజు ఉభయ దేవేరులతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకారసేవ, 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవ, 7వతేదీ ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేసింది.

## మురుగునీటి శద్ధి, వినియోగంలో ఎపి ముందంజ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** మురుగునీటి శుద్ధి, వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. నేషనల్ హైడ్రాలాజీ ప్రాజెక్టు వెలువరించిన తాజా నివేదికలో వివరించిందిమురుగునీటిని వృదా చేయకుండా శుద్ధి చేసి,పరిశ్రమల వినియోగానికి ఇతరత్రా వినియోగించే దిశలో ఎపి ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది.14 పట్టణాలు,కొన్ని నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించడాన్ని ఏపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.ఇలా శుద్ధి చేసిన నీటిని ఆక్వాకల్చర్‌కు అంటే చేపలు. రొయ్యల చేరువుల, పశుగ్రాసంసాగుకు. భూగర్భజలాల రీచార్జికి వినియోగిస్తున్నట్లు హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో 15శాతం మేర మురుగు నీటి శుద్ధి చేస్తున్నారు. అందులో 22శాతాన్ని తిరిగి ఉపయోగిస్తున్నారని హైడ్రాలాజీ ప్రాజెక్టు వెల్లడించింది.దేశవ్యాప్తంగా మురుగునీటి శుద్ధి 21శాతంగా ఉంది,అందులో 9శాతం మాత్రమే తిరిగి వినియోగిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో శుద్ధిచేసిన మురుగునీటిలో 22శాతం వినియోగిస్తున్నారు.15పట్టణాలు,నగరాల్లో రోజుకు 535.45 మిలియన్ లీటర్లు శుద్ధి సామర్థ్యం ఉంది.ఇందులో రోజుకు 119.96 మిలియన్ లీటర్లుగా ఉందని హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో మురుగునీటి సమస్యను పరిష్కరించే దిశలో మురుగునీటి శుద్ధి కేంద్రాలను విరివిగా వినియోగించాలని సిఎం జగన్ ఆదేశించారు. విజయవాడతో పలు నగరాల్లో పంటకాల్వపై నిర్దేశిత ప్రదేశాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.భవిష్యత్తు అవసరాల్లో శుద్ధిచేసిన మురుగునీటి పరిశ్రమల్లోను వినియోగించాలని ఆదేశించారు.ఈ నీటిని స్టీల్‌ప్లాంట్‌తో సహా పలు భారీ పరిశ్రమలకు నీటి అవసరాలకు వినియోగించే అవకాశం ఉంది.

## వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

### పర్యవేక్షించిన ఛైర్మన్



ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో వెలసిన గరుత్మంతుని విగ్రహాన్ని తొలగిస్తున్న పరిశీలిస్తున్న ఆలయ ఛైర్మన్, అధికారులు

**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పురాతన మైన ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం జీర్ణోద్ధారణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఇక్కడి ఆలయ జీర్ణోద్ధారణకు సంబందించి సుమారు పది నెలల క్రితం టెండర్లు పిలిచారు.కానీ పనులు ప్రారంభించలేదు. దాంతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను నిలదీసారు. అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం వల్ల పాలకులు మాట పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.సుమారు రూ.4 కోట్లతో ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని కొత్తది నిర్మించుటకు నిర్ణయిం చారు. వేల సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి కట్టడ ఆలయం రోజు రోజుకు శిధిలావస్థకు చేరుకుంది. ఈ ఆలయాన్ని గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వెంటనే పునర్నిర్మాణానికి ఆదేశించారు. ఈనేపథ్యంలో ధర్మ కర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవాదాయశాఖ ఉన్నతాధి కారులకు చర్చించిన మీదట దేవాదాయశాఖ స్థపతి ఇక్కడ ఆలయ స్థితి గతులను పరిశీలించి ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి కొత్త ఆలయాన్ని నిర్మించాలని సూచించారు.ఈ మేరకు సుమారు ఏడాది క్రితం ఆలయాన్ని పడగొట్టడానికి సుమూహూర్తంగా నిర్ణయించారు. రూ.4కోట్లతో కొత్త ఆలయ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అయితే ఏ కారణాల చేతనో పనులు ముందుకు సాగలేదు.

**ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ పనుల్లో జాప్యం జరుగుతుంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల పనుల్లో రెండు నెలల పాటు బిజీగా ఉన్న పాలకమండలి నాయకులు బుధవారం ఇంజనీరింగ్ అదికారులతో వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీలించారు. వెంటనే ఆలయాన్ని పడగొట్టే పనులను చేపట్టారు. మొదట ధ్వజస్థంభం వద్ద తొలగింపునకు శ్రీకారంచుట్టారు. నవంబర్‌లో జరిగేబ్రహ్మోత్సవాలను కొత్త ఆలయంలో నిర్వహించేలా పనులు జరగాలని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. నిధులుండి కూడా ఇలా జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అధి కారుల ఉదాసీనతా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. పనులు వెంటనే చేపట్టి యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని దిశ దెశ నిర్దేశం చేసారు. బుధవారం ఆలయంలోని మూలవిరాట్టు మినహాయించి జయ విజయులు, గరుత్మంతుడు, హనుమంతు విగ్రహాలతోపాటు ధ్వజస్థంభం తొలగింపుకు పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రెవెన్యూ,పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఆలయాధికారులు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంతో విగ్రహాల తొలగింపు ప్రారంభించారు. కాగా అంతర్గత పనులు పూర్తి అయిన తరువాత మూలవిరాట్టు పనులు చేసేలా ఛైర్మెన్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఒలు సతీస్‌మాలిక్, ప్రసాద్, లోకేష్‌రెడ్డి ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఒ కిషోర్, వర్క్ ఇన్సెపెక్టర్ ప్రతాప్, ప్రసాద్, స్థపతి కుమార్, ఆలయాధికారఉలు హరి అర్చకులు శ్రీనివాస శర్మ, కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.



శ్రీసిటీలో శ్రీలంక అధికారులతో రవీంద్ర సన్నారెడ్డి

## శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయండి

### ఆహ్వానించిన శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్

**తడ, మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని అక్కడి ఉన్నతాధికారులు బుధవారం కోరారు. తడకు సమీపంలోని శ్రీసిటీ సెజ్‌ను శ్రీలంక డిప్యూటి హైకమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో ఆయన ముఖాముఖి చర్చలు జరిపారు. చెన్నైలోని శ్రీలంక డిప్యూటి హైకమిషనర్‌తో పాటు వచ్చిన బృందం శ్రీసిటీ మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణాన్ని నేరుగా పరిశీలించి ప్రశంసించారు. శ్రీలంకకు చెందిన ఎవర్టెన్ టి పరిశ్రమను సందర్శించారు. అక్కడి టీ ఉత్పత్తులు కార్మికుల పని తీరును స్వయంగా తెలుసుకున్నారు. మేకిన్ ఇండియా తరహాలో మేకిన్ శ్రీలంక అభివృద్ధికి తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా చెప్పారు. శ్రీలంకలో పెట్టుబడి అవకాశాలు, ఇతర ప్రయోజనాల గురించి వివరించారు. ఏళ్ల తరబడి భారత్‌తో తమకున్న బలమైన అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఇరు దేశాల వ్యాపార బంధం మరింత పటిష్టం చేసుకోవడానికి పరస్పర సహకారం ఎంతైనా అవసరమన్నారు. శ్రీలంకలో శ్రీసిటీ మోడల్ ఇండస్ట్రియల్ సిటీని ఏర్పాటు చేయాలంటూ శ్రీసిటీ ఎండీకి ఆయన ఆహ్వానం పలికారు. శ్రీసిటీ సందర్శనకు వచ్చినందుకు శ్రీలంక అధికారులకు రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపి దీనిని తామెంతో గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు. ఈ పర్యటన ఫలితంగా ఇరు దేశాల వ్యాపార సంబంధాలు మరింత పటిష్ట మవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటి హైకమిషనర్‌కు శ్రీసిటీ తరపున జ్ఞాపికను అందజేశారు.

## గణనాధుని దర్శించిన ట్రావెన్‌కోర్ రాజమాత



రాజమాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాబు,ఛైర్మన్, ఇఒలు. చిత్రంలో గజల్ శ్రీనివాస్

**కాణిపాకం, మార్చి 1 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రం తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి బుధవారం రాత్రి సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవర సిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయాల జీర్ణోద్ధరణ, సనాతన ధర్మం విషయంపై విశేష కృషి చేసిన ట్రావెన్‌కోర్ రాజమాతను గురువారం తిరుపతిలో సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ ఆధ్వర్యంలో సనాతన ధర్మ భారతి పురస్కారంతో సత్కరించనున్నారు. ఈసందర్భంగా తిరుపతి విచ్చేసిన రాజమాత బుధవారం రాత్రి కాణిపాకం చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రాజమాతకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు ఆధ్వర్యంలో ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శనఏర్పాట్లుచేశారు. అనంతరం రాజమాత ఆలయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా రాజమాత గౌరీ లక్ష్మీబాయి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు వేద మండపంలో వేదాశీర్వచనం చేయగా ఎమ్మెల్యే బాబు, ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, సేవ్ టెంపుల్ సభ్యులు, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీనివాస్, కోదండపాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఆలయానికి గజరాజుని అందించేందుకు కృషిచేస్తా: రాజమాత**

కాణిపాకం దేవస్థానంకు గజరాజుని అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తిరువనంతపురం ట్రావెన్ కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి హామీఇచ్చారు. ఆలయానికి గజరాజును అందించాలని ఆలయ దర్శనార్థం విచ్చేసిన రాజమాతకు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఒ వెంకటేశులు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరువనంతపురం పద్మనాభ స్వామి ఆలయానికి కూడా అస్సాం రాష్ట్రం నుండి గజరాజును తెప్పించినట్లు తెలిపారు. అలాగే కాణిపాకం ఆలయానికి కూడా గజరాజును అందించేందుకు అస్సాం ప్రభుత్వంకు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాణిపాకం ఆలయాన్ని దర్శించుకుకోవడం తనకు ఎంతో సంతోషంగా, కరుణాత్మకంగా వుందన్నారు. ఈపురాతన ఆలయం ఎంతో శక్తిమంతంగా వుందన్నారు. తిరువనంతపురం పద్మనాభస్వామి ఆలయంలో వున్న భక్తి భావం ఇక్కడ కలుగుతోందన్నారు. ఆలయంలో చతుర్వేద పారాయణం నిర్వహిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ హాస్టల్ ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారం

### మంత్రి మేరుగు నాగార్జున



**సచివాలయం, మార్చి1, ప్రభాతవార్త:** పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టళ్లలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న వేతన సమస్యను పరిష్కరించినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఇకపై వారి వేతనాలు సకాలంలో అందు కొనేలా ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్(ఆప్కాస్)కు వారి సేవలను అనుసంధానం చేశామన్నారు. గతంలో ప్రైవేటు సంస్థల ద్వారా చెల్లించడం వల్ల ఆలస్య మైందన్నారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి ఆమోద ముద్ర వేశారన్నారు.

ప్రస్తుతం ఆప్కాస్‌కు అనుసంధానం చేసిన 411 మంది పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టల్ ఉద్యోగులలో 37 మంది శ్రీకాకుళం, 52 మంది విజయనగరం, 17 మంది విశాఖపట్నం, 120 మంది తూర్పు గోదావరి, 82 మంది కృష్ణా, 62 మందిని ప్రకాశం, 41 మందిని అనంతపురం జిల్లాకు చెందిన హాస్టళ్లలకు కేటాయిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్
5-10-193, 2వ అంతస్తు, "HACA భవన్", పబ్లిక్ గార్డెన్స్ ఎదుట, హైదరాబాద్- 500 004.
CIN:UO1407TG2015SGC097542
నెం.SSDC/QC05/ డిస్పోజల్ ఆఫ్ నాన్-సీడ్/2022-23 సంక్షిప్త టెండరు ప్రకటన తేదీ:01.03.2023
TSSDCL, హైదరాబాద్ వారు బెంగాల్‌గ్రామ్ నాన్-సీడ్ స్టాకుల విక్రయానికి ఇ-టెండర్లు ఆహ్వానించుచున్నారు. సవివరమైన నియమ నిబంధనలతో కూడిన షెడ్యూల్ వెబ్‌సైటు https://tender.telangana.gov.in పై లభ్యంగా గలదు. ఇ-పోర్టల్ యొక్క సాంకేతిక హెల్ప్‌డెస్క్: 7337445545/6309339690, 7337445546/ 9912756216. సపోర్ట్ ఇ-మెయిల్ ఐడి: tseprocsupport@ vupadhi.com. విచారణ కోసం సంప్రదించండి TSSDCL:040-23236088/tssdcqualitycontrol@gmail.com.
DIPR.No.12933-PP/CL/Advt/1/2022-23 తేదీ: 01.03.2023 సం/-మేనేజింగ్ డైరెక్టర్, (డా.కే.కేశవులు)

వార్త

అర్హత లేనివారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# కల్తీకి 'కాపలా'దారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది ఒంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకపెద్దలు అనుసరిస్తున్న తీరు. ప్రజా సంక్షేమమని పదేపదే చెప్పుకునే పెద్దలకు కల్తీవల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు, నష్టాలు గూర్చి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులవుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు యేళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు వీడుస్తున్నారు. ఈ కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితినుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అంతే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అదీ అనకుండా అంతా కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగర శివారులో పిల్లలు తినేచాక్లెట్లు, బిస్కెట్లేకాక కాలం చెల్లిన మందులు, సబ్బులు, షాంపోలు వంటివాటిని రీప్యాకింగ్ చేసి ఎక్స్‌పయిరీ డేట్‌లు మార్చి అమ్ముకుంటున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సాధారణంగా ఎక్స్‌పైరీ అయిన వస్తువులను ధ్వంసంచేయడానికి కంపెనీలకు ఒక ప్రక్రియ ఉంటుంది. కొన్ని సంస్థలు వాటిని చెత్తగా మార్చివేయడమో లేక దగ్ధం చేయడమో చేస్తాయి. ఇంకొన్ని పేరుమోసిన కంపెనీలు కాలంచెల్లిన వస్తువులను ధ్వంసం చేయడానికి ప్రత్యేకంగా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుంటాయి. ఇలా కాలంచెల్లిన వస్తువులను కొందరు దళారులు ధ్వంసం చేయకుండా దారిమళ్లించి ఈ నకిలీ వ్యాపారు లకు ఒక వ్యూహం ప్రకారం అందచేస్తున్నారు. నగర శివారులోని బోడుప్పల్‌లో ఒక భవనాన్ని అద్దెకు తీసుకొని రహస్యంగా ఈ నకిలీదందా గత రెండేళ్లుగా సాగిస్తున్నట్లు తెలిసింది. ఎక్స్‌పయిరీ అయిన వస్తువులను అవి ఏ దశలో ఉన్నా కొత్తగా రీప్యాకింగ్ చేసి తాజాగా ఎక్స్‌పయిరీ తేదీలతో లేబుల్స్ అంటించి మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. ఇలావీరు దాదాపు రెండువందలకు పైగా వస్తువులను ఈ నకిలీ వ్యాపారం ద్వారా మార్కెట్లో కి పంపినట్లు ప్రాథమిక దర్యాప్తును బట్టి తెలుస్తున్నది. ఈ కల్తీ,కాలం చెల్లిన తినుబండారాలు, మందుల ద్వారా ఎన్ని లక్షల మంది వ్యాధులబారిన పడ్డారో చెప్పలేం. పోలీసులకు సమాచారం అందడంతో మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే ఈ కల్తీని అరికట్టేందుకు నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణా ప్రజాధనాన్ని తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారో అర్థంకాదు. కల్తీ,నాసిరకం వస్తువులు ఇంత ప్రమాదకరంగా మారుతున్నా అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోయారేమోననిపిస్తున్నది. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరొకపక్క దీన్ని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. కల్తీ, నాసిరకాన్ని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీళ్లు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీ లేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ తయారీ రహస్యమేమోకానీ అమ్మకాలు మాత్రం బహిరంగంగానే జరుగుతున్నాయి. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లో చివరకు కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ వ్యాపారం నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ప్రస్తుతం దొరికిన ముఠా కూడా హైదరాబాద్ నగర శివారులో బోడుప్పల్‌లో పట్టుబడడం గమనార్హం. ఇక నూనెల్లో జరుగుతున్న కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. పాలల్లో కల్తీ మానవ జీవనాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఏస్థాయి వరకు వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. చివరకు ప్రాణభిక్షపెట్టే మందులు అటూ ఇటూ అయినా ప్రాణాలను కబళిస్తాయని తెలిసి కూడా కాలం చెల్లిన వాటిని మార్కెట్లోకి పంపుతున్నారంటే ఏమనుకోవాలి? ఇవన్నీ పాలకులకు తెలియందికావు. కొందరు అవినీతి అధికారులే ఈకల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులుగా వ్యవహరించడం దురదృష్టకరం.ఇప్పటికైనా పాలకులు కల్తీవిషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మనిషి మనుగడకే ప్రమాదకరంగా మారే అవకాశాలున్నాయి.



పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.

జె.హావెస్



మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో మంచివాళ్లు అని, నచ్చనివాళ్లు దేనిలోనూ మంచివారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు.

హాలిఫాక్స్

## ప్రజావాక్కు



### రైతులు సంతోషంగా లేరు!

రాష్ట్రంలోగతనాలుగేళ్లుగా కరవుమాట లేదంటూ ముఖ్యమంత్రి అదేదో తన గొప్పతనంగా చెప్పుకోవడం సిగ్గుచేటు. విస్తారంగా వర్షాలు కురిసినమాట యదార్థం.ఒక్క మనరాష్ట్రంలోనే కాదు, వర్షాలు దేశమంతా సమృద్ధిగా కురిశాయి. అయినా రాష్ట్రంలో రైతుల రుణభారం పెరిగింది. రైతుల ఆత్మహత్యలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధరలు లేక రైతులు భూములు బీడు పెడుతున్నారు. పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే ఉండిపోయింది. ఉల్లి రైతులకు కన్నీరు మిగిలింది. పత్తి, మిర్చి వంటి పంటలు అధిక వర్షాలకు పూర్తిగాదెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. సాగునీటి వనరులు సరైన నిర్వహణ లేక శిధిలావస్థకు చేరుకున్నాయి.రాయలసీమ రైతులపరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వ్యవసాయ పంప్‌సెట్లకు విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు ఎండిపోతున్న వార్తలు వస్తున్నాయి. అయినా ముఖ్యమంత్రి బడాయి కబుర్లు చెప్పడం సిగ్గుచేటు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నిర్లక్ష్య ధోరణి

మెడికో విద్యార్థి మరణం లక్షలాది గిరిజన కుటుంబాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంది. మా పట్ల ఇంత వివక్ష ఎందుకు అని అశేష గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఆవేదన చెందుతున్న దురదృష్టకర పరిణామాలు ఇప్పుడు మనదేశంలో తలెత్తడం బాధాకరం. మన 21వ శతాబ్దంలో పయనిస్తూ అశేష శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నా, దళితులు, మైనార్టీలు, గిరిజనుల పట్ల వివక్షతా భావం నుండి బయటపడలేకపోవడం నిజంగా సిగ్గుచేటు. సీనియర్ వైద్య విద్యార్థి వేధింపులుభరించలేక మెడికోవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డ పరిస్థితులు, కన్నవారి మానసిక వేదన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవిస్తోంది. తమబిడ్డను వేధిస్తున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే కాలేజీ యాజమాన్యం సరైనరీతిలో స్పందించి ఉంటే ఇటువంటి దురదృష్టకర పరిస్థితి వచ్చేది కాదన్నది విస్పష్టం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగుల కాలనీలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు గృహ వసతి కోసం ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వికలాంగుల కోసం కాలనీలు ఏర్పాటు చేయాలి. వారికి ఆ కాలనీలలో తగిన వసతిసౌకర్యాలుకల్పించాలి. వికలాంగుల గృహవసతి కోసం తెలంగాణ ప్రభుత్వంకృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆరిపోతున్న విద్యా దీపాలు

ఉజ్వల భవితకు బాటలు వేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాల్సిన విద్యాదీపాలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల్సిన భావిపౌరుల బలవన్మరణాలకు పాల్పడుతూ కన్నవారి కలలను చిదిమేస్తుండడం ఆందోళన కలిగిస్తుంది.మానసికఒత్తిళ్లు,అభద్రతాభావం ఆత్మనూన్యత, వ్యసనాలు, తోటివిద్యార్థుల హేళనలతో కుంగిపోతూ క్షణికావేశానికి గురై విలువైన జీవితాలను తృణప్రాయంగా పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ఒత్తిడిని తట్టుకునేలా తమ పిల్లలను తీర్చిదిద్దాలి. మార్కులు, ర్యాంకుల లక్ష్యాలను నిర్దేశించకూడదు. పాఠ్యప్రణాళికలో క్రీడలు, యోగ, సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి చేయాలి. వీటి ద్వారా విద్యార్థులకు చదువులఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. విద్యాలయాలలో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటుతో బలవన్మరణాలు నివారించవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విషసంస్కృతి

మానవ సమాజంలో అతిజుగుప్సాకరమైన,హేయమైన తెగులు ఒకటి ప్రవేశించింది. అది విషపూరితమైన కలుపు మొక్కలా మొలకెత్తింది.దానినుండి ఉత్పత్తి అయ్యే విషవాయువులు గగన తలం నుండి భూమిపైకి దూసుకురావడం దిగ్భ్రాంతికి కలుగ చేస్తుంది. సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తోంది. తోటి స్త్రీ ప్రయాణికురాలిపై మదమెక్కినమగజాతికి చెందిన దుష్టులు, దుర్మార్గులు నీచాతినీచంగా మూత్రవిసర్జన చేయడం నైతికంగా సమాజం ఎంత భ్రష్టుపట్టిపోయిందో సూచించింది. ఆ నీచున్ని నేరగాళ్లను తక్షణం కఠినంగా శిక్షించకుడా ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఆ నేరాలు మద్యం మత్తులో జరిగినవేనంటూ చెప్పడం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకుంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లే అవుతుంది.

-బి.ఎన్. సత్యనారాయణ, హైదరాబాద్

### మనోహార్ వ్యాఖ్యలు సరికాదు!

ముఖ్యమంత్రి తాడేపల్లి నుంచి తెనాలికి హెలికాప్టర్‌లో ప్రయాణించడాన్ని జనసేననేత నాదెండ్ల మనోహర్ తప్పు పట్టడం సరికాదు. ఎందుకంటే రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. ముఖ్యమంత్రికి నడుం నొప్పివంటి ఆరోగ్య సమస్య లుఉండి ఉండవచ్చు.ఆపైన కాన్వాయికి కిరాయి వాహనాల సమస్య కూడా ఉంది. భద్రతా కారణాలు మరో సమస్య. దారి పొడవునా చెట్లన్నీ నరకాలన్నా పెద్దపని. ఈ కారణాలతో వారు హెలికాప్టర్‌లో ప్రయాణం చేయడమే ఉత్తమం.

-జి.ఆర్. కృష్ణ, ఏలూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామీణ నిరుద్యోగాన్ని నివారించలేరా?

గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరి గిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదా యక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధా నంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధ మైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**

భారతదేశంలో గ్రామీణ జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలు ఆచారా వ్యవహారాలు పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తున్న విధానమే! భారతీయ గ్రామీణ జీవన విధానం స్వయం పోషక ఆర్థిక వ్యవస్థతో కూడుకున్న జీవన విధానంగా పేర్కొనబడిన విషయాన్ని ఒకసారి చరిత్ర పుటలు తిరగేస్తే బట్టబయలు అవుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలకు యేడాదికి వంద రోజుల పని కల్పించడం ద్వారా సామాజిక ఆహార భద్రతను పెంపొందించడం వంటి సమున్నత లక్ష్యాలతో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది. దీన్ని క్రమంగా నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఉపాధి హామీ పథకం కింద దేశంలో గత ఆరేళ్లుగా కూలీలకు యేటా సగటున 50 రోజుల కంటే తక్కువగా పని దక్కుతుంది. ఈ సమాచారాన్ని ఇటీవల పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వమే వెల్లడించింది. దీన్ని బట్టి దేశంలో ఈపథకం అమలు ఎలాఉందో అర్థం అవుతుంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యంత ప్రభావిత పథకాల్లో ఒకటిగా ఉపాధి హామీకి లభించింది. క్రితం అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా యేటా దాదాపు 16 కోట్ల మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. పథకం పరిధి, విస్తరించడం వల్ల బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్లు ప్రతి సంవత్సరం వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు తర్వాత గ్రామీణ భారతంలో గణనీయమైన మార్పువచ్చింది. లబ్ధిదారుల్లో 90 శాతానికిపైగా షెడ్యూలు కులాలు,షెడ్యూల్ తెగలు, వెనుకబడిన వర్గాల వారున్నారు. అయితే గ్రామీణ పేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రామీణ ప్రాంత వాసులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం 2022-23 వార్షిక బడ్జెట్లో పథకానికి రూ.73వేల కోట్లను కేటాయించింది. సవరించిన అంచనాల్లో అది 89 కోట్లకు దాటింది. అంతకుముందు బడ్జెట్లో రూ.73వేల కోట్లు ప్రకటించారు. ఈ సంవత్సరం వార్షిక బడ్జెట్లో నెరటితో పోలిస్తే నిధులను బారుగా తగ్గించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సౌలభ్యం కోసం రూ.151 కోట్లతో ధాన్యం ఆరబోతకు కల్లాలను నిర్మించింది. దానికి కేంద్రం అనుమతించలేదు. ఈ నిధులను తెలంగాణ నుంచి రికవరీ చేయాలని నోటీసులు కూడా ఇచ్చింది. దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. వాస్తవానికి ఉపాధి హామీ పథకం కింద తీర ప్రాంతాల్లో చేపలను ఆరబెట్టేందుకు కల్లాలు నిర్మాణాలు జరుగుతాయి. కేంద్రం వాటిని వ్యతిరేకించడం విమర్శలకు దారితీసింది. ఎన్డీయే ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత యూపిఏ సర్కారు అమలు పరిచిన పథకాల ప్రాధాన్యతను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో తనదైన ముద్రను చాటేందుకు మార్పులు, చేర్పులు చేపట్టే కొత్త కొత్త నిబంధనలు తెస్తున్నట్లు నిపుణులు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ పథకం 100 రోజుల పనులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ 2021-22లో సగటున 50 రోజులు, 2021లో 52 రోజులు మాత్రమే పని దక్కింది. దీన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. గ్రామీణ నిరుద్యోగం రేటు 9.6 శాతం కాగా పట్టణ ప్రాంత నిరుద్యోగం రేటు 7.7 శాతం, భారతదేశంలో నిరుద్యోగం రేటు ఎనిమిది శాతానికి చేరుకుంది. యేడేళ్ల కాలంలో యువత సగటు నిరుద్యోగం 42.6 శాతం. ప్రస్తుతం యువతలో నిరుద్యోగం రేటు 34 శాతం ఉన్నట్లు



సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ధృవీకరించింది. తను కూర్చున్న చోటనే తిండి దొరకాలని ఆలోచనతో ఆధునిక సమాజం ఉంది.అయితే కూర్చుని తింటే కొండలైనా కరిగిపోతాయి అన్నది సామెత కాదు అక్షరాల నిజం. ఎందుకంటే ఒకసారి భారతీయ జీవన విధానాన్ని ముఖ్యంగా గ్రామీణ ఆర్థికవ్యవస్థ కుప్పకూ పోవడానికి కారణం వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంప్రదాయక జీవన వ్యవస్థ, స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక, ఆధునిక పనిముట్లు గ్రామీణ ప్రాంతాలకు చేరడం గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా నమ్ముకొని జీవనం సాగిస్తున్న కులవృత్తులు కనుమరుగైపోతున్నాయి. కాబట్టి గ్రామీణ యువత సాంప్రదాయక విధానాలను వీడి ఆధునిక జీవన విధానానికి అలవాటుపడడంతో ఉద్యోగఅవకాశాల కోసం వెతుకులాట మొదలయింది. భారతీయ జనభా 135 కోట్లకు చేరిందని ప్రభుత్వ లెక్కలు ధ్రువీకరిస్తున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం సాంప్రదాయక, సాంకేతిక, వైద్యవిద్యను అభ్యసించి డిగ్రీలు చేత్తో పట్టుకొని బయటకి వస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతను ఉద్యోగాలవైపు మళ్లించడానికి ప్రభుత్వం వద్ద మంత్రదండం లేదని చెప్తుంది. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వరంగ సంస్థలు,ప్రైవేట్‌రంగ సంస్థలు, కార్పొరేట్ సెక్టార్లో ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఎగబాకడం గమనించదగ్గ విషయం. చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా అడుగులు వేయకపోవడం గ్రామీణ నిరుద్యోగం, ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థనువిచ్ఛిన్నం చేసే విధంగా పెట్టుబడిదారీ పారిశ్రామిక విధానం ముందుకు వచ్చిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందనే చెప్పాలి.ఒక్కమాటల్లో చెప్పాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం రంగంతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయంతో కుటీర పరిశ్రమలు, కులవృత్తులు, వారి జీవనాధారం ముడిపడి ఉంటుంది. అయితే గ్రామాలలో వ్యవసాయరంగం పూర్తిగా విచ్ఛిన్న మైపోయిందని చెప్పాలి. ఇందుకు ప్రధానమైన కారణం ఏమిటంటే పట్టణాలకు ఇరువైపుల ఉన్న భూములలో స్థిరాస్థి పెట్టుబడిదారులు వ్యవసాయ భూములను స్థిరాస్తి భూములుగా మార్చడం వల్ల లక్షలాది గ్రామీణ యువత ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్లాడుతున్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించే విధంగా తగుచర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా తగు ప్రణాళికలు రూపొందించడం లేదు.పెరుగుతున్న నిరుద్యోగం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా ఆలోచించక పోవడం దురదృష్టకరం.ఇప్పటికే చాలామంది యువకులు పట్టణాలలో రోజూ కూలికోసం అడ్డాల మీదకిపోయి పనికోసం ఎదురు చూస్తున్న విషయాన్ని ఒకసారి గమనించాలి. వీరందరూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన నిరుద్యోగులని స్పష్టమవుతుంది. 2019 లో సంభవించిన కొవిడ్‌కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది.పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక్కసారిగా తమ పరిశ్రమలను, వాణిజ్య కార్యక్రమాలను మూసివేయడంతో కోట్లాది జనం నిరుద్యోగంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఆదుకున్నరంగం ఏదైనా ఉన్నదంటే అది ఒక వ్యవసాయ రంగం మాత్రమేనని చెప్పడానికి అవకాశం ఉంది. కానీ వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేసే దిశగా ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్ పేరిట వేలాదిఎకరాలను స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) భూములుగా మార్చడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది. అసలే దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం కుంటుపడుతుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరిగిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదాయక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధానంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# విద్యుత్ కోతలతో రైతులకు కష్టాలు!

**ఆళవందార్ వేణు మాధవ్**

రానున్న నెలల్లో యూనిట్‌కు 50 రూపాయలకు విద్యుత్ అమ్ముకునే స్వతంత్రం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఇచ్చింది. దిగుమతి చేసుకున్న బొగ్గు, సహజవాయువు లేదా నాఫ్తా ఉపయోగించి విద్యుత్‌ఉత్పత్తి చేసే కంపెనీలు యూనిట్‌కు 50 రూపాయల వరకు విద్యుత్‌ను విక్రయించడానికి అనుమతించబడ్డాయి. గతేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కరెంటు కష్టాలు తప్పడం లేదు. పంజాబ్‌లోని రైతులు తమ పొలాలకు నీరందడానికి తమకు కావలసిన కరెంటు రావడం లేదని ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు.ఏప్రిల్ 2023 నాటికి విద్యుత్ అవసరాలు దాదాపు 200,000 మెగావాట్ల నుండి 230000 మెగావాట్లకు 15పెరుగుతాయని ప్రభుత్వ సొంత అంచనాలుచూపిస్తున్నాయి. వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోటు లేకుండా చూసేందుకు మార్చి 16 నుంచి జూన్ 15వరకు పూర్తి సామర్థ్యంతో నడపాలని విద్యుత్ మంత్రిత్వశాఖ ఇప్పటికే 15దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లను కోరింది. ఈ ప్లాంట్లు చాలా తక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరకారణంగా ఉత్పత్తికి అధిక వ్యయం కారణమవుతుంది. ప్రభుత్వ యాజమాన్యంలోని పంపిణీ సంస్థలతో దీర్ఘకాలిక స్థిరధరల సరఫరా ఒప్పందాలను కుదుర్చుకున్నందున వారు పూర్తిసామర్థ్యంతో అమలు చేయడానికి నిరాకరించారు. గత యేడాది కరెంటు కొరత ఏర్పడినప్పుడు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్‌లో యూనిట్‌కు రూ.20 కొనుగోలు చేశారు.ఐఇఎక్స్ అనేది ప్రతిరోజూ శక్తిని విక్రయించే, కొనుగోలు చేసే వేదిక. సరఫరా, డిమాండ్ ఆధారంగా ధరలు నిర్ణయించబడతాయి. విద్యుత్ సంస్థల లాభదాయకతకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఐఇఎక్స్‌లో విక్రయించే గరిష్టధర విద్యుత్‌ను రూ. 12గా నిర్ణయించవలసి వచ్చింది. ఇప్పుడు ధరల పరిమితిని రూ.50కి పెంచడం ద్వారా విద్యుత్ కొరతను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, వినియోగదారునికి లాభదాయకుడిని దోపిడీ చేయడానికి ఈ విద్యుత్ కంపెనీలకు ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చినట్లయింది. అలాగే విద్యుత్ మంత్రిత్వశాఖ కూడా ప్రభుత్వ యాజమాన్యంలోని అలాగే ప్రైవేట్ థర్మల్‌పవర్ ప్లాంట్‌లకు బొగ్గు కొరతను తీర్చడానికి దేశీయ బొగ్గుతో ఆరుశాతం చొప్పున కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఆదేశించింది.ఇది ఇతర దేశాల్లో బొగ్గు గనులను కలిగి ఉన్న కార్పొరేట్ గ్రూపులకు మళ్లీ ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద బొగ్గు నిల్వలు భారత్‌లో ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తికి యేటా బొగ్గు కొరత ఎందుకు ఏర్పడాలి? దేశంలో అత్యధికంగా బొగ్గును రెండు ప్రభుత్వరంగ సంస్థలు కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్త బొగ్గు గనులను ఉత్పత్తి చేయడం, బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఈ రెండు కంపెనీలకు గొప్ప అనుభవం ఉంది. వారిని ప్రోత్సహించి, వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి వనరులను అందించడానికి బదులుగా ప్రభుత్వాలు ప్రైవేట్ బొగ్గు గనుల అభివృద్ధి, ఉత్పత్తిపై దృష్టి సారించాయి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ రెండూ తమ బొగ్గు బ్లాకులను ప్రైవేట్ మైనింగ్ కోసం అప్పగించాలని, కొత్త బొగ్గు గనులను అభివృద్ధి చేయడం, దాని బొగ్గు ఉత్పత్తిని వేగంగా పెంపొందించడంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా ఎరువుల ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలని కోల్ ఇండియాను కోరింది. గనుల నుంచి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు రవాణా చేసే సామర్థ్యాన్ని కూడా రైల్వేలు పెంచుకోవాలి. రైల్వేల విషయంలో కూడా సరుకు రవాణాతోసహా వివిధ కార్యకలాపాలను ప్రైవేటీకరించే మార్గాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది. పెరిగిన విద్యుత్ రేట్ల ద్వారా ప్రైవేటీకరణ విధానం వల్ల దేశ ప్రజలు ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటున్నారు. ప్రైవేటీకరణ విధానాన్ని ప్రజలు వ్యతిరేకించకపోతే రాబోయే సంవత్సరాల్లో ఈ భారం మరింత పెరుగుతుంది. ●

# ఆంధ్రకు పెట్టుబడుల 'మార్గాలు' పుష్కలం

**కైలసాని శివ ప్రసాద్**

ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో మార్చి నెలలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తూ ఉండడం గొప్ప పరిణామం. పర్యాటక రంగం, విద్య, వైద్య, పారిశ్రామిక, పెట్రోలియం, వ్యవసాయ, ఆహార తయారీ పునరుత్పాదక శక్తి, రక్షణ, అంతరిక్ష, లాజిస్టిక్, ఆటోమొబైల్ లాంటి పదమూడు రంగాలలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కోల్‌కత్తా, అహ్మదాబాద్, ముంబాయి, బెంగళూరు, త్రివేంద్రం, చెన్నై, హైదరాబాద్ నగరాలలో స్థానిక పెట్టుబడిదారులతో సదస్సులు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న వనరులు, పెట్టుబడులు పెట్టిన వారికి కలిగే ప్రయోజనాలు వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉండడం ఆంధ్రప్రదేశ్ పాలిట కల్పతరువుగా భావించవచ్చు. దేశంలో ఉన్న మొత్తం తీర ప్రాంతంలో 12 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. పర్యాటక, పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తీరప్రాంతం అక్షయపాత్రగా పేర్కొనవచ్చు. విశాఖపట్నం లాంటి ప్రధాన ఓడరేవుతోపాటు రాష్ట్రంలో 10 ఓడరేవులు ఉండడం ఆంధ్రప్రదేశ్‌కు అదనపు బలం. అందులో అయిదు ఓడరేవులలో కార్యకలాపాలు జరుగుతుండగా అయిదు ఓడరేవులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుండడం గమనార్హం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాలు ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయాలుగా గుర్తింపు పొందాయి. చెన్నై, హైదరాబాద్ విమానాశ్రయాలకు దీటుగా వీటిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం. 26 జిల్లాలోని ప్రతి జిల్లా కేంద్రంలో విమానాశ్రయం నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. పలు జిల్లాల్లో ఇప్పటికే విమానాశ్రయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం ఇతర జిల్లాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రంలో 650 రైల్వేస్టేషన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించే వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అయిదవ స్థానంలో ఉంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ రాష్ట్రంలో సుమారు 6600 కిలోమీటర్లతో 38 జాతీయ రహదారులు నిర్మించి ఉండడం గొప్ప పరిణామం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన బైరైటీస్, ఆజబెస్టాస్, గ్రానైట్ లాంటి అనేక రకాల భూగర్భ ఖనిజ నిక్షేపాలు,అనేక రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. ఇవన్నీ అనేక దశాబ్దాలుగా దేశీయంగా,అంతర్జాతీయంగా ఎగుమతి



చేయబడుతున్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి అనేక సానుకూల అంశాలతోపాటు సమర్థవంతమైన, యువ ముఖ్యమంత్రి స్నేహపూర్వక నాయకత్వం కూడా పెట్టుబడిదారులకు అందివచ్చే అవకాశంగా పేర్కొనవచ్చు. ఈ విషయాన్ని అసోసియేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సుమంత్ సిన్హా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిడిపి 50 బిలియన్ డాలర్లకుపైగా దేశంలో 8వ స్థానంలోఉంది. గత మూడుసంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం మొదటిస్థానం ఆక్రమించడం విశేషం. లైఫ్‌సైన్స్, ఎన్నోబుల్ ఎనర్జీ రంగాలలో కూడా రాష్ట్రం ముందంజలో ఉంది. కరోనా కల్లోలపు కష్టాలను అధిగమించి రాష్ట్రం పారిశ్రామిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు సంబంధిత అధికారుల గణాంకాలు సుస్పష్టం చేస్తున్నాయి. సంబంధిత అధికారుల గణాంకాల ప్రకారం కేవలం ఈ తొమ్మిది నెలల కాలంలోనే 47,491 కోట్ల రూపాయలతో 96 మెగా పరిశ్రమలు, 29వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించగా వాటి ద్వారా రెండు లక్షల యాభైవేల మంది ఉపాధి పొందారు. అదేవిధంగా లక్షాడెబ్బై ఒక్కవేల కోట్ల పెట్టుబడులతో 61 మెగా పరిశ్రమలు నిర్మాణదశలో ఉన్నాయి. అవి పూర్తి అయితే సుమారు లక్షా అరవై వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. 1300 కోట్ల రూపాయల పెట్టుబడులతో అయిదు పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి అయి ఉత్పత్తి దశలో ఉన్నాయి. దేశంలో ఉక్కు పరిశ్రమలలో ఖ్యాతి గడించిన జిందాల్ గ్రూపు 8800 కోట్ల రూపాయల పెట్టుబడితో రెండు విడతలలో నిర్మించనున్న ఉక్కుపరిశ్రమతో 25వేల మందికిపైగా ఉపాధి లభించే అవకాశంఉంది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అనేకఅంశాలు రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు విశాఖపట్నం నుంచి చెన్నై వరకు సుమారు 800 కిలోమీటర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని విభజనచట్టంలోని సెక్షన్ 93ప్రకారం 13వ షెడ్యూల్‌లో సుస్పష్టంగా పొందుపరిచారు. అందులోనే స్టీల్ ఆథారిటీ ఇండియా లిమిటెడ్ ద్వారా కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొనబడింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని తామే నిర్మిస్తామని, ప్రత్యేక హోదా స్థానంలో ప్యాకేజీ ఇవ్వండని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇదే ఆంధ్రప్రదేశ్ పాలిట శాపమై కూర్చొంది. చంద్రబాబు నాయుడు ఇచ్చిన చనువుతో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన అంశాలను కేంద్రప్రభుత్వం అటకెక్కించడం దురదృష్టకరం. పాలకులు తీసుకునే తప్పుడు, స్వార్థపూరిత నిర్ణయాలకు ప్రజలను బలిపశువులను చేయడం కేంద్రప్రభుత్వానికి భావ్యంకాదు. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుప తలపెట్టిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు 2023 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన సంపూర్ణ సహకారం అందించి విభజన చట్టం ప్రకారం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉంది. ●

# కిమ్ రాజ్యంలో మరో అరాచకం
# విదేశీ సినిమాలు చూస్తే అయిదేళ్ల జైలుశిక్ష!

**ప్యాంగాంగ్, మార్చి 1:** ఉత్తరకొరియా అధినేత పైత్యం రోజురోజుకు ముదిరిపోతోంది. విచిత్రమైన ఆంక్షలు, వింత నిర్ణయాలతో ప్రజలను బందీలుగా చేస్తూ వారి స్వేచ్ఛను హరిస్తున్నారు. బయట ప్రపంచంతో దాదాపు సంబంధాలు తెగిపోయి అక్కడి ప్రజలు జైలు పక్షుల్లుగా బతుకుతున్నారు. నియంత కిమ్ జోంగ్ ఉన్ విపరీత పోకడలతో జనం విసుగెత్తిపోతున్నారు. తాజాగా, కిమ్ దృష్టి హాలీవుడ్ సినిమాలపై పడింది. ఈ సినిమాల ప్రభావంతో ఎవరైనా తనపై తిరుగుబాటు చేస్తే పరిస్థితి చేజారుతుందనే అనుమానంతో ఏకంగా నిషేధం విధించారు. ఈ విషయంలో ఎవరైనా ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పిల్లలు హాలీవుడ్ లేదా విదేశీ సినిమాలను చూస్తూ దొరికితే తల్లిదండ్రులను జైలుకు పంపుతామని ప్రకటించారు. మొదటి తప్పుగా తల్లిదండ్రులను కార్మిక శిబిరాలకు తరలించి, ఆరు నెలలపాటు అక్కడే ఉంచుతారు. పిల్లలకు సైతం అయిదేళ్ల శిక్ష విధించి శిబిరాలకు పంపుతామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఉత్తరకొరియా విశిష్టత గురించి తెలియజేయాలని, అలాకాకుంటే వారు కిమ్ అనుసరించే సామ్యవాద వ్యతిరేకులుగా మారే ప్రమాదం ఉందని అధికారులు వ్యాఖ్యానించారు. అయితే ఇంతకుముందు ఇటువంటి నేరాల్లో దోషులుగా తేలిన తల్లిదండ్రులు కఠినమైన హెచ్చరికతో సరిపెట్టుకునేవారు. గతంలో దక్షిణ కొరియా సినిమాల క్యాసెట్లతోదొరికిన ఇద్దరు బాలలకు మరణశిక్ష విధించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఎవరైనా అశ్లీల వీడియోలు, పోర్న్ సినిమాలు చూస్తున్నట్లు సమాచారం వస్తే కాల్చి చంపాలని గత నెలలో ఆదేశాలు వెలువడ్డాయి. ఈ ఆంక్షలు కేవలం విదేశీ సినిమాలకే పరిమితం కాదు. డ్యాన్సులు చేయడం, పాటలు పాడటం కూడా నేరమే. దక్షిణ కొరియా వంటి దేశాలకు చెందిన డ్యాన్సులు చేస్తే ఆరునెలల జైల్లో వేస్తారు. కిమ్ సరికొత్త ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు తమకు ఇష్టమైన విదేశీ సినిమాలు చూడలేకపోతున్నామన్నారు.



## జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షలకోట్లు




**న్యూఢిల్లీ, మార్చి 1:** వస్తుసేవలపన్ను రాబడులు ఫిబ్రవరి నెలలో 1.49 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదేనెలలో వచ్చిన 1.33 లక్షలకోట్లకంటే 12శాతంపెరిగినట్లు కేంద్ర పరోక్షపన్నులబోర్డువివరించింది. దీనితో జిఎస్‌టి నెలవారీ రాబడులు వరుసగా 12 నెలలనుంచి 1.4 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ ఏడాదిజనవరి నెలలో వచ్చిన వసూళ్లకంటే ఫిబ్రవరి నెల జిఎస్టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయి. జనవరిలో 1.56 లక్షలకోట్లుగా నమోదయింది. ఒకదశలో 1.68 లక్షలకోట్లు కదూఅ నమోదయింది. మొత్తం రాబడుల్లో సిజిఎస్‌టి 27,662 కోట్లుకాగా రాష్ట్రాల జిఎస్‌టి 34,915 కోట్లుగా ఉంది. ఐజిఎస్‌టి 75,609 కోట్లుగా ఉంది. ఆ మొత్తంలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తులపై వసూలుచేసిన మొత్తం 35,689 కోట్లు కూడా ఉంది. ఇక సుంకాలపరంగాచూస్తే 11,931 కోట్లువరకూ వసూలయింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపైనే 792 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈనెలలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తుల రాబడులు దేశీయ లావాదేవీలకంటే ఆరుశాతం ఎక్కువ ఉన్నాయి. దేశీయ లావాదేవీలు 15శాతంవరకూ ఉన్నాయి. ఈనెలలోనే అత్యంత భారీ మొత్తం 11,931 కోట్లు సుంకం రూపంలో వసూలయినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

# భార్య వేధింపులు తాళలేక విడాకులు భరణం కోసం కిడ్నీ అమ్మకానికి పెట్టిన బాధితుడు

**పాట్నా, మార్చి1:** భార్య వేధింపులతో విసిగి వేసారిపోయిన ఓ యువకుడు ఆమెకు విడాకులు ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు. విడాకులు ఇవ్వాలంటే తనకు రూ.10లక్షలు భరణం ఇవ్వాలని సదరు భార్య డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో పోలీసులు, అధికారులను కలిసి తనకు సాయం చేయాలని వారిని వేడుకున్నాడు. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో చివరకు తన కిడ్నీని అమ్మేసి అయినా ఆమెను వదిలించుకోవాలని నిర్ణయానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో కిడ్నీ అమ్ముతానంటూ బ్యానర్ పట్టుకుని పక్క రాష్ట్రంలో తిరుగుతున్నాడు. ఈ ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. బాధితుడు బీహార్‌కు చెందిన వ్యక్తి. కిడ్నీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. మార్చి 21న ఆత్మాహుతి కార్యక్రమం అంటూ బ్యానర్ రాసిపెట్టడం గమనార్హం. వివరాల్లోకి వెళితే బీహార్ రాజధాని పాట్నాకు చెందిన సంజీవ్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తుంటాడు. అతడికి ఆరేళ్ల కిందట వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత కొదినద రోజుల్లోనే సంజీవ్‌కు కష్టాలు మొదలయ్యాయి. భార్య తరచూ గొడవకు దిగుతూ సూటిపోటి మాటలతో వేధించేది. అంతేకాదు అతడిపైనే వరకట్న వేధింపులు కేసు పెట్టడంతో పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకొచ్చిన అతడికి భార్య, బావమరిది, అత్తమామల నుంచి వేధింపులు రోజురోజుకు పెరిగిపోయాయి. సంజీవ్ మాట్లాడుతూ ఆరేళ్లకిందట నాకు వివాహం జరిగింది. పెళ్లయిన నాలుగు నెలల తర్వాత గర్భం దాల్చిన నా భార్యకు అత్తమామలు అబార్షన్ చేయించారు. దీనిపై నిలదీయడంతో గొడవపడ్డారు. అప్పట నుంచి నానా రకాలుగా వేధిస్తున్నారు. వరకట్న వేధింపుల కేసు కూడా పెట్టారు. ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నారు. విడాకులు ఇవ్వాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలని నా భార్య డిమాండ్ చేస్తోంది. సాయం కోసం పోలీసులు, అధికారులను అనేకమార్లు సంప్రదించినా ఫలితం లేకపోయింది. తర్వాతే విసిగిపోయి ఇలా బ్యానర్‌తో తిరుగుతున్నాను అని చెప్పాడు. మార్చి 21లోగా కిడ్నీ విక్రయిస్తే ఆ డబ్బులు ఆమెకు ఇచ్చేస్తానని, ఒకవేళ అలా జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానని సంజీవ్ వాపోయాడు. తనకు విడాకులు తీసుకోవడం ఇష్టంలేకపోయినా నా భార్య ఒప్పుకోవడంలేదని ఆమె కోరినంత డబ్బు లేకపోవడంతో కిడ్నీ అమ్మాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. ఈ మేరకు మార్చి 21న పాట్నాలో తన ఆత్మాహుతి కార్యక్రమం ఉంటుందని పేర్కొంటూ బ్యానర్ ప్రదర్శిస్తున్నాడు. అంతేకాదు, ఆ కార్యక్రమానికి హాజరు కావాలంటూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ల పేర్లను సైతం దానిపై ఒకవైపు ముద్రించాడు. రెండోవైపు భార్య, బావమరిది, ఇతర బంధువుల ఫోటోలను సైతం వేయించాడు.




# ఐక్యరాజ్యసమితిలో నిత్యానంద దేశం
## భారత్‌పై పలు ఆరోపణలు



**న్యూయార్క్, మార్చి 1:** తనను తాను ఆధ్యాత్మిక గురువుగా ప్రకటించుకున్న వివాదాస్పద నిత్యానంద మరోసారి వార్తల్లోకి వచ్చారు. భారత్ నుంచి పరారైన ఆయన నాలుగేళ్ల కిందట కైలాస్ పేరుతో ఏకంగా ప్రత్యేక దేశాన్ని సృష్టించుకున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ దేశం కోసం ప్రత్యేకంగా కరెన్సీని కూడా నిర్ణయించడం గమనార్హం. తాజాగా, తనదేశం తరఫున ఇద్దరు ప్రతినిధులను ఐక్యరాజ్యసమితి సమావేశాలకు నిత్యానంద పంపారు. కైలాస దేశ ప్రతినిధిగా హాజరైన ఓ మహిళ నిత్యానందను భారత ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించడం గమనార్హం. ఫిబ్రవరి జెనీవాలో జరిగిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆమె తనను తాను విజయప్రియ నిత్యానందగా పరిచయం చేసుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల కోసం తొలి సార్వ భౌమ దేశం కైలాస ఏర్పాటు చేసిన నిత్యానంద హిందూ సంప్రదాయాలను, నాగరికతను పునరుద్ధరిస్తున్నారు. ఆది శైవ దేశీయ వ్యవసాయ తెగలతో సహా హిందూమతంలో 10,000 సంప్రదాయాలు ఉన్నాయి. కైలాస తరఫున తాను ఐక్యరాజ్య సమితిలో శాశ్వత ప్రతినిధిగా నియమితులైనట్లు విజయప్రియ చెప్పడం గమనార్హం. కైలాస దేశంలో పద్ధతులు పురాతన హిందూ సంప్రదాయాలు, పరిష్కారాలతో పాటు ప్రస్తుత హిందూ సూత్రాలకు అనుగుణంగా ఉంటాయి. ఇది స్థిరమైన అభివృద్ధితో చాలా విజయవంతమైనది. హిందూ మతం సంప్రదాయాలు, జీవనశైలిని పునరుద్ధరించినందుకు కైలాస అత్యున్నత పీఠాధిపతి వేధింపులను ఎదుర్కొంటున్నారు. మానవహక్కుల ఉల్లంఘనకు గురయ్యారు. అతను బోధనలపై నిషేధం కొనసాగుతోంది. మాతృదేశం నుంచి బహిష్కరింపబడ్డారు అని విజయప్రియ అన్నారు. కైలాసానికి చెందిన రెండు మిలియన్ల హిందువులపై జరుగుతోన్న హింసను నిరోధించడానికి జాతీయంగా, అంతర్జాతీయంగా అమలవుతున్న చర్యలను తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని కోరారు. అనంతరం కైలాస నుంచే వచ్చిన మరో ప్రతినిధి ఇఎన్‌కుమార్ సైతం మాట్లాడారు. తనను తాను చిన్న రైతుగా పరిచయం చేసుకున్నాడు. ఈ సందర్భంగా భారత్‌లోని చట్టాలు దేశీయ వ్యవసాయ పద్ధతులపై చాలా పరిమితులను ఎదుర్కొంటున్నాయని ధ్వజమెత్తారు. అయితే ఈ దేశాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిందా? లేదా? అనేది ఇంకా స్పష్టత లేదు. అత్యాచారం, అపహరణ వంటి పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానందపై భారత్‌లో నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ అయింది. 2019లో దేశం నుంచి పారిపోయిన నిత్యానంద 2020లో ఈక్వెడార్ తీరానికి దగ్గరలోని ఓ ద్వీపాన్ని తీసుకుని దానిని కైలాస దేశంగా ప్రకటించారు.

# 68 కోట్లకు చేరిన కరోనా బాధితులు 60 లక్షలకు పెరిగిన వైరస్ మృతులు

**జెనీవా, మార్చి 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈపెరుగుదల మరింత ఆందోలన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో 68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 60 లక్షలమంది చనిపోయారు. చమరో 40,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో కరోనా కేసులు 24.63 కోట్లకుపైగా నమోదుకాగా 20.17 లక్షలమంది చనిపోయారు. మరో 6469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.37 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.46 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.11 లక్షలు మరణాలు సంభవించాయి. మరో 7699 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.43 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.36 లక్షలమంది చనిపోయారు. మరో 15,492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లకేసులు ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నాయి. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6,23కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,84,952 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,582 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,454 మంది పరిస్థితి విషమించింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,116 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.



# స్మార్ట్‌బాయ్‌గా రాహుల్ అప్పియరెన్స్

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలోమీటర్లకుపైగా సాగిన భారత్‌జోడో యాత్రలో గడ్డం మీసాలు భారీగా పెంచేసిన రాహుల్‌గాంధీ తాజాగా స్మార్ట్‌బాయ్‌గా దర్శనమిచ్చారు. హెయిర్‌కటింగ్, గడ్డం ట్రిమ్‌చేయించుకుని తొలిసారి స్టైలిష్ లుక్‌లో ఉన్న ఆయన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తాను విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగించేందుకువెళ్లిన రాహుల్ అక్కడ సూట్‌తో స్మార్ట్‌బాయ్‌లుక్‌లో కనిపించారు. మూడురోజులపాటు రాయ్‌పూర్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరి ముగిసిన తర్వాత రాహుల్ నేరుగా యుకెకు బయలుదేరి వెళ్లారు. వారం రోజులపాటు లండన్‌లోపర్యటించనున్నారు. 52 ఏళ్ల రాహుల్ కేంద్రబిడ్జి వర్సిటీలో లెర్నింగ్ టు లిజన్ ఇన్ ద ట్వటీ ఫస్ట్‌సెంచరీ అనే అంశంపై ప్రసంగించేందుకువెళ్లారు. రాహుల్‌ఖు ఆహ్వానిస్తూ కేంద్రబిడ్జ్ జెబిఎస్ ఈమేరకు ట్వీట్‌చేసింది. మా కేంబ్రిడ్జి ఎంబిఎ ప్రోగ్రామ్ కాంగ్రెస్ ఎంపి విపక్షనేత రాహుల్‌గాంధీని సాదరంగా స్వాగతిస్తోందని, ఆయన ఈరోజు విజిటింగ్‌ఫెలో ఆఫ్ కేబ్రిడ్జి జెబిఎస్‌గా హాజరయి ప్రత్యేక అంవంపై ప్రసంగిస్తారని ట్వీట్‌చేసింది. మరోవైపు భారత సంతతికిచెందిన ఫెలో యూనివర్సిటీకి చెందిన కార్పస్ క్రిస్టీకళాశాల డైరెక్టర్, ట్యూటర్ గ్లోబల్ హ్యూమనిటీస్ ఇనిషియేటివ్ కో డైరెక్టర్ అయిన శృతి కపిలతో రాహుల్‌గాంధీ బిగ్‌డేటా అండ్ డెమొక్రసీ భారత్‌చైనా సంబంధాలు అనే అంశంపై ప్రత్యేక సెషన్లలో పాల్గొంటారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని సమైక్యపరచాలన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీచేపట్టిన భారత్‌ఝోడో యాత్రను గత ఏడాది సెప్టెంబరులోప్రారంభించిన రాహుల్ జనవరి 30న ముగించారు. ఈ యాత్రలోభాగంగా రాహుల్ 12 రాష్ట్రాలమీదుగా నాలుగువేల కిలోమీటర్లకుపైగా పాదయాత్రచేసాఉ. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరీలోకూడా ప్రసంగించారు.

# ముంబై ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ సబ్బుల్లో 25 కోట్ల విలువైన కొకైన్

**ముంబై, మార్చి 1:** భారతదేశంలో డ్రగ్స్ అక్రమ రవాణాపై డిఆర్ఐ, నార్కోటిక్స్ అధికారులు, ఎయిర్ పోర్టులలో కస్టమ్స్ అధికారులు ఎక్కడికక్కడ ఉక్కుపాదం మోపుతున్నా డ్రగ్స్ దందా చాపకింద నీరులాగా సాగుతూనే ఉంది. తాజాగా ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ముంబై జోనల్ యూనిట్ అధికారులు ఒక ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న 2.58 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 25 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భారతదేశంలోని ముంబైకి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందని ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు, ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇథియోపియా అడిస్ అబాబా నుంచి వచ్చిన వ్యక్తి ట్రాలీ బ్యాగ్‌లో 12 సబ్బులను అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేసిన డిఆర్ఐ అధికారులు అందులో డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. 25 కోట్ల విలువ చేసే కొకైన్ సోప్ బార్ల ద్వారా అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించి, ఆ వ్యక్తితో పాటు అతనికి సహాయకుడిగా ఉన్నమరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. అయితే అతను ఎక్కడి నుంచి డ్రగ్స్‌ను ఎక్కడికి తీసుకువెళుతున్నాడు? ఎవరికి ఆ డ్రగ్స్‌ను చేరవేయబోతున్నాడు? అన్నది డిఆర్ఐ అధికారులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి నెల ప్రారంభంలో కూడా అడిస్ అబాబా నుంచి ముంబైకి వచ్చిన ఒక భారతీయ వ్యక్తి 3,360 గ్రాముల కొకైన్‌ను అక్రమ రవాణా చేసే ప్రయత్నంచేశారు. అప్పుడు కూడా డిఆర్ఐ అధికారులు ముంబై విమానాశ్రయంలో డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేశారు. అప్పుడు కూడా ఇదే తరహాలో 33 కోట్ల 60 లక్షల విలువైన కొనఐన్‌ను గుర్తించారు. అధికారుల కళ్లు కప్పి, ఎవరికి పట్టు పడకుండా ముంబై కేంద్రంగా డ్రగ్స్ మాఫియా డ్రగ్స్ తరలిస్తున్నట్లుగా ఇటీవల పట్టుపడుతున్న అనేక కేసులను బట్టి తెలుస్తోంది.






# గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం
## 36 మంది మృతి, 85మందికిపైగా గాయాలు

**తెంపీ, మార్చి 1:** గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది మరణించారు. 85 మంది గాయపడ్డారు. గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏథెన్స్‌కు ఉత్తరాన 380కిలోమీటర్ల దూరంలో ఉన్న లారిస్సా నగరానికి సమీపంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. అత్యంత వేగంతో రైళ్లు ఢీకొనడంతో బోగీలు పట్టాలు తప్పాయి. ముందున్న మూడు బోగీల్లో మంటలు చెలరేగాయి. మరిన్ని బోగీలు పట్టాలు తప్పి పక్కకు పడిపోయాయి. దీంతో 36 మంది సజీవదహనమయ్యారు. ప్రమాదం జరిగినప్పునడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానిక నివాసి వాసిలిస్ పోలిజోస్ చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో అతను ట్రాన్ పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. 85 మంది తీవ్రంగా గాయపడినట్లు సమీపంలోని లారిస్సాలోని ఆసుపత్రి అధికారులు తెలిపారు. మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రైలు ఏథెన్స్ నుంచి బయలుదేరినట్లు స్థానికంగా తెలిసింది. గూడ్స్ రైలు థెస్సలోని నుంచి లారిస్సాకు వెళుతోంది. 1972లో లారిస్సా వెలుపల రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో 19 మంది చనిపోయారు. అయితే గ్రీస్ ఉన్న పురాతన రైల్వే వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నలింగ్ తప్పిదంతోనే ఇది జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. 'ఇప్పుడు మా ప్రాధాన్యత గాయపడిన వారికి చికిత్స చేయడం, శిథిలాలలో తప్పి పోయిన వ్యక్తులను కనుగొనడం' అని ప్రభుత్వ ప్రతినిధి జియానిస్ ఒయికోనోమో చెప్పారు. మొత్తం 350 మందిలో 200 మంది ప్రయాణికులను బస్సుల్లో థెస్సలోనికి తరలించారు.

## భారత్ నిరుద్యోగం 7.45% కి పెరుగుదల

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్‌లో నిరుద్యోగం ఫిబ్రవరిలో 7.45శాతానికిపెరిగిందని కేంద్రం ప్రకటించింది. అంతకుముందునెల జనవరిలో 7.14 శాతంగా ఉందని భారత ఆర్థికవ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 7.93శాతంగా ఉంది. అంతకుముందునెలలో 8.55శాతంనుంచి తగ్గింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 6.48 శాతంనుంచి 7.23 శాతానికి పెరిగినట్లు సిఎంఐఇ వెల్లడించింది. తయారీ రంగం, ఉత్పత్తిరంగాలతోపాటు సేవల రంగంలో ఉన్న నియామకాలు మందిగించిందని తెలిసిందే. ఐటి కంపెనీల్లో భారీ ఎత్తున లేఆఫ్‌లు కొనసాగాయి. ట్విట్టర్, గూగుల్; మైక్రోసాఫ్ట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంచుమించు అన్ని ఐటి సంస్థల్లోను వేలాదిగా లేఆఫ్‌లు ప్రకటించడంతో వారు మరొక కంపెనీలో చేరేందుకు అభ్యర్థులు ఎంతో కష్టపడాల్సి వచ్చింది.



## ఆప్ కొత్త మంత్రులు!


**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇద్దరు కీలక మంత్రులు జైలుకెళ్లడం, రాజీనామా చేయడం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంకు పెద్ద సవాలే. ఈ క్రమంలో కొత్త మంత్రులకు ఆప్ బాధ్యతలు అప్పగించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు ఆతిషీ, సౌరభ్ భరద్వాజ. ఢిల్లీ కేబినెట్‌లో మంత్రి పదవులు చేపడతారని బుధవారం ప్రకటించింది. దీనికి సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన మనీశ్ సిసోడియా 18 శాఖల బాధ్యతలను చూసుకునేవారు. మరోపక్క సత్యేందర్ ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. ఆయన కొద్ది నెలలుగా జైల్లోనే ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం వారిద్దరు రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ జైళ్లకు వెళ్లిన వ్యక్తులు మంత్రులుగా ఉండడం ఏంటని విపక్షాలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ఈ రాజీనామాలు చోటుచేసుకోవడం విశేషం. ఇవి పరిపానాపరమైన నిర్ణయాలే తప్ప నేరాన్ని అంగీకరించినట్లు కానేకాదని ఆప్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఆప్ నేతల రాజీనామాలను లెఫ్టినెంట్ గవర్నర్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. ఈ పరిణామాల మధ్య ఢిల్లీలోని ఆప్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు.


# ఆస్ట్రేలియా పోలీసు కాల్పుల్లో భారతీయుడు మృతి

**ఆస్ట్రేలియా, మార్చి 1:** ఆస్ట్రేలియాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆ దేశ పోలీసులు జరిపిన కాల్పుల్లో భారతీయ యువకుడు మృతి చెందాడు. కాగా మృతుడిని తమిళనాడుకు చెందిన మహ్మద్ రెహ్మాతుల్లా సయ్యద్ అహ్మద్‌గా గుర్తించారు. ఇక ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. వివరాల ప్రకారం సయ్యద్ అహ్మద్ (32) బ్రిడ్జింగ్ వీసాపై ఆస్ట్రేలియాలో నివసిస్తున్నాడు. అయితే సయ్యద్, సిడ్నీ రైల్వే స్టేషన్‌లో ఓ క్లీనర్‌ను కత్తితో పొడవడమే కాకుండా అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై అటాక్ చేయబోయాడు. దీంతో పోలీసులు అహ్మద్‌పై మూడు రౌండ్లఓ కాల్పులు జరిపారు. ఈ క్రమంలో రెండు బుల్లెట్స్ అతడి ఛాతిలోకి దూసుకెళ్లాయి. అనంతరం పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించగా, సయ్యద్ అహ్మద్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడ్నీ ఎసిపి స్మిత్ మీడియాతో మాట్లాడుతూ, సయ్యద్ అహ్మద్‌పై ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదన్నారు. దీన్ని తీవ్రవాద దాడిగా తాము పరిగణించడంలేదని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు సయ్యద్ మృతిపై ఆస్ట్రేలియాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఆవేదక వ్యక్తపరిచింది. అలాగే విదేశీ వ్యవహారాలు, వాణిజ్య విభాగంతోపాటు పోలీసుల అధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని పేర్కొంది.

## మాస్కోకు సమీపంలో విధ్వంసం
# డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి

**కీవ్, మార్చి 1:** డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరైంది. ఎడతెరిపిలేకుండా జరిగిన దాడుల్లో దేశంలో పలుచోట్ల మౌలిక సదుపాయాలకు స్వల్ప నష్టం వాటిల్లింది. ఇంతకాలం ఉక్రెయిన్ సరిహద్దుల సమీపానికే పరిమితమైన దాడులు ఏకంగా రాజధాని మాస్కో సమీపం దాకా చొచ్చుకొచ్చాయి. ఒక డ్రోన్ మాస్కోకు 100 కిలోమీటర్ల దూరంలో విధ్వంసం సృష్టించింది. పలుడ్రోన్లను రష్యా పేల్చేసింది. మరోవైపు హాకింగ్ దెబ్బకు, రష్యా టివి, రేడియో ప్రసారాలు చాలా సేపు అంతరాయం కలిగింది. డ్రోన్ల కలకలంతో సెయింట్ పీటర్స్ బర్గ్ విమానాశ్రయాన్ని గంటలపాటు మూసేయాల్సి వచ్చింది. ఈ దాడులన్నీ ఉక్రెయిన్ పనేనంటూ రష్యా మండిపడింది. తమపై రష్యా పూర్తిస్థాయి యుద్ధానికి దిగిన నేపథ్యంలో ఎలాంటి దాడులకైనా పాల్పడే హక్కు తమకుందంటూ ఉక్రెయిన్ నర్మగర్భ వ్యాఖ్యలతో సరిపెట్టింది. రష్యా మిత్ర దేశమైన బెలారస్‌లో ఓ వైమానిక స్థావరంపై జరిగిన డ్రోన్ దాడుల్లో రూ.2,737 కోట్ల విలువైన రష్యా నిఘా విమానంతో పాటు మరో సైనిక రవాణా విమానం, పలు వాహనాలు దెబ్బతిన్నట్లు చెబుతున్నారు. ఇది స్థానిక ఉక్రెయిన్ మద్దతుదారుల పనేనని అనుమానిస్తున్నారు.





## ముఖేష్ అంబానీ కుటుంబానికి జెడ్ ప్లస్ భద్రత

**ముంబై, మార్చి 1:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, అతని కుటుంబసభ్యులకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ముఖేష్ అంబానీ, అతని కుటుంబం దేశంలోనే ఉన్న సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రత కల్పిస్తుందని తెలిపింది. విదేశాలకు వెళ్లినప్పుడు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రతా ఏర్పాట్లు చేయాలని కోర్టు చెప్పింది. కోర్టు ఆదేశాలతో ముఖేష్ అంబానీ కుటుంబానికి భారత్‌తో పాటు ఇతర దేశాల్లో కూడా జెడ్ ప్లస్ సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే కమాండోలు వారికి రక్షణగా నిలవనున్నారు. అయితే అత్యంత ఖరీదైన జెడ్ ప్లస్ కేటగిరీకి అయ్యే ఖర్చు ముఖేష్ అంబానీయే భరించాలని సుప్రీంకోర్టు మురారి, జసిస్టస్ అహ్సనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కాలంలో ముఖేష్ అంబానీ ఫ్యామిలీకి బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. దీంతో భద్రత దృష్ట్యా కేంద్రం అంబానీలకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించింది. అయితే వీరికి భద్రత కల్పించడంపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ హైకోర్టుల్లో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి భద్రతకు ముప్పు పొంచి ఉన్నప్పునడు, ఆయనకు కల్పించే భద్రతను ప్రాంతానికి లేదా నగరానికి పరమితం చేయకూడదని సుప్రీంకోర్టు తెలిపింది. ముఖేష్ అంబానీకి, ఆయన కుటుంబసభ్యులకు మన దేశంలోనూ, విదేశాల్లోనూ జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీని కోసం అయ్యే ఖర్చులను అంబానీలే భరించాలని స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే గుర్తుతెలియనకు వ్యక్తి ఒకరు నాగ్‌పూర్‌లోని పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసి ముంబయిలో ఉన్న ముకేష్ అంబాని, మెగాస్టార్లు అమితాబ్‌బచ్చన్; ధర్మేంద్రల బంగ్లాలను పేల్చివేస్తామని హెచ్చరిచడంతో నాగ్‌పూర్‌పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 240, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,86,611

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 240 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,611కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,504 మంది కోలుకోగా 2335మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,630కి చేరగా, 79,89,016 మంది వరకు కోలుకున్నారు. 1,48, 421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,759కి చేరింది. అందులో 67,57,849మంది కోలుకున్నారు. 71,587మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,834కి చేరింది. అందులో 40,33,245 మంది కోలుకున్నారు. 40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,887కి చేరింది. అందులో 35,56,742 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి వద్ద ఆర్టీసీ బస్సు మోటారు సైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు



మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. ఆర్టీసీ బస్సు ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వస్తుండగా, జంగారెడ్డిగూడెం నుంచి కామవరపుకోట వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చింతలపూడికి చెందిన ఆవుల వెంకన్నను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. గాయపడిన మరో వ్యక్తి చింతల కొండలరావును జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యువకుడు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహంలో ఆందోళన చేపట్టారు. దీంతో జంగారెడ్డిగూడెం రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.

జంగారెడ్డిగూడెం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ ఏలూరు నుంచి వచ్చి సీఐ బాలసురేష్‌బాబుతో కలిసి మృతుని కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదంటూ రోడ్డుపై మృతుని కుటుంబ సభ్యులు బైఠాయించారు.

ఎట్టకేలకు మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి సాయంత్రం 6.30 గంటల సమయంలో ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ లక్కవరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడని సమాచారం. కాగా, మృతుడు ఏలూరులో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలిసింది.

# శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం



## - రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంత పురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో:** కడప – అనంత పురం– కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, బందోబస్తు, శిక్షణ, ఓటర్‌స్లిప్ పంపిణీ, తదితరేర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులతో రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. కడప–అనంతపురం–కర్నూలు జిల్లాలలో పట్టభద్రుల నియోజకవర్గంలో పోటీ పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నందున బ్యాలెట్ పేపర్ సైజు విషయమై కేంద్ర ఎన్నికల సంఘం అనుమతికి పంపడం జరిగిందని, వారి నుంచి బుధవారం క ఆనీ లేదా రేపటి రోజుకు అనుమతి వస్తుందన్నారు. బ్యాలెట్ పేపర్లకు అనుగుణంగా బ్యాలెట్‌బాక్సులను కూడా సిద్ధం చేసుకోవాలని, అదనంగా కూడా ఏ ర్పాటు చేసుకోవాలని ఆర్‌ఓకు సూచించారు. ఈ సందర్భంగా న్యూస్ పేపర్‌తో ఒక డమ్మీ బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించి అవి బ్యాలెట్‌బాక్సుల్లో ఎన్ని బ్యాలెట్ పేపర్లు పడుతుందో అంచనా వేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు. బ్యాలెట్ పేపర్ల పోలింగ్‌పై కూడా పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిందిగా ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ.. ఓటర్స్ స్లిప్పులను ముద్రించి మండలాలకు కూడా పంపిణీ చేస్తున్నామని ఈ ప్రక్రియను ఈ నెల 8వ తేదిలోపు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే పోలింగ్, సహాయ పోలింగ్ అధికాఉలకు ఒక దశ శిక్షణ పూర్త చేశామని, మైక్రో అబ్జర్వర్లకు ఈ నెల9వ తారీఖున మరల పిఒలకు అసిస్టెట్ పిఒలకు పదో తారీఖున మరొక మారు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలు 117 ఉన్నాయని అందులో 45 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. కౌన్సిలింగ్ సిబ్బందికి ఈ నెల 11వ తేది శిక్షణ ఇస్తున్నామని, ఇందు కోసం కౌంటింగ్ శిక్షణలో నిష్ణాతులైన ఒక డిటి, 5 మంది తహాశీల్దార్లను నియమిచామన్నారు. విజయవాడ కలెక్టరేట్ నుంచి పాల్గొన్న కడప–అనంతపురం–కర్నూలు జిల్లాల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్ మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యంత వరకు అనంతపురంలో తాము ఉన్నామని, అక్కడి నోడల్ అధికారులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎస్పీతో బందోబస్తు ప్రణాళికపై కూడా చర్చించడం జరిగిందన్నారు. ఇక్కడ అన్ని కార్యక్రమాలు సజావుగా జరుగుతోందన్నారు. రానున్న వారంలో తాను మరొక ఎన్నికల పరిశీలకులు హరిజవహర్‌లాల్‌తో కలసి ఇతర జిల్లాలో పర్యటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవి, అసిస్టెట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, వివిధ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పిఆర్సీ విధానం వల్ల ఉపాధ్యాయుల ఉపయోగం శూన్యం

## అల్లూరి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు వై.విల్సన్‌బాబు




రాజవొమ్మంగి సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు

**రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త** ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న పిఆర్సీ వలన ఉపాధ్యాయులకు ఉపయోగం శూన్యమని అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు అన్నారు. బుధవారం సాయంత్రం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ మండల నూతన కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి. అనంతరం జరిగిన సమావేశంలో విల్సన్‌బాబు మాట్లాడుతూ ఇటీవల పాఠశాలల ప్రిన్సిపాల్ సెక్రటరీ వారు విద్యాప్రమాణాలు, సౌకర్యాలు, నెలవారీ సిలబస్‌పై తనిఖీల్లో ప్రధానంగా చూస్తున్నారని, ఈవిషయాన్ని యుటిఎఫ్ స్వాగతిస్తుందన్నారు. కాని సెప్టెంబరు వరకూ పాఠ్యపుస్తకాలు సరఫరా చేస్తూ, బోధనేతర పనులను ఉపాధ్యాయులు చేయడం వలన బోధన లక్ష్యం ఎలా పూర్తి అవుతుందన్నారు. ప్రతీ పనిని పోటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతోనే సమయం సరిపోతుందన్నారు. విద్యార్థులకు ఇచ్చిన బ్యాగ్‌లు కూడా నాణ్యత లేవన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సొర్లం రాజబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్షా 45 వేల మంది సభ్యులుతో ఉన్న అతిపెద్ద సంఘం యుటిఎఫ్ అని అన్నారు. జిల్లా కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాలతోనే విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మండల యుటిఎఫ్ అద్యక్షులుగా దాసరి పైడిమల్లు, ఉపాద్యక్షులుగా పి.వి.సుబ్బారావు, తాడే లక్ష్మీప్రసన్న, జిల్లా కౌన్సిలర్లు, మండల సెక్రటరీలు ఎన్నికలు జరిగాయి. ఈకార్యక్రమంలో దాసరి పైడిమల్లు, పివి సుబ్బారావు, కె.కృష్ణ, పొట్టబోయిన రమణ, కానెం శ్రీను, మిరియాల రమేష్‌బాబు, పొట్టబోయిన మంగరాజు, చోడి సుబ్బయ్యమ్మ, బూడి శ్రీనుబాబు, రెడ్డి లక్ష్మి, గోము అప్పారావు, కోడూరి లోవరాజు, సత్యనారాయణమ్మ, బి.వెంకటలక్ష్మి, కె.శాంతిపాప, మండలంలో అందరు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# విషజ్వరంతో విద్యార్థిని మృతి

**చేజర్ల,మార్చి 1ప్రభాతవార్త:** మండలంలోని ఆదూరుపల్లి ఉన్నతపాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ముత్యాల ఇషిత(8) విషజ్వరంతో మృతిచెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. ఆత్మకూరు మండలం వాసిలికి చెందిన ముత్యాల నారాయణ–సుజాతలకు ఇద్దరు కుమార్తెలు . అయితే నారాయణ జీవనాధారం కోసం తమ బావ గ్రామమైన చిత్తలూరుకు వచ్చి ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. ఈక్రమంలో ప్రతిరోజూ ఇద్దరు కుమార్తెలను పాఠశాలలో వదిలి ఆటో తోలేవాడు. వారం రోజుల క్రితం పాఠశాలలోని ప్రేయర్ జరుగుతున్న సమయంలో ఇషిత కళ్ళు తిరిగి పడిపోవడంతో ఉపాధ్యాయులు మాత్రలు మింగించి కుటుంబ సభ్యులకు ఫోన్‌ద్వారా సమాచారం తెలిపారు. కుటుంబ సభ్యులు వచ్చి ఇషితను స్థానికంగా ఉన్న ఓ వైద్యునివద్ద చూపించారు. 10రోజుల క్రితం జ్వరంగా ఉండడంతో రక్తపరిక్ష చేయించగా టైఫాయిడ్ వచ్చిందని అందుకు సంబంధించిన మందులను డాక్టర్ ఇచ్చారు. రెండురోజులు వాటిని వాడగా ఇషితకు మొహం వాయడంతో జాండీస్ అయి ఉండవచ్చని లివర్ పరిక్ష చేయించమని డాక్టర్ సూచించడంతో ఇషితను సోమవారం చెన్నైకి తీసుకెళ్ళారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున ఇషిత మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయిని చిలుకోటి లక్ష్మి రాజ్యం , ఉపాధ్యాయులు ఉప్పు శ్రీరాములు , చెంచి వేణుగోపాల్ లతా మహేశ్వరి, తెలగలేని విజయలలితలు ఇషిత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు . పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మెలసి ఆడుతుండడం , విద్యలో ప్రతిభ చూపుతున్న ఇషిత మృతి పట్ల తోటి విద్యార్థులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.



స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో జరిగిన 41వ వార్షికోత్సవం

# విద్యాలయాలు సరస్వతీ నిలయాలు

## - డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, మార్చి 1 ప్రభాతవార్త** కటిక చీకటిలో ఉషాకిరణాలతో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నిచ్చేది విద్యను బోధించే సరస్వతి నిలయాలు మాత్రమే అని ముఖ్య అతిథి డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల 41వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణంలో బుధవారం సాయంకాలం సంధ్యా సమయాన ఆహ్లాదభరిత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు, అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, తదితరులు మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో విద్య పాత్ర అత్యంత కీలకమైందన్నారు. విద్యలేని ప్రపంచం వెలుతురులేని చీకటి కోట లాంటిదని అభివర్ణించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల్లోని ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి వారి నుంచి నైపుణ్యాన్ని వెలికి తీసి, వారి అభిరుచి మేరకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు లేని ఒకానొక దశలో రైల్వే ఉన్నత పాఠశాలను మూసివేసేందుకు రంగం సిద్ధమైన సమయంలో ప్రిన్సిపాల్ మధుసూధనరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నాటి రైల్వే బోర్డు చైర్మన్ అశ్వినిలోహానీ, రైల్వే జిఎం వినోద్‌కుమార్‌యాదవ్, నాఇ డిఆర్ఎం విపి సింగ్‌ల దృష్టికి పాఠశాల విశిష్టతలను వివరించి రైల్వే ఉన్నత పాఠశాల మూసివేసి ప్రమాదం నుంచి రక్షించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు పాఠశాల వార్షిక నివేదికను సభకు వివరించారు. కార్యక్రమంలో రైల్వే శాఖకు సంబంధించిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే మహిళా సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులను పరిరక్షిస్తూ సమానత్వాన్ని పెంపొందించటమే లక్ష్యం

## ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ జాతీయ మీడియాకు ఎన్నికైన గద్దల రాజ, గద్దల నవనూతన్



**పామిడి, మార్చి 01 ప్రభాతవార్త** మానవ హక్కులను పరిరక్షిస్తూ సమానత్వాన్ని పెంపొందించటమే మా లక్ష్యమని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ పౌండేషన్ (ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్) జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు ఎన్నికైన రాష్ట్ర అద్యక్ష ప్రధాన కార్యదర్శులు గద్దల రాజేంద్రకుమార్ (రాజా), గద్దల నవనూతన్ పేర్కొన్నారు. ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గద్దల రాజేంద్రకుమార్ (రాజా), గద్దల నవనూతన్‌లను జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు పదోన్నతి కల్పిస్తూ ఆసంస్థ డిజిసిఓఓ ప్రవీణ్‌కుమార్, డిజీసీఈఓ విజయ్‌మోహన్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి జాన్ కాంతారావులు అందించిన నియామక ఉత్తర్వులను బుధవారం వారు మీడియా ప్రతినిధులకు విడుదల చేశారు. ఈమేరకు గద్దల రాజేంద్రకుమార్, గద్దల నవనూతన్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ దేశ వ్యాప్తింగా రాష్ట్రాలు, జిల్లాల వారిగా ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ కమిటీలను రూపొందిస్తూ ఎన్నికైన ప్రతినిధులకు గుర్తింపు కార్డులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించి మానవ హక్కులను కాపాడుతూ స్వేచ్ఛాయుత సమాజాన్ని నెలకొల్పటానికి ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ కృషి చేస్తుందన్నారు. ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర అద్యక్ష ప్రధాన కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న మమ్మల్ని జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు పదోన్నతి కల్పించటం సంతోషించదగ్గ విషయం అని మాకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని తెలిపారు. ప్రజాప్రయోజనాలే ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ లక్ష్యమని ఈనేపద్యంలో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తూ మానవతా విలువలను పెంపొందించి సమాజాభివృద్ధికి పాటుపడుతామన్నారు. మమ్మల్ని ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు పదోన్నతి కల్పించిన డిజిసిఓఓ ప్రవీణ్‌కుమార్, డిజీసీఈఓ విజయ్‌మోహన్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి జాన్ కాంతారావులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఎన్‌ఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు ఎన్నికైన గద్దల రాజ, గద్దల నవనూతన్‌లకు రాష్ట్ర ఉపాద్యక్షులు గద్దల మల్లికార్జున అభినందనలు తెలియజేస్తూ వారు జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌ను ఉన్నతంగా తీర్చిదిద్ది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో విజయదుందుభి మోగించిన ఉమ్మడి కృష్ణాజట్టు

## - విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మంత్రి ఆర్‌కె రోజా, ప్రభుత్వవిప్ ఉదయభానును



**జగ్గయ్యపేట, మార్చి 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, ఆయన సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మూడు రోజులపాటు హోరాహోరీగా కొనసాగి బుధవారం రాత్రి పొద్దుపోయాక ముగిశాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో కృష్ణా, వైజాక్ జట్లు తలపడగా కృష్ణా జట్టు విన్నర్స్ స్థానాన్ని కైవశం చేసుకుంది. ప్రథమ బహుమతి రూ.1 లక్షను కృష్ణాజట్టు, ద్వితీయ బహుమతిని వైజాక్ జట్టు రూ.75 వేలు, తృతీయ బహుమతిని విజయనగరం జట్టు రూ.50 వేలను, చతుర్థ బహుమతిని తూర్పుగోదావరి జిల్లా జట్టు రూ.25 వేలను గెలుచుకున్నారు. ఉదయభాను దివంగత సోదరుడు సామినేని వెంకట మల్లిఖార్జునప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో నిర్వహించిన ఈపోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 13 మహిళా కబడ్డీజట్లు పాల్గొన్నాయి. బుధవారం సాయంత్రం మంత్రి రోజా సమక్షంలో ఫైనల్స్ పోరు జరిగింది. తొలుత క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ మంత్రి రోజా, విమలాభాను, జెడ్‌పి చైర్‌పర్సన్ కొద్దిసేపు ఫైనల్స్‌కు వచ్చిన జట్లతో కబడ్డీ ఆడి అలరించారు. మహిళలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, మహిళలకు రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించటం గొప్ప విషయమని ప్రభుత్వవిప్ ఉదయభాను, ఆయన సోదరుడు సామినేని రవిచంద్‌లను మంత్రి అభినందించారు. కాగా ఈసందర్భంగా తోపుడు రిక్షా కార్మికుల పోటీలు నిర్వహించి విజేతలకు యువనేత వెంకటకృష్ణప్రసాదు బహుమతి ప్రధానంచేసి ప్రభుత్వ వైద్యశాలలోని బాలింతలు, రోగులకు పండు, రొట్టెలు, పాలు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను–విమల దంపతులు, వారి కుమార్డు నియోజకవర్గ యువజన నేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెడ్‌పి చైర్‌పర్సన్, మున్సిపల్ వైస్–చైర్మన్స్ తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా ఫిరోజ్, యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి నాగబ్రహ్మం, పలువురు వైసిపి మహిళా కౌన్సిలర్లు, కోచ్ గంటా వెంకటేశ్వర్లు, పిడి మన్నె స్వామి, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఆకుల బాజి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, కొలగాని రాము, కఠారి ఆర్యా, ఏ భవానీప్రసాదు, చారుగుండ్ల కొండ, వేల్పుల పద్మకుమారి రవికుమార్, వైస్‌చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి, పట్టణ ఎస్‌ఐ బి వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.




వీఐటీ వైబ్రన్స్ 23 పోటీల నమూనాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# విఐటిలో నేటి నుంచి జాతీయస్థాయి సాంస్కృతిక క్రీడోత్సవాలు


**చెన్నై, మార్చి 1 ప్రభాతవార్త :** వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) క్యాంపస్‌లో ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు జాతీయస్థాయి సాంస్కృతిక, క్రీడోత్స వాలు' వైబ్రన్స్ 23' పేరిట జరుగనున్నాయి. తమిళనాడు నుంచి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, కేరళ, పశ్చిమబెంగాల్‌తో పాటు పలు రాష్ట్రాలకు చెందిన కళాశాల, విశ్వవిదా ్యలయాల విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా చెన్నైలో బుధవారం జరిగిన సమావేశంలో వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వీఎస్ కాంచనా భాస్కరన్, అడిషనల్ రిజిస్ట్రార్ డాక్టర్ పీకే మనోహరన్ తదితరుల పాల్గొని' వైబ్రన్స్ 23' వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శేఖర్ విశ్వనాథన్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికి తీసే దిశగా' వైబ్రన్స్ 23' పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అన్నా యూనివర్శిటీ, తిరుపతి ఐఐటీ, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం సహా దేశం నలుమూలల నుంచి నుంచి 15 వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. 150 రకాల సాంస్కృతిక పోటీలు, క్రికెట్, హాకీ లాంటి 40కి పైగా క్రీడలు కూడా ఉన్నాయన్నారు. మొత్తం రూ.10 లక్షల బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. తొలిరోజు వీఐటీ వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ అధ్యక్షతన జరిగే ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా భారత్ క్రికెటర్ శివమ్ దూబే పాల్గొంటారని, గాయకుడు బెన్నిదయాల్ పాల్గొంటారని, అలాగే రెండో రోజు ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ సంగీత విభావరి ఉంటుందన్నారు.

# భార్యను 11 ఏళ్ల బంధించిన న్యాయవాది

**విజయనగరం ( ప్రభాత వార్త) :** పవిత్రమైన న్యాయవాది వృత్తిలో ఉన్న ఓ న్యాయవాది ఆ వృత్తికే కళంకం తెచ్చాడు. తన తల్లి, సోదరుడు మాటలు విని ఏకంగా 11 సంవత్సరాల పాటు తాళి కట్టిన భార్యను ఇంట్లో బంధించి బయట ప్రపంచానికి దూరం చేశాడు. చీకటి గదిలో బక్క చిక్కిన శరీరంతో 11 ఏళ్ల పాటు కఠినాతి కఠినమైన జీవితాన్ని ఆమె అనుభవించింది. తన న్యాయవాద వత్తిని అడ్డం పెట్టుకొని బయట ప్రపంచానికి, తల్లిదండ్రులకు దూరం చేసిన ప్రబుద్ధుడు గోదావరి మధుసూదన్. వన్‌టౌన్ సిఐ బి. వెంకట్రావు తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన సాయి సుప్రియను విజయనగరంలోని కంటోన్మెంట్ బాలాజీ మార్కెట్ సమీపంలో ఉంటున్న గోదావరి మధుసూదన్ 2008లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం కలిగిన అనంతరం న్యాయవాది మధుసూదన్ తన తల్లి గోదావరి ఉమామహేశ్వరితో పాటు తన తమ్ముడు మాటలు విని కట్టుకున్న భార్యను వేధించాడు. బయట ప్రపంచానికి దూరం చేస్తూ చీకటి గదిలో 11 సంవత్సరాలు పాటు బంధించాడు. బాధితురాలు కుటుంబ సభ్యులు ఎన్ని మార్లు అడిగినప్పటికీ న్యాయవాది తన వృత్తిని అడ్డం పెట్టుకొని బాధితురాలు కుటుంబ సభ్యులను బెదిరించేవాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో తమ కుమార్తె ఏమైందో తెలియక వారు నరకయాతన అనుభవించారు. సహనం కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులు ఇటీవల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఒకటవ పట్టణ పోలీసులు గతనెల 28 మధుసూదన్ ఇంటికి వెళ్లి పరిశీలించారు. తమ ఇంటిని తనిఖీ చేసే అధికారం మీకు లేదని, తనిఖీ చేసేందుకు కోర్టు ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అంటూ మధుసూదన్ పోలీసులను ప్రశ్నించడంతో పోలీసులు, బాధితురాలి తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి సెర్చ్ వారెంట్ తీసుకువచ్చారు. దీంతో బుధవారం పోలీసులు న్యాయవాది మధుసూదన్ ఇంటిని తనిఖీ చేయగా సాయి ప్రియ బక్క చిక్కిన శరీరంతో చీకటి గదిలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ ఓ మూలన కనిపించింది.

# రాష్ట్రాన్ని ప్రజా ప్రతినిధులు పాలిస్తున్నారా? పోలీసులా?

## ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఫిర్యాదు అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు.

**జగ్గయ్యపేట, మార్చి 1, ప్రభాతవార్త :** చట్టాన్ని అమలుపర్చాల్సిన, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు బదులు పోలీసులే పరిపాలన చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పోలీసులు తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బుధవారం పార్టీ నాయకులు –ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఫిర్యాదు అందజేశారు. జగ్గయ్యపేట పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసం నుండి ర్యాలీగా బయలుదేరి నిరసన వ్యక్తంచేస్తూ ఆనందసాయి మందిరం వద్దగల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలుకావటం లేదని, రాజారెడ్డి రాజ్యాంగమే నడుస్తుందనటానికి జగ్గయ్యపేట మున్సిపాల్టీలో జరిగిన సంఘటనే నిదర్శనమని అన్నారు. పోలీసులు కౌన్సిల్ హాలులోకి ప్రవేశించి కౌన్సిలర్లను అరెస్ట్‌చేసే, బయటకు నెట్టివేసే రైట్స్ లేవని అన్నారు. మార్షల్‌సతో కౌన్సిలర్లను బయటకు తీసుకురావాలేతప్ప చైర్మన్ లిఃతపూర్వకంగా కాకుండా ఫోన్‌లో సమాచారం ఇచ్చారని కౌన్సిల్ హాలులోకి పోలీసులు ప్రవేశించటం, ఎస్‌ఐ దౌర్జన్యంగా కౌన్సిలర్లను బలప్రయోగంతో బయటకు నెట్టివేసి జీపు ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించటం బాధాకరమన్నారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తానంటూ గొప్పలు చెప్పుకునే సిఎం ప్రజాప్రతినిధులకే గౌరవం ఇవ్వలేని పరిపాలన చేస్తుండటం సిగ్గుచేటన్నారు. తమపౌ దౌర్జన్యానికి పాల్పడిన, దాడికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. టిడిపి కౌన్సిలర్లు, నాయకులు శ్రీరాం ధనుంజయ (చినబాబు), ఆచంట సునీత, నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, షేక్ సత్తార్, ఖాసిం, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాదు, కళ్యాణం సోదరులు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, కంచేటి గీతారాణి, గొట్టె నాగరాజు, సామినేని మనోహర్, వేదులాపురి సైదా, కర్ల జోజి, గల్లా వైకుంఠేశ్వరరావు, అన్వర్, ఆవుల రామారావు, అట్లూరి వెంకటేశ్వరరావు, బాలాజీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 6వరకు శతచండీ సహిత మహారుద్ర యాగం

**ఇంద్రకీలాద్రి, మార్చి 1, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఘాట్‌రోడ్డు వైపున కొండపై కొలువైయున్న లక్ష్మీగణపతి ఆలయం గోశాల మధ్య భాగములో లోక కళ్యాణార్థం శతచండీ మహారుద్ర హోమం నిర్వహించుటకు హోమశాల ఏర్పాటు చేయడమైనది. గురువారం ఉదయం 10 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై సోమవారం (6) వరకు పాంచాహ్నిక దీక్షా పూర్వకముగా ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు హోమం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడమైనది. ఆలయ ఇంజనీరింగ్ విభాగముతో పాటు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఏర్పాట్లను పరిశీలించారు. ఆ క్రమంలోనే కొండపైన పొంగలి షెడ్డు, భక్తుల సౌకర్యాల పరిశీలన అనంతరం పౌర్ణమి సందర్భంగా నిర్వహించు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమ ఏర్పాట్లు ఆలయ వైదిక కమిటీతో సమీక్షించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీకృష్ణ, బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, చింతా సింహాచలం, స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది ఎక్ అఫిషియో మెంబర్ ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, ఏఈవో ఎన్ రమేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యకేసులో మైనర్లే నిందితులు

## సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కేసు ఛేదింపు

**గుంటూరు,ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు నగరంలోని అరండల్‌పేట 10వ లైన్ రెండో అడ్డరోడ్డు,అమరావతి రోడ్డులోని ది ద్విచక్రవాహన షోరూమ్ బయట జరిగిన జంట హత్యలు నగరవాసులను భయభ్రాంతులకు గురిచేసిన విషయం విధితమే..సంఘటన జరిగిన 12గంటల వ్యవధిలోని పోలీసు యంత్రాంగం హత్యలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకుంది.ఈ సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ విలేకరుల సమావేశంలో ఆయా వివరాలను వెల్లడించారు.సంచలనం సృష్టించిన సెక్యూరిటీ సిబ్బంది జంట హత్యల కేసుని పోలీసులు గంటల వ్యవధిలోనే చేధించారు.హత్యలతోపాటు పలు దుకాణాలను ధ్వంసం చేసి పోలీసులకు సవాల్ విసరడంతో ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ కేసుల్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేక బలగాలను రంగంలోనికి దింపారు.ఈ క్రమంలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను గుర్తించారు.హత్య,దోపిడీ కేసుల్లో పాల్గొంది ఇద్దరు మైనర్లేనని,వారిపై గతంలో షట్టర్లు పగలకొట్టిన కేసులున్నట్లు తెలిపారు.ఈ క్రమంలోనే వారు దొంగతనాలకు వెళ్ళి సెక్యూరిటీ సిబ్బందిని చంపేసినట్లు చెప్పారు.నిందితులను అదుపులోనికి తీసుకొని హత్యకు ఉపయోగించిన గడ్డపలుగుతో పాటు హెల్మెట్,చోరీ చేసిన సెల్‌ఫోన్లు,ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు.కేవలం దొంగతనాలకు అలవాటు పడి దొంగతనం చేసి డబ్బులు దోచుకోవాలనే ఆలోచనతో తప్ప హత్యలు చేయాలనే ఉద్దేశ్యంతో పనిచేయలేదని గతంలో వీరు చిన్న చిన్న బడ్డీషాపులు మెడికల్ షాపులు దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖలోని అన్ని విభాగాలను సమన్వయపరచుకొని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సంఘటన జరిగిన 12గంటల్లోనే ముద్దాయిని అరెస్టు చేయడం సంచలనాత్మక సంఘటనగా ఎస్పీ తెలిపారు.ఈ సంఘటనలో నిందితులు ఉపయోగించిన ఇనుపరాడ్డు,లాప్‌టాప్,ఆక్టివా హోండా బైక్,నగదు,నిందితుని దుస్తులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు.అతి తక్కువ సమయంలోనే కేసు చేధించిన పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సంఘటన దృష్ట్యా గుంటూరు నగరంలో రాత్రి వేళల్లో గస్తీ పకడ్బందీగా ఏర్పాటుచేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజల్లో ఉన్న భయాన్ని పోగోట్టేందుకు సమాజంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.



కేసు ఛేదింపులో సామర్థ్యం చూపిన పోలీస్ అధికారులకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న జిల్లా ఎస్పీ

## ప్రతిపక్షాలు సభలు పెట్టొద్దు అంటే ఎలా?

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలు సభలు పెట్టవద్దు అంటే ఎలా అంటూ ప్రశ్నించారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్లు సాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ భూపాలపల్లిలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్రపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిఎం కెసిఆర్ దగ్గర మెప్పుపొందడానికి గండ్ర వెంకటరమణారెడ్డి దాడి చేయించాడన్నారు. బిఆర్ ఎస్ ఇతర రాష్ట్రాల్లో మీటింగ్‌లు పెడితే ఇలాగే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేస్తే కెసిఆర్ ఒప్పుకుంటాడా అంటూ ప్రశ్నించారు. రాళ్ల రువ్వడం, టామాటాలు వేయడం సరైన పద్దతి కాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తిరగబడటం మొదలైతే బిఆర్ఎస్ తట్టుకోలేదన్నారు.

## విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ అండగా ఉంటుంది

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి

**హైదరాబాద్ మార్చి 1 ప్రభాతవార్త:** విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ అండగా ఉంటుందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫీజుల కోసం తల్లిదండ్రులను,ర్యాంకుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడు తున్నారన్నారు. తక్షణమే ఆ కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా అంతకు ముందు విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యపై ఇంటర్ బోర్డును ముట్టడించేందుకు యూత్ కాంగ్రెస్ నేతలు నప్రయ త్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులకు, యూత్ కాంగ్రెస్ నేతలకు మధ్యవాగ్వాదం చేసుకుంటుంది. సదరు విద్యాసంస్థల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఇంటర్ బోర్డు ఎం దుకు పట్టించుకోలేదన్నారు. నేటి నుంచి ఆ కళాశాల ముందు నిరసనలు చేపడతామన్నారు.

## టీచర్లకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుంది

### టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి హార్షవర్ధన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** టీచర్లకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నందుకు కాంగ్రెస్ నాకు మద్దతు ఇచ్చిందన్నారు. సిపిఎస్ రద్దుకు కాంగ్రెస్ హామి ఇచ్చిందన్నారు. ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు సిపిఎస్ రద్దు చేశారన్నారు.ఉద్యోగులు మేలుచేసేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థిగా నాకు ఉద్యోగులు అండగా ఉండాలన్నారు.

## రేవంత్‌రెడ్డి సభపై దాడిని ఖండించిన సిఎల్‌పి నేత భట్టి, కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భూపాలపల్లిలో మంగళవారం నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్నర్ మీటంగ్ సభపై బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్పడిన దాడిని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, టిపిసిసిసీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవితో పాటు సీనియర్ నేతలు ఖండించారు. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడి అప్రజాస్వామికం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిరాజకీయపార్టీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేందుకు భారత రాజ్యాంగం హక్కుఇచ్చిందన్నారు. భౌతిక దాడులకు పాల్పడేసంస్కృతి ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. దాడులకు పాల్పడిన వారిని చట్టంపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ఎవరికి అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గ్రహించాలన్నారు.

## వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చడం నీచమైన చర్య

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చడం అత్యంత నీచమైన చర్య అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మహబుబాబాద్ జిల్లా అవుతాపురం గ్రామంలో వైఎస్సార్ విగ్రహం కూల్చివేత అర్ధరాత్రి బిఆర్ఎస్ గుండాలు చేసిన పని ఇది అన్నారు. దయలేని దయాకర్‌రావు దగ్గరుండి చేయించిన ఘాతుకం అన్నారు. స్వయంగా మహిళలు చలిమంటలు వేసుకుని కట్టించిన విగ్రహంపై మొదటి నుంచి మంత్రికి కన్ను ఉందన్నారు. ఆరోజు విగ్రహ ఏర్పాటును అడ్డగించేందుకు శతకోటి ప్రయత్నాలు చేశారన్నారు. ఎన్నిక అడ్డంకులు సృష్టించిన విగ్రహం నిలిచే సరికి మంత్రికి నిద్రపట్టలేదన్నారు. ప్రజల గుండెల్లో గుడికట్టుకున్న వైఎస్సార్ అభిమానాన్ని తట్టుకోలేకపోయారన్నారు.నువ్వుమంత్రివే అయితే నీ పేరులో దయ ఉంటే వెంటనే వైఎస్సార్ విగ్రహాన్ని పెట్టించి నీ నిజాయితీ నిరూపించుకోఅన్నారు. ఒక్క విగ్రహాన్ని పడగొడితే పాలకుర్తిలో వెయ్యి విగ్రహాలు పెడతామని సవాల్ విసిరారు.

## వైఎస్సార్ విగ్రహాలు చూస్తే బిఆర్ఎస్ నాయకులకు వణుకు

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్‌రావు

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా అవుతాపురం గ్రామంలో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని ముసుగులో ఉన్న బిఆర్ఎస్ గుండాలు ధ్వంసం చేశారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు గట్టు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టు రాంచందర్‌రావు మాట్లాడుతూ వైఎస్సార్ విగ్రహం అంటేనే బిఆర్ఎస్ నాయకులకు వణుకుపుడుతుందన్నారు. ఇది పిరికిపంద చర్య అన్నారు. దమ్ముంటే బిఆర్ఎస్ నాయకులు విగ్రహాలను ధ్వంసం చేయడమే తమ పాలసీ అని చెప్పాలన్నారు. దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పేరుతో తిరుగుదామంటున్న మిమ్మల్ని కూడా ఇలాగే చేస్తే మీరు ఏంచేస్తారు? ఢిల్లీలో మీ ఫ్లెక్సీలు చింపేసినా సిగ్గురాలేదా? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఖజానాకు రూ.98 వేల కోట్ల ఆదాయం

### భారీగా పెరిగిన పన్ను, పన్నేతర రెవెన్యూ

### బడ్జెట్‌లో 1,16,655 కోట్ల అంచనా

### ఆర్థిక సంవత్సరాంతానికి మించనున్న అంచనాలు

### నెలలో పెట్రోలు, డీజిల్‌పై వ్యాట్ ద్వారా రూ.1,402

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్ను, పన్నేతరల ద్వారా గత గత నెలాఖరు నాటికే 98,141 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. 2022-23 వార్షిక బడ్జెట్‌లో 1,16,655 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరతాయని అంచనా వేయగా ఇప్పటికే 84 శాతం మేర వృద్ధి రేటు నమోదైంది. ఆర్థిక శాఖ అధికవర్గాల సమాచారం మేరకు తెలంగాణ సర్కార్‌కు పెట్రోలు, డీజిలుపై వ్యాట్ ద్వారా ఒక్క నెలలోనే 1,402 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 మార్చి 31తో ముగియడానికి ఇంకా సమయం ఉండగానే రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్నుల రాబడులు జనవరి నెల చివరి నాటికి 12 శాతం వృద్ధితో 10 వేల కోట్ల రూపాయలకు పైగా పెరిగాయి. ఇక పన్నేతర ఆదాయాలను పరిగణనలోకి తీసుకుంటే గత నెలాఖరు నాటికి ప్రభుత్వం మొత్తం ఆదాయం 98,141 కోట్ల రూపాయలకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 83,223 కోట్ల రూపాయల మొత్తం ఆదాయాలతో పోలిస్తే ఇది 18 శాతం మేర గణనీయమైన పెరుగుదల కావడం విశేషం. 2021-22లో ఇదే కాలంలో నమోదైన 53,655 కోట్ల రూపాయల నుండి 2022-23 సంవత్సరం జనవరి చివరి నాటికి వాణిజ్య పన్నుల ద్వారా 58,966 కోట్ల రూపాయలకు పెరిగింది. అదేవిధంగా మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకం రూపంలో వచ్చిన ఆదాయం 14,596 కోట్ల రూపాయల నుండి 14,747 కోట్ల రూపాయలకు పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యంపై వ్యాట్, ఎక్సైజ్ సుంకం ద్వారా 31,077 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేసిన ప్రభుత్వం జనవరి చివరి నాటికి 26,501 కోట్ల రూపాయలను సంపాదించింది. ఇందులో మద్యంపై వ్యాట్ ద్వారా 11,905 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ సుంకం ద్వారా 14,596 కోట్ల రూపాయలు వచ్చాయి. కాగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పెరిగిన ఆస్తి లావాదేవీల కారణంగా పన్నేతర విభాగంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా ఆదాయం 9,626 కోట్ల రూపాయల నుండి 11,829 కోట్ల రూపాయలకు పెరిగింది. భూముల విక్రయాల ద్వారా 15,500 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం వస్తుందని అంచనా వేయగా, ఇందులో జనవరి చివరి నాటికి 7 వేల కోట్ల రూపాయలు వచ్చాయి. అయితే హెచ్ఎండిఎ, టిఎస్ఐఐసి మార్చి నెలాఖరు లోపు మరికొన్ని భూముల వేలాన్ని వేస్తుండటంతో లక్ష్యాన్ని మించిన ఆదాయం వస్తుందని లెక్కవేస్తున్నారు. ఇక వాహనాలపై పన్నులు, రవాణా అనుమ తులు, ఇసుక విక్రయాలు, మైనింగ్ ఫీజుల కారణంగా రవాణా, మైనింగ్ శాఖల ద్వారా ఆదాయం గణనీయంగా పెరిగాయి.

రవాణాశాఖ ద్వారా 3,233 కోట్ల రూపా యల నుండి 5,304 కోట్ల రూపాయలకు, మైనింగ్ శాఖ ద్వారా 1,962 కోట్ల రూపాయల నుండి 7,008 కోట్ల రూపాయలకు ఆదాయం పెరిగింది.

## ప్రొస్టేట్‌కు ఆపరేషన్ లేకుండా చికిత్స: కేర్ హాస్పిటల్ యూరాలజీ హెడ్ వంశీకృష్ణ



**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రొస్టేట్ సమస్యతో బాధపడుతున్న పురుషులకు ఆపరేషన్ అవసరం లేకుండా అధునాత చికిత్స యూరోలిఫ్ట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ పి వంశీకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా తమ హాస్పిటల్‌లో సాధారణంగా ప్రొస్టాటిక్ ఎన్లార్జ్‌మెంట్ అయిన బిపిహెచ్‌కు నాన్ సర్జికల్ ప్రక్రియ ద్వారా చికిత్సను అందిస్తున్నామన్నారు. యూరోలిఫ్ట్ లోకల్ ఎనస్థీషియా కింద నిర్వహించబడే ఒక డే కేర్ ప్రక్రియ ఇదని తెలిపారు. దీని కోసం హాస్పిటల్‌లో ఉండనక్కర లేదని చెప్పారు. ఈ విధానం చాలా సరళమైన, ముక్కుసూటి ప్రక్రియ అని వెల్లడించారు. ఈ నాన్ సర్జికల్ ఎండోస్కోపిక్ విధానంలో మూత్ర విసర్జన మార్గంలోకి ఒకసున్నితమైన స్కోప్ పంబడుతుందని, అడ్డుపడుతున్న ప్రొస్టేటిక్ టిష్యూ దాని గోడలకు అంటించబడుతుందన్నారు. తద్వారా మూత్ర విసర్జన మార్గం స్వేచ్ఛగా మారుతుందని చెప్పారు.

ఈ ప్రక్రియకు 10 నుండి 15 నిముషాల సమయం పడుతుందని, రోగి అదే రోజు మూత్ర పైపు లేకుండా ఇంటికి వెళ్లిపోవచ్చు న్నారు. లైంగిక పనితీరును నిలుపుకోవాలనుకునే, జీవిత కాలం మందులు తీసుకోని పురుషుల్లో ఇది ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని స్పష్టం చేశారు. హాస్పిటల్ ఆపరేటింగ్ అధికారి నీలేష్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎఫ్ఏ వారి అనుమతితో గోల్డ్ స్టాండర్డ్ ట్రీట్మెంట్ ఆప్షన్ లభించిందన్నారు.

## దళిత కౌన్సిలర్‌పై ఎస్ఐ దాడి

### అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించిన కౌన్సిలర్ చక్రపాణి

### ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఎసిపి ఉదయరెడ్డికి కౌన్సిలర్ ఫిర్యాదు

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** దళిత కౌన్సిలర్‌ని దాడి చేసి అవమానపరిచారని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనతో ఉద్రిక్తంగా మారిన సంఘటన మంగళవారం రాత్రి భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో చోటుచేసుకుంది. కౌన్సిలర్ పెద్దల చక్రపాణి తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి దళిత శక్తి ప్రోగ్రాంలో భాగంగా విశారదన్ పాదయాత్ర రానున్న క్రమంలో దానికి సంబంధించిన కార్యకర్తలు కౌన్సిలర్ పెద్దల చక్రపాణిని సంప్రదించి పట్టణ కేంద్రంలో దిమ్మె నిర్మాణం చేసుకుంటామని అడిగారని, దానికి సంబంధించి స్థానిక మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డిని అడిగి ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ వద్ద ఏర్పాటు చేసుకోమని వారికి కౌన్సిలర్ చెప్పారని, దళిత శక్తి కార్యకర్తలు దిమ్మె నిర్మాణం చేసుకుంటున్న క్రమంలో మంగళవారం రాత్రి ఎస్సై సైదిరెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకుని దిమ్మ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని వెంటనే తొలగించాలని చెప్పి మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. ఎస్ఐ తన సిబ్బందిని పిలిపించి కౌన్సిలర్‌లు అని కూడా చూడకుండా తీవ్ర దుర్భాషలాడుతూ వెంటనే ఇతన్ని అరెస్ట్ చేయాలని గల్లా పట్టుకుని జీప్ ఎక్కించే క్రమంలో కౌన్సిలర్ చక్రపాణి చొక్కా పూర్తిగా చినిగిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని దళిత కౌన్సిలరును ఇంత అవమానం పరిచిన ఎస్ఐ సైదిరెడ్డి అహంకారానికి నిదర్శనమని వెంటనే స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన దీక్ష చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న చౌటుప్పల్ ఏసీపీ ఉదయరెడ్డి రూరల్ సిఐ మహేష్ పోచంపల్లికి చేరుకుని పరిస్థితులపై ఆరా తీశారు. ఎసీపీ ఉదయ రెడ్డి స్థానిక దళిత సంఘాల నాయకులతో మాట్లాడుతూ.. గత మూడు రోజుల క్రితమే సుమారు 5 విగ్రహాల కమిటీల నాయకులు పోలీస్ స్టేషన్‌లోకి పిలిపించి 60 మందిని బైండోవర్ చేస్తామని, వారికి తెలిపాం కాని పోచంపల్లిలో ఎలాంటి విగ్రహాలు కానీ దిమ్మలు కాని ఏర్పాటు చేయడానికి అనుమతులు లేవని ముందస్తుగానే తెలిపామని వారు తెలిపారు. జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేపడతామని దళిత సంఘాల నాయకులకు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.



## 9 నుంచి ఎఫ్ఏ 4పరీక్షలు

**గుంటూరు విద్య, మార్చి 01,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉత్వర్వుల ప్రకారం ఈనెల 9నుండి ఎఫ్ఏ 4 పరీక్షను జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ తెలిపారు.ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులకు ఈనెల 9,10,11తేదీల్లో ప్రతిరోజు రెండు విడతలగా ఉదయం మరియు మధ్యాహ్నం పరీక్షలు నిర్వహించాలని, 6నుంచి 9వరకు తరగతులకు గాను ఈనెల 9వ తేది నుండి 15వ తేది వరకు ఎఫ్ఏ4 పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు వివిధ సబ్జెక్టుల వారీగా 9వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించనున్నట్లు గుంటూరు జిల్లా డీఈవో తెలియజేశారు.ఈ పరీక్షలను జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో తప్పక నిర్వహించాలని తెలియజేశారు.

## కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన దక్షిణాసియా జాతీయ భద్రతా డైరక్టరేట్ ఎస్ఓసి ప్రాంతీయ కో ఆర్డినేటర్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దక్షిణాసియా జాతీయ భద్రతా డైరక్టరేట్, ఎస్ఓసి ప్రాంతీయ కో ఆర్డినేటర్ రిచర్డ్ పగ్, హైదరాబాద్ లోని బ్రిటీష్ హై కమిషన్‌లో తెలుగు రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక సలహాదారు నళినీ రఘురా మన్‌లు బుధవారం కమాండ్ కంట్రోల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వీరు పలు అంశాలపై చర్చించారు. ఇదే సమయంలో కమాండ్ కంట్రోల్ నిర్మాణం, దీని అవశ్యకత, దీనివల్ల ఒనగూరిన ప్రయోజనాలు, భద్రతా పరమైన అంశా లలో సాధించిన విజయాల గురించి ఆనంద్ వారికి వివరిం చారు. కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన రిచర్డ్ పగ్, నళిని రఘురా మన్‌లకు కొత్వాల్ మెమొంటోలను అందించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## లిక్కర్ స్కాం...బుచ్చిబాబు బెయిల్ పిటిషన్‌పై నేడు వెలువడనున్న తీర్పు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడుగా వున్న హైదరాబాద్ వాసి గోరంట్ల బుచ్చిబాబు బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవె న్యూ కోర్టు నేడు తీర్పు వెలువరించనుంది. ఈ కేసులో నిందితులుగా వున్న ఐదుగురికి కోర్టు మంగళవారం బెయిలు ఇచ్చిన సంగతి తెలిసిందే. బుచ్చిబాబు బెయిలు పిటిషన్‌కు సంబంధించిన పిటిషన్‌పై బుధవారం నాడు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఇటీవలే బుచ్చిబాబు రిమాండును రెండు వారాలు పొడిగించడం తెలిసిందే. ఇదే సమయంలో బుచ్చిబాబు తరపున బెయిల్ పిటిషన్ దాఖలు కాగా దీనిపై విచారించిన న్యాయస్థానం గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు దీనిపై తీర్పు వెలువరించనున్నట్లు తెలిపింది.

## వాతావరణ రిస్కులను ఏకీకృతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం

### రిజర్వ్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్‌నాయర్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ఆర్థిక స్థిరత్వ పర్యవేక్షణలో వాతావరణ సంబంధిత రిస్కులను ఏకీకృతం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ (నియంత్రణ విభాగం) సునీల్ నాయర్ స్పష్టం చేశారు. వాతావరణ మార్పు రిస్క్ మేనేజ్‌మెంట్, ఇండియన్ అండ్ గ్లోబల్ పర్‌స్పెక్టివ్స్ అనే అంశంపై హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పు రిస్క్ మేనేజ్‌మెంట్‌పై రెగ్యులేటర్ దృక్పథం అవసరమన్నారు. రిజర్వ్ బ్యాంక్ 2021 ఏప్రిల్ నెలలో నెట్‌వర్క్ ఫర్ గ్రీనింగ్ ది ఫైనాన్షియల్ సిస్టమ్ (ఎన్‌జిఎఫ్ఎస్)లో చేరిందని తెలిపారు. స్వచ్ఛంద ప్రాతిపదికన, ఉత్తమ అభ్యాసాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

అంతేకాకుండా పర్యావరణ మరియు వాతావరణ రిస్క్ మేనేజ్‌మెంట్ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఎస్‌బిఐ డైరక్టర్ అశ్వినీకుమార్ తివారి మాట్లాడుతూ క్లైమేట్ ఫైనాన్స్, క్లైమేట్ రిస్కుకు తగిన విధంగా సమర్థవంతమైన నియంత్రణ అవసరమని చెప్పారు. అంతర్గత శిక్షణ, సెమినార్లు, చర్చలు తదితర వాటి ద్వారా పరివర్తన ప్రమాదాన్ని, సామర్థ్యాన్ని పెంపొందిం చడంలో బ్యాంకులు తమ ఉద్యోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకులు, కన్సల్టెంట్‌లు, వాతావరణ రిస్క్ నిపుణులు తదితరులు హాజరయ్యారు.

# బంజరుపల్లిలో బరితెగించిన కులపెద్దలు

### అక్రమ సంబంధం ఆరోపణలతో ఆటవిక చర్య

### ఎర్రగా కాల్చిన గడ్డపారను పట్టుకోవాలని హుకుం

### తప్పు చేయలేదని గడ్డపారను పట్టుకున్న యువకుడు

### ములుగు పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడి భార్య

**ములుగు, మార్చి 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న బంజరుపల్లిలో ఓ కులానికి చెందిన కులపెద్దలు అమానుషంగా ప్రవర్తించి ఆటవిక చర్యకు పూనుకున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బంజరుపల్లి (ప్రస్తుతం గ్రామపంచాయతీ) గ్రామానికి చెందిన జగన్నాథం గంగాధర్ అనే వ్యక్తి అదే గ్రామా నికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని గ్రామపెద్దల సమక్షంలో పం చాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీ గత మూడు నెలలు గా సాగుతుండగా పరిష్కారానికి రాలేదు. సదరు వ్యక్తి తాను తప్పు చేయలేదని ఎంత మొతుకున్న గ్రామానికి చెందిన కులపెద్దలు వినలేదు. నీవు తప్పు చేయ కుంటే కులం కట్టుబాటు ప్రకారం మేము పెట్టిన పరీక్షకు సిద్ధమై నీ నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవాలని తీర్పు చెప్పారు. అలాగే కొంత డబ్బును కూడా చెల్లించాలని హుకుం జారీ చేశారు. విధిలేని పరిస్థితిలో ఏం చేసేది లేక అందుకు తాను సిద్ధమేనని చెప్పడంతో కులపెద్దలు బుధవారం ఉదయాన్నే లక్నవరం సరస్సు వద్దకెళ్లి పిడకలతో మంట ఏర్పాటు చేసి అందులో గడ్డపార ఉంచి ఎర్రగా కాల్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి స్నానం చేసి వచ్చి దాని చుట్టు తిరుగుతూ నేను ఏ తప్పు చేయలేదని అంటూ నిప్పులలో ఎర్రగా కాలుతున్న గడ్డపారను చేతులతో పట్టుకుని నిప్పుల నుండి బయటకు తీశాడు. ఆ తరువాత తిరిగి అదే చెరువులోకి వెళ్లి తిరిగి మరో స్నానం చేసి వచ్చాడు. నిర్ధోషిత్వాన్ని నిరూపించుకున్నప్పటికీ సదరు వ్యక్తిని రూ. 11 లక్షలు నగదును కుల కట్టుబాట్ల ప్రకారం చెల్లించాలని కులపెద్దలు తీర్పునిచ్చి వసూలు చేశారు. కులపెద్దల వేధింపులు భరించలేక జగన్నాథం గంగాధర్ భార్య ములుగు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే జగన్నాథం గంగాధరే త్రాగొచ్చి తనపై తప్పుడు ఆరోపణలు చేశారు. తాను గడ్డపార దుస్సుతానని పెద్దమనుషులపై ఒత్తిడి తెచ్చాడని, దీనితో కుల కట్టుబాట్ల ప్రకారం ఆన్‌లైన 950 పిడకలను తెప్పించి ఈ గత నెల 25న లక్నవరం చెరువు సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కొంత మంది చెబుతున్నారు.



# బిసిబిల్లు సాధనకు అన్ని రాష్ట్రాల సిఎంలను కలుస్తాం

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికలల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని అందుకు సహకరించాలని డిమాండ్ చేస్తూ దేశంలోని అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పర్యటించి అన్నిరాష్ట్రాల సిఎంలను కలవడంతోపాటు ఆయా రాష్ట్రాల్లోని పార్టీల అధ్యక్షులను కలిసి కేంద్రంపై వత్తిడి పెంచుతామన్నారు.దేశవ్యాప్తంగా బిసిలకు 56శాతం ఉన్నప్పటికీ ఓట్లేసే యంత్రాలుగానే ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. ప్రపంచంలో ఏదేశం లోనూ మెజార్టీ ప్రజలను అణిచివేయడం లేదని కేవలం భారతదేశంలోనే రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం,సామాజిక న్యాయం అమలు కావడం లేదన్నారు.అందుకే బిసిలకు విద్యా,ఉద్యోగ ఉపాధి,ఆర్థిక, రాజకీయ రంగాల్లో జనాభా ప్రకారం వాటా ఇచ్చే విధంగా బిసిబిల్లును పెట్టాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా బిసిసంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శిగా జి.వెంకట కిషన్‌ను నియమిస్తూ నియామక పత్రంఅందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు భూపేష్‌సాగర్, నీల వెంకటేష్,కోలాజనార్ధన్, ప్రశాంత్, రాజేందర్, నందగోపాల్, సుమన్,రాబిన్, నిఖిల్, శిమమ్మ పాల్గొన్నారు.



బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

## ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి తృటిలో తప్పిన ప్రమాదం

**కీసర,మార్చి1,ప్రభాతవార్త:** ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి వ్యక్తిగత పని నిమిత్తం కీసరకు బుదవారం వచ్చి వెలుతుండగా కీసర ఔటర్ రింగ్ రోడ్డు దగ్గరికి రాగానే ఎమ్మెల్యే ఫార్చునర్ కారు ముందు ఇంకో కారు వెలుతుండగా ఆ కారుకు కుక్కలు అడ్డు రావడం జరిగింది.దీంతో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి కారు డ్రైవర్ సడన్ బ్రెక్ వేసి కుక్కను తప్పించబోయాడు.సడన్ బ్రెక్ వేయగా ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి కారు డాష్‌బోర్డుకు గట్టిగా తగలడంతో కాలుకు స్వల్ప గాయాలు అయ్యాయి.దీంతో కీసరలోని ఒక కార్ డెకర్‌లో ప్రాథమిక చికిత్స చేసి ఇంటికి తీసుకువెళ్లారు.తాను సురక్షితంగా ఉన్నానని కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి కోరారు.



# 'రావణాసుర' టీజర్ రిలీజ్ డేట్

వరుస బ్లాక్‌బస్టర్స్‌తో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర లో కన్పించనున్నారు. సుశాంత్‌కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని అభిషేక్ నామా, రవితేజ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో డైరెక్టర్ సుధీర్‌వర్మ షూటింగ్ పార్ట్ అనుకున్న సమయానికి పూర్తయ్యేలా చేశారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడోన్ పనులు జరుగుతున్నాయి. టీజర్‌నుమార్చి 6న ఉదయం 10.8 గంటలకు విడుదల చేయనున్నట్టు తెలిపారు. రవితేజ ట్రెండీగా, క్రూయల్ లుక్‌లో కన్పిస్తున్న పోస్టర్ ఆకట్టు



కుంటోంది.. భారీ నిర్మాణ విలువలతో రావణాసుర చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ , భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంనుంచి వచ్చిన పాటలకు మంచి స్పందన వచ్చింది. శ్రీకాంత్ విస్సా యూనిక్ కథు అందించారు. సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటైన ఈసినిమా ఏప్రిల్ 9న విడుదల కానుంది.

# పూజా కార్యక్రమాలతో 'గాంగేయ' ప్రారంభం

ఎం.విజయశేఖర్‌రెడ్డి సమర్పణలో విజయ గౌతమి ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై టి.హేమకుమార్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం గాంగేయ.. ఈసినిమాకు కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం బాధ్యతలను బి.రామంచంద్ర శ్రీనివాసకుమార్ నిర్వహిస్తున్నారు. ఈచిత్రంలో గగన్ విహారి, అవ్యక్త హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీని బుధవారం ప్రారంభించారు. ప్రముఖ దర్శకులు సముద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలిసన్నివేశానికి సముద్ర క్లాప్ ఇచ్చారు. సమర్పకులు ఎం.విజయశేఖర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశ్సారు. అనంతరం చిత్ర దర్శకుడు బి.రామచంద్ర శ్రీని



వాసకుమార్ మాట్లాడారు. రామానాయుడు గారిలా కుటుంబ సమేంతంగా చూడదగ్గ సినిమాను నిర్మిస్తున్నా మన్నారు. దేశ జాతీయ సమగ్రతను చాటిచెప్పేలా కులమత బేధాలు లేకుండా మనిషి మనిషిని ప్రేమిస్తేనే శాంతి చేకూరుతుందనే పాయింట్‌మీద సినిమా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని జాతీయస్థాయిలో అయిదు భాషల్లో నిర్మిస్తున్నట్టు తెలిపారు. నిర్మాత టి.హేమ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, గాంగేయ సినిమాను నేడు ప్రారంభించామని, అందరి సహకారంతో త్వరగా సినిమాను పూర్తిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. హీరో గగన్ విహారి, హీరోయిన్ అవ్యక్త తదితరులు ప్రసంగించారు.

# 'ఔను.. నేనింతే' మూవీ ప్రారంభం

యం.ఏ సత్తార్ సమర్పణలో శ్రీసత్య విదుర మూవీస్ పతాకపంఐ రామ్‌కార్తీక్, ప్రిష జంటగా నటిస్తున్న చిత్రం ఔను .నేనింతే.. డివి కె నాగేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్నారు. జివి చౌదరి, నాగరాజు చిర్రా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలను హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. సీనియర్ నటుడు పృధ్వీ , అనీష్ కురువెళ్ల, రఘు కుంచె తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి పృధ్వీ క్లాప్ ఇచ్చారు. నటుడు అనీష్ కురువెళ్ల కెమెరా స్విచ్చాన్ చేశారు.



చిత్ర సమర్పకుడు ఎంఏ సత్తార్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాతలు జివి చౌదరి, నాగరాజు మాట్లాడుతూ దర్శకుడు శివనాగేశ్వరరావు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమాను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచింపజేసేలా తెరకెక్కుతున్న మా చిత్రానికి చక్కటి నటీనటులు టెక్నీషియన్లు కుదిరారని అన్నారు. ఈసినిమా ద్వారా హీరోయిన్ ప్రిషను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నట్టు తెలిపారు సినిమా అందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. చిత్ర దర్శకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇదొక యాంటీ లవ్‌స్టోరీ అన్నారు. రివర్స్‌స్క్రీన్‌ప్లేతో రాసుకున్న కథ, క్షణక్షణం అడ్వాన్స్ అయిపోతున్న ప్రస్తుత ట్రెండ్‌లో యూత్ కూడ ఇంకా అడ్వాన్స్‌గా చేసిన పనుల వల్ల వారజీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు అనే విషయాన్ని ప్రతిఒక్కరికీ అర్థమయ్యే విధంగా అండర్ కరెంట్ మెసేజ్ ఇస్తూ అవుట్ అండ్ అవుట్ కామెడీతో తెలియజేస్తున్నామన్నారు. ప్రతి పేరేంట్స్ పిల్లలతో కలిసి చూసేవిధంగా సినిమా ఉంటుందన్నారు. నటుడు పృధ్వీ, సంగీత దర్శకుడు రఘు కుంచె, చిత్ర హీరో రామ్ కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆలవలపాటి శేఖర్, హీరోయిన్ ప్రిష తదితరులు మాట్లాడారు.




# మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో 'మీటర్'

వైవిధ్యమైన కథలు, విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ హీరోగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు కిరణ్ అబ్బవరం.. ఇపుడు పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'మీటర్' చిత్రంలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చిరంజీవి , హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమేష్ కాదూరి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 7న వేసవిలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, కిరణ్‌అబ్బవరంతో నిర్మిస్తున్న ఈచిత్రంలో ఆయనఅద్భుతమైన పోలీసు పోలీస్



ఆఫీసర్‌గా నటిస్తున్నారని అన్నారు. ఆయన లుక్, పాత్ర కొత్తగా ఉంటాయన్నారు. ఆయన కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో నిర్మితమవుతున్నచిత్రమిదని అన్నారు. ఏప్రిల్ 7న విడుదల చేస్తున్నామని తెలిపారు. అతుత్య రవి హీరోయిన్‌గానటిస్తోంది.. ఈచిత్రానికి సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ సమర్పణలో ఈచిత్రం రాబోతోంది.



# ఇన్‌స్పైర్ చేసే పాత్రలంటే ఇష్టం

బెంగాల్‌కు చెందిన ప్రియాంక త్రివేది 90వ చివరి దశకం నుంచి 2000 తొలి నాళ్ల వరకు అనేక బెంగాలీ, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో నటించిన ప్రముఖ హీరోయిన్.. ప్రము ఖ కన్నడ స్టార్‌హీరో, దర్శకుడు ఉపేంద్రను వివాహమాడి ప్రియాంక ఉపేంద్రగా మారిన ఆవిడ . వివాహం తర్వాత కూడ ఎన్నో ఆఫర్లు వచ్చినా తనకు నచ్చిన క్యారెక్టర్లను ఎంచుకుంటూ సెలెక్టివ్‌గా సినిమాలు చేశారు. కానీ తను ఎపుడూ సినిమాలకు దూరం కాలేదు.. ఇన్ని సంవత్సరాలుగా ఆకట్టుకునే నటనతో విభిన్న పాత్రల్లో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు.. ఇపుడు డిటెక్టివ్ తీక్షణగా తన 50వ చిత్రంతో మన ముందుఎకు రాబోతున్నారు. మేకర్స్ ఆకట్టుకునే ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశా రు. ప్రియాంక ఉపేంద్ర గన్‌పట్టుకుని టిపికల్ యాక్షన్ ఫోజ్‌తో ఉన్న ఈ ఫస్ట్‌లుక్ టైటిల్ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈచిత్రానికి త్రివిక్రమ్ రఘు దర్శకత్వం వహిస్తున్నారు. పొలకల చిత్తూర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుత్తముని ప్రసన్న జి. ముని వెంకట్ చరణ్ పురుషోత్తం నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాటాడారు. ఆమె మాటల్లోనే. ఇంత సుదీర్ఘమైన కెరీర్ నాకు దక్కినందుకు నేను అదృష్టవంతురాలిని నేను పుట్టింది బెంగాల్‌లోనే అయినా పెరిగింది అంతా యుఎస్ సింగపూర్‌లో నా 16వ ఏట మిస్‌కలకత్తాగా ఎన్నికైన నేను బెంగాలీ చిత్రంతో నా సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు.. చాలా పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేశాను. విజయ్‌కాంత్ సార్‌తో, విక్రమ్‌సార్‌తో ,ప్రభుదేవా, ఉపేంద్రలతో కలిసి నటించాను.. నా మొదటి బెంగాలీ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత బసు చటర్జీ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఇటీవలే 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. వివాహం పిల్లలు, జీవితం ఇలా మలుపు తిరిగింది.. నేను నా ఫ్యామిలీ లైఫ్‌తో చాలా హ్యాపీగా ఉన్నాను. నేను మళ్లీ నటిస్తానని అనుకోలేదు. కానీ మెల్లగా ఆఫర్స్ రావటం మొదలయ్యాయి.. నాకంటూ ప్రత్యేకతను సంపాదించుకోగలిగాను.. ఫ్యాన్స్ అనే ఒక పెద్ద ఫ్లాట్‌ఫామ్ ఉంది..వాళ్ల అపరిమి తమైన ప్రేమ, అభిమానం ఉంది. వాళ్లను డిజప్పాయింట్ చేయకూడదనే ప్రెజర్ ఉంటుంది.. నాకు స్ట్రాంగ్ రోల్స్ ,మెసేజ్ ఓరియెంటెడ్ చేయాలంటే ఇష్టం.. ఆడవాళ్లను, పిల్లలను ఇన్‌స్పైర్ చేసే పాత్రలో నటించటానికి ఇష్టపడతాను.. సోషల్‌మీడియాలో ఎంతో మంది ఆడవాళ్లు నన్ను పవర్‌ఫుల్ రోల్‌లో చూసి తాము అది ఫీల్‌అయ్యామని చెబుతుంటారు. నాకు అది బాగా నచ్చుతుంది..

# 'మామా మశ్చీంద్ర' దుర్గా లుక్ రిలీజ్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌ఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహనరావు నిర్మిస్తున్న చిత్రం మామా మశ్చీంద్ర... ఈచిత్రంలో హీరోని మూడు విభిన్న షేడ్స్ చూపించబోతున్నారు. సుధీర్‌బాబు దుర్గ పరశురామ్, డీజే మూడు పాత్రల్లో కన్పింస్తారు. మేకర్స్ తాజాగా దుర్గ లుక్‌ను విడుదలచేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో సుధీర్‌బాబు ఇక్కడ కొంచెం లావుగా కన్పిస్తున్నారు. ఈ పాత్ర



ఊబకాయంతో ఉండే వ్యక్తిగా ఉండబోతోందని తెలుస్తోంది. కారు బానెట్‌పై కూర్చున్న సుధీర్‌బాబు బంగారు గొలుసు వాచ్, ట్రెండీ అవుట్ ఫిట్ ధరించి విలనీ స్టైల్‌లో కన్పించారు. నైట్రోస్టార్ మేకోవర్ ఆశ్చర్యం కల్గించేలా ఉంది.. సుధీర్‌బాబు ఎపుడూ విభిన్నమై పాత్రలు చేయటానికి ప్రయత్నిస్తారు.. ఈ పాత్ర పూర్తిగా విలక్షణమైనదిగా కన్పిసోతనంది. మామా మశ్చీంద్ర అనే టైటిల్ నైట్రో స్టార్ మల్టీషేడ్ క్యారెక్టర్‌ని సూచిస్తోంది. పరశురామ్ లుక్‌ను ఈనెల 4న , డీజే లుక్‌ను ఈనెల 7న విడుదల చేయనున్నారు. సృష్టి సెల్యూలాయిడ్‌కు చెందిన సోనాలి నారంగ్ సృష్టి ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. తెలుగు, హిందీ, భాషల్లో రూపొందుతోంది.. చైతన్ భరద్వాజ్ సైండ ట్రాక్‌లను అందిస్తున్నారు.

# 'దక్షిణ' చిత్రీకరణ కంప్లీట్

'కబాలి' ఫేమ్ సాయిధన్సిక ప్రధానపాత్రలో రూపొందుతున్న లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ దక్షిణ.. చార్మీకౌర్ ప్రదానపాత్రలో విజయవంతమైన మహిళా ప్రాధాన్య చిత్రాలు మంత్ర, మంగళ తీసిన ఓషో తులసీరామ్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకంపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది.. చిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడారు.. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ అన్నారు. అంతా భావోద్వేగాలదే ప్రదానపాత్ర అన్నారు. సాయిధన్సిక ఐపిఎస్ అధికారిగా నటిస్తున్నారని అన్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో ఆమె అద్భుతంగా నటించారన్నారు. దక్షిణ విడుదల తర్వాత ఆమెకు మరింత పేరు వస్తుందన్నారు. హైదరాబాద్, విశాఖ, గోవాల్లో చిత్రీకరణ జరిగిందని




తెలిపారు. మొత్తం 45 రోజుల్లో సినిమా కంప్లీట్ చేశా మన్నారు. మంత్ర, మంగళ సినిమాల తరహాలో దక్షిణ కూడ ట్రెండ్ సెట్ చేస్తుందన్నారు. సాయి ధన్సిక, రిషబ్ బసు, సుభాష్, ఆనంద భారతి తదితరలు నటిస్తున్నారు.

# 'కరాళ' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్



హేహే ఎం మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, జెడి ఆకాష్, సయెద్ ఇర్ఫాన్ , సుమిత బజాజ్, సహర్ అప్సహ, వీరు ప్రధానపాత్రల్లో హేహే ఎం శ్రీనందన్ దర్శకత్వం వహించగా, బోదాసు నర్సింహారెడ్డి నిర్మించిన చిత్రం కరాళ.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈచిత్రం కన్నడలో బీగా పేరుతో విడుదల అవుతోంది.. కరాళ చిత్రానికి సంబంధించిన థియేట్రిలక్ ట్రైలర్‌ను మీడియా సమావేశంలో విడుదల చేశారు. ఈసమావేశానికి నిర్మాత ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రత్నావళి కొత్తపల్లి, శ్రీహరి ధనుంజయ్ , గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజవెల్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు ఈచిత్రం శ్రీలక్ష్మి పిక్చర్స్ అధినేత బాపిరాజుగారు విడుదల చేస్తున్నారని అన్నారు. ఆయన చాలా గ్రాండ్:గా చిత్రాన్నివిడుదల చేస్తారని అన్నారు. కన్నడ నుంచి వచ్చిన చిత్రాలు అవి విజయవంతం అయ్యా యని అన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ భాషల్లో విడుదల అవుతుం దన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రసన్నకుమార్, నటుడు నవీన్, నిర్మాత బోదాసు నర్సింహా, సహనిర్మాత పిట్ల భాస్కర్, సంగీత దర్శకుడు శ్రీగురు, నటుడు జెడి ఆకాష్,దర్శకుడు శ్రీనందన్ మాట్లాడారు.

# 'మంగళవారం' టైటిల్, కాన్సెప్ట్ పోస్టర్

ఆర్ఎక్స్ 100 మూవీతో తెలుగులో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిన దర్శకుడు అజయ్ భూపతి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మంగళవారం'.. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం. ఎ క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది.. దీంతో ఆయన ప్రొడక్షన్ హౌస్‌ను స్టార్ట్‌చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతోంది.. బుధవారం టైటిల్ వెల్లడించటంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. .ఈసందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడారు. కాన్సెప్ట్ బేస్డ్ మూవీ అన్నారు. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ మూవీ అన్నారు. మంగళవారం టైటిల్






ఎందుకు పెట్టామనేది సినిమాచూస్తే తెలుస్తుందన్నారు. సినిమాలో 30 పాత్రలుంటాయని అన్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుందన్నారు. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే అన్నారు. నిర్మాతలు స్వామతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం మాట్లాడుతూ, మాది పాన్‌ఇండియా సినిమా కాదని, సౌత్‌ఇండియన్ సినిమా అన్నారు. కాన్సెప్ట్, కంటెంట్ అంత స్ట్రాంగ్‌గా ఉంటుందన్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని చెప్పారు. చిత్రీకరణ ఇటీవల ప్రారంభించామని, నటీనటుల వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

# 'రిచిగాడి పెళ్లి' ప్రీమియర్ షో

కేఏస్ ఫిల్మ్ వర్క్స్ పతాకంపై సత్య ఎస్‌కె నవీన్ నేని, ప్రణీత పట్నాయక్, చందన రాజ్, ప్రవీణ్‌రెడ్డి,నటీనటులుగా కెఎస్ హేమరాజ్ దర్శకత్వంలో కెఎస్ ఫిల్మ్ వర్క్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ ఎమోషనల్ డ్రామా రిచిగాడి పెళ్లి.. ఈచిత్రం నుంచి విడుదలైన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు టీజర్‌కు, పాటలకు మంచి ప్రేక్షకుల నుంచిమంచి స్పందన వస్తోంది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 3న గ్రాండ్‌గా విడుదల కానుంది.. దర్శక,నిర్మాత హేమరాజ్ మాట్లాడుతూ, మార్చి 3న విడుదల అవుతున్న మా చిత్రాన్ని బుధవారం ప్రీమియర్‌షో నిర్వహించటం జరిగిందన్నారు.. కొందరు సీనియర్స్‌కూడా సినిమాను చూసి అప్రీషియేట్ చేశారన్నారు. ఒక ఫోన్‌గేమ్ ను ఆధారంగా చేసుకుని తీసిన ఈసినిమాను ఊటీలో షూట్ చేయటం జరిగిందన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు సత్య, కిశోర్ మారిశెట్టి,నటుడు ప్రవీణ్‌రెడ్డి, ప్రణీత పట్నాయక్, కియారా నాయుడు, తదితరులు మాట్లాడారు.



# పేద పిల్లలకు విద్య అందేలా..



**చదువు విలువ ఆ దంపతులకు బాగా తెలుసు. అందుకే దానికి దూరమవుతున్న వారిని చూసి వాళ్ల మనసు చలించి పోయింది. వాళ్లకి విద్యను చేరువ చేయడానికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న దీపక్, సీతారాణిల స్ఫూర్తి కథనమిది.**

దీపక్, సీతారాణిలది ఒడిశాలోని కాలాహంది. వీరు నివసించే ప్రాంతంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందినవారంతా దాదాపు భవన కూలీలే. ఆ కుటుంబాలకు చెందిన పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటారు. కొవిడ్ సమయంలో ఆన్‌లైన్, స్మార్ట్‌ఫోన్‌కు చదువు పరిమితమైంది. ఈ ప్రాంత చిన్నారులు ఫోన్ సౌకర్యం లేక విద్యకు దూరమవడాన్ని దీపక్, సీతారాణి గుర్తించారు. వీరందరినీ చదువుకు దగ్గర చేద్దామనుకున్నారీ దంపతులు. పేదకుటుంబానికి చెందిన దీపక్ మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. 'మావారికి చదువుకోవాలని ఆసక్తి ఉన్నా.. తగిన ఆర్థికస్థోమత లేకపోవడంతో ఉన్నత విద్యాభ్యాసం కలగానే మిగిలింది. పెళ్లి అయ్యే సమయానికి డిగ్రీ సగంలో ఉన్న నన్ను దీపక్ ప్రోత్సహించి పిజి పూర్తిచేయించారు. ఇద్దరం మూడు రెస్టారెంట్ల నిర్వహణతోపాటు క్యాటరింగ్ సర్వీస్ చేస్తుంటాం. పోటీ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకోసం 2019లో పబ్లిక్ లైబ్రరీ తెరిచాం. అప్పటి నుంచి పుస్తకాలుసహా కరెంట్ అఫైర్స్‌కు సంబంధించినవన్నీ అందుబాటులో ఉంచుతున్నాం. ఆ తర్వాత కొవిడ్ లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలన్నీ మూతపడ్డాయి. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో పాఠ్యాంశాల నిర్వహణ మొదలైంది. ఫోన్స్ సౌకర్యం లేని చిన్నారులు చదువులో వెనకబడటం గుర్తించాం. అటువంటివారందరికీ సాయం చేద్దామనిపించింది. అలా గ్రామాలన్నీ పర్యటించి కావాల్సిన పుస్తకాలు, స్టేషనరీవంటి వన్నీ ఉచితంగా పంపిణీ చేసే వాళ్లం. ఈ పిల్లలందరికీ పాఠ్యాంశాలు బోధిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన రావడంతో 2021లో కోచింగ్ సెంటర్ ప్రారంభించాం. మాతోపాటు బోధనకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాం. ఇక్కడ ప్రస్తుతం 105 మంది ప్రాథమిక స్థాయి నుంచి పదోతరగతి విద్యార్థుల వరకు ఉచితంగా చదువుకుంటున్నారు. డ్రాయింగ్, డిబేట్స్, క్రీడలు వంటివి కూడా ఇక్కడ ఉంటాయి. స్కూళ్లు తెరిచినప్పటికీ ట్యూషన్‌కు పిల్లలు ఇక్కడకొస్తున్నారు. 500మందికి సరిపోయేలా కోచింగ్ సెంటర్ కోసం ఒక శాశ్వతభవనాన్ని నిర్మిస్తున్నాం. త్వరలో దాన్ని కూడా ప్రారంభించి మరింత ఎక్కువమంది పేద పిల్లలకు విద్య అందేలా చేయాలన్నది మా కోరిక అంటున్నారు సీతారాణి.



# ఈ పొరపాట్లు చేస్తున్నారా?



**ఆరోగ్యకరంగా మెరిసే చర్మం కోరుకోని అమ్మాయుంటుందా? ఎంత ఖర్చు పెట్టినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం రావడం లేదనే వాళ్లే ఎక్కువ. అయితే ఈ పొరపాట్లు చేస్తున్నారేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు.**

- బద్ధకంగా అనిపించో, అలసిపోయో.. బయటి నుంచి వచ్చాక ముఖం కడగడం మానేస్తున్నారా? మనం చిన్న విషయంగా తీసుకునే ఈ అంశమే చర్మానికి తీవ్ర హాని చేస్తుంది. మేకప్‌తోనూ పడుకోవద్దు. తర్వాతా రెండుసార్లు క్లెని ్సంగ్ చేయడం తప్పనిసరి అలవాటు చేసుకోండి.
- సామాజిక మాధ్యమాల్లోకి వెళ్లామంటే చాలు. 'దీన్ని వాడటం వల్ల మా చర్మం మెరిసిపోయిం'దంటూ బోలెడు ప్రకటనలు. ఆ ఆకర్షణలకు మోసపోవద్దు. స్నేహితుల సలహాలూ వద్దు. మీ చర్మతీరు, సమస్యలను సరిచూసుకొని ఆ తర్వాతే క్రీమ్‌లను ఎంచుకోండి.
- మృతకణాలు, బ్లాక్, వైట్ హెడ్స్ పోవాలంటే స్క్రబ్ చేయడం తప్పనిసరి. ఇది చార్మానికి లోతైన శుభ్రతనిస్తుంది. నిజమే! అయితేదీనికి ఓ హద్దు ఉండాలి. వారానికి రెండుసార్లకు మించొద్దు. లేదంటే చర్మం లోపల దెబ్బతినడమే కాదు. చిన్న గాయాలు, పిగ్మెంటేషన్ మచ్చలకూ దారితీయగలదు.
- చలికి చర్మం పగులుతోందని తప్పసరిగా మాయిశ్చరైజర్ రాస్తారందరు. మిగతా కాలాలకి వచ్చేసరికి పెద్దగా పట్టించుకోరు. ముఖం కడిగిన ప్రతిసారి చర్మతీరుకు తగ్గ మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. ఎండలోకి వెళుతోంటే సన్‌స్క్రీన్ లోషన్‌నీ వాడటం మర్చిపోవద్దు. అప్పుడే వృద్ధాప్యఛాయలను అదుపు చేయడం సాధ్యం.
- రసాయనాలుండే సబ్బులకు బదులుగా ఫేస్‌వాష్‌లను వాడితే మేలు. వీటినీ చర్మతీరుకు తగ్గట్టుగానే ఎంచుకోవాలి. తీసుకునే ఆహారమూ చర్మ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యమివ్వండి. యాంటీ ఏజెనింగ్‌గా పనిచేస్తాయివి. ❑

# ముత్యాల పగడాల అందం





పగడం ధరిస్తే.. పాజిటివ్ ఎనర్జీ అనుకోవడం పాత విషయం. ఇప్పుడు దాన్ని ఫ్యాషన్‌గా భావించడమే కొత్తదనం. నెక్‌లెస్‌లు, బ్రేస్‌లెట్లు, హారాలు, లోలాకులు.. పచ్చలతో కలిసిపోయినా, ముత్యాలతో కలిసి మురిపిస్తున్న పగడడాల అందం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.



















# అక్కడ ఎలా పెరుగుతారంటే...

**పిల్లలే రేపటి పౌరులు. వారు ఆరోగ్యంగా ఉండాలన్నా, క్రమశిక్షణ, బాధ్యత కలిగిన వ్యక్తులుగా మెలగాలన్నా వారి పెంపకం బాగుండాలి. ఏ తల్లిదండ్రులైనా కోరుకునేది అదే కదా! అయితే, ఒక్కోదేశంలో ఒక్కో రకంగా పిల్లల్ని పెంచుతుంటారు. కొన్నింటి గురించి మనమై తెలుసుకుందాం..**

- వియత్నాంలో తల్లిదండ్రులు పిల్లలకు తొమ్మిది నెలలు వచ్చే సరికి డైపర్లు వేయడం మానేస్తారు. వారికి కాలకృత్యాల అవసరమొస్తే చాలు చిన్నగా ఈల వేయడం నేర్పిస్తారట.
- నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాల్లో గడ్డకట్టే చలిలోనూ పసిపిల్లలను సైతం కాసేపు బయట తిప్పుతారు. ఇలా చేస్తే వారు స్వచ్ఛమైన గాలి పీల్చుకోగలుగుతారనీ, జలుబు బారిన పడకుండా ఉంటారని వారి నమ్మకం.
- మనం సాధారణంగా పిల్లలకు ఆకలేస్తుందేమోనని ఆలోచిస్తూ తరచూ ఏదో ఒకటి పెడుతూ ఉంటాం. కానీ, ఫ్రాన్స్, దక్షిణ కొరియాలో ఎంత చిన్నపిల్లలైనా సరే వారా పని చేయరు. పెద్దవాళ్లు ఎప్పుడు తింటే అప్పుడే వాళ్లతో కలిసి భోజనం చేయాలి. అది వాళ్లలో క్రమశిక్షణ పెంచుతుందని వారి నమ్మకం. అంతేకాదు, చిన్నారులు తినడంలో ఎంచుకోవడం కంటే అన్నీ తినగలిగే అలవాటు చేసుకుంటారని వారు ఆవిస్తారు.
- మనలాగే జపాన్‌లో కూడా చిన్నపిల్లలను పక్కన పడుకోబెట్టుకోవడం సాధారణం.



దానవల్ల వారిలో ధైర్యం పెరిగి స్వతంత్రంగా ఉండగలరని భావిస్తారు. అయితే అమెరికాలో ఇలా చేయడం వల్ల పిల్లలు ప్రతి దానికీ ఇతరులపై ఆధారపడతారని నమ్ముతారు. అలానే జపాన్ చిన్నారులు స్వతంత్రంగా ప్రజా రవాణా వ్యవస్థల్ని ఉపయోగిస్తారు. దాన్ని పెద్దలు చిన్నప్పటి నుంచే అలవాటు చేస్తారు.

- స్వీడన్‌లో పెద్దవారితోపాటు కుటుంబా నికి సంబంధించిన అన్ని నిర్ణయాల్లో పిల్లల అభిప్రాయం తీసుకుంటారు. దీనివల్ల సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటవుతుంది. ❑

## చెలి చిట్కా

వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑



# సలాడ్ ఆరోగ్యంగా..

తాజా కూరగాయలు, మాంసాహారంతో చేసే సలాడ్స్‌కు కొన్ని చేర్చి మరింత రుచిని పెంచొచ్చు. అదెలాగంటే..

**వెల్లుల్లితో...** నాలుగైదు వెల్లుల్లి రేకలను దోరగా వేయించి చల్లార్చాలి. కప్పు నువ్వులనూనెకు రెండు చెంచాల పార్స్లీ సెలరీ పొడి, చెంచా రెడ్‌చిల్లీ ఫ్లేక్స్ కలపాలి. ఈ మిశ్రమంలో కచ్చాపచ్చాగా చేసిన వెల్లుల్లి రేకలను కలిపి పొడిసీసాలో నింపి ఫ్రిజ్‌లో భద్రపరిస్తే వారంరోజులు నిల్వ ఉంటుంది. మాంసాహారంతో చేసే సలాడ్‌ను తినేముందు దీంతో అలంకరిస్తే చాలు రుచి రెట్టింపు అవుతుంది.

**చిల్లీ గార్లిక్..** మాంసాహారం, గుడ్లుతో చేసే సలాడ్స్‌కు చిల్లీ గార్లిక్ డ్రెస్సింగ్ రుచిని పెంచుతుంది. నాలుగైదు ఎండుమిర్చి, కప్పు వేరుశనగ, అయిదారు వెల్లుల్లి రేకలను కలిపి దోరగా వేయించి పొడి చేయాలి. కప్పు ఆలివ్ నూనె, తగినంత ఉప్పు, అయిదారు మిరియాలను మెత్తగా చేసి కలపాలి. ఇందులో ముందుగా చేసి ఉంచిన వేరుశనగ పొడిని కలిపి భద్రపరిస్తే వారం రోజులు వినియో గించుకోవచ్చు.

**హెర్బ్స్‌తో....** కప్పు ఆలివ్‌నూనెలో మూడు చెంచాల వైట్ వెనిగర్, చెంచా



కొత్తిమీర తురుము, అయిదారు పుదీనా ఆకులు, పావు చెంచా మిరియాల పొడి కలిపిన మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో ఉంచితే రెండువారాలు వినియోగించుకోవచ్చు. ఇది అన్ని రకాల సలాడ్స్‌కూ రుచిని అందిస్తుంది. ❑

# ముందు సైకాలజిస్టును సంప్రదించండి

## వ్యథ

**ప్రశ్న :** మా అమ్మాయి బి.టెక్ పూర్తిచేసి ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. ఆమెలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, మేనేజరుగా ప్రమోషన్ ఇచ్చారు. వారంలో ఒకటి రెండు సార్లు గ్రూప్ మీటింగ్స్ లేదా ట్రైనింగ్ తరగతులు నిర్వహించవలసి వుంటుంది. అయితే ఆమెకు కొద్దిగా నత్తి ఉంది. కాబట్టి నలుగురిలో మాట్లాడేటపుడు మాటలను తడబడుతుంది. ఇది ఆమెకు తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తోంది. కొన్నిసార్లు ఒక పదానికి బదులు మరొక పదం పలికి నవ్వుల పాలవుతున్నది. మేనేజర్ అయిన తరువాత ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఇంట్లో ఉన్నప్పుడు పెద్దగా సమస్య ఉండదు. అలాగే ఉద్యోగ బాధ్యతల నిర్వహణ సమయంలోను బాగానే మాట్లాడుతుంది. అయితే శిక్షణా తరగతులు, ఉపన్యాసాలు చేసే సమయంలో తడబాటు ఎక్కువగా ఉంది. దీంతో ఆమె భయపడి మేనేజర్ పోస్టు నుంచి తప్పుకోవాలనుకుంటున్నది. మేమందరం నచ్చజెపినా వినడం లేదు. ఇటీవల మాకు తెలిసిన వారు చెపితే వస (వజ) నాకిస్తున్నాం. అయినా ప్రయోజనం కనిపించడంలేదు. నెల క్రితం పెళ్లి చూపుల సమయంలో కొంత తడబాటుకు గురయ్యింది. దీని వలన సంబంధం తప్పి పోయింది. మా అమ్మాయి చిన్నప్పటి నుంచి చదువు, సంధ్యల్లో రాణిస్తోంది. మంచి తెలివితేటలు ఉన్నాయి. అయితే మాటలు ఎందుకు తడబడుతున్నాయో అర్థం కావడం లేదు. ఇది ఒక నరాల రుగ్మతని, కొందరు మానసిక సమస్యని మరికొందరు చెపుతున్నారు. చికిత్స చేయిసే తగ్గి పోతుందని చెపుతున్నారు. మరికొందరు స్పీచ్ థెరపిస్ట్ వద్ద చికిత్స చేయించుకుంటే మంచిదని సూచించారు. ఎవరికి చూపిస్తే మంచిది, అసలు ఈ సమస్య పూర్తిగా తగ్గుతుందా లేదా, దీనికి ఏవైనా మంచి మందులు ఉన్నాయా అన్న విషయాలు తెలుపగలరు.

– ఒక సోదరి, తిరుపతి

**జవాబు:** అమ్మా తెలివితేటలకు మాటల తడబాటుకు సంబంధం లేదు. ఎంత గొప్ప వారికైనా నత్తి తడబాటు బాల్యం నుంచే రావచ్చు. ప్రపంచాన్ని గడగడ లాడించిన హిట్లర్‌కు కూడా నత్తి ఉండేది. క్రమంగా ఆయన ఆ సమస్యను అధిగమించి తుపాకి తూటాల్లాగా మాట్లాడేవారు. ఆయన ఉపన్యాసంలో మాటల వర్షం కురిసేది. ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది నత్తితో బాధపడుతున్నారు. నత్తి లేదా తడబాటు అన్నది ఒక మనోవ్యాధి సమస్య. అంటే మనసు స్పందనకు అనుగుణంగా నాడీవ్యవస్థలో వచ్చే మార్పు అన్నమాట. చాల మందిలో స్టేజ్ ఫియర్ ఉంటుంది. ఇంటిలోను, మిత్రులతోను అనర్గళంగా మాట్లాడేవారు స్టేజ్ ఎక్కిమైక్ పట్టుకోగానే తడబాటుకు గురవుతుంటారు. ఒకదానికి మరొకటి చెపుతుంటారు. పుట్టిన రోజును పెళ్లి రోజు, పెళ్లి రోజును పుటినరోజు అనే సందర్భాలు ఉంటాయి. అలాగే షష్టిపూర్తి ఉత్సవం రోజు దీర్ఘ ఆయుస్మాన్ భవ అనబోయి సుపుత్ర ప్రాప్తి రస్తు అని చెప్పి నాలుక కరుచుకున్న వారు ఉన్నారు. చమత్కారులు వృద్ధ దంపతులను ఆటపట్టించేందుకు సరదాగా కూడ అనవచ్చు. అలాంటి వాటిని తడబాటుగా భావించకూడదు. నత్తి అన్నది మాత్రం అధిక శాతం మందిలో ఒక మానసిక సమస్య మాత్రమే. ఎక్కడో కొద్ది మందికి నాడీ రుగ్మత కావచ్చు. కాగా కొందరిలో డిస్లెక్సిమా అన్న రుగ్మత ఉంటుంది. వారు ఒక దానికి బదులు ఒకటి చెపుతుంటారు. ఉదాహరణకు అత్తకు బదులు అమ్మ అనడం, ముందు అనాల్సిన చోట ముద్దు అంటుంటారు. అంటే కొన్ని పదాలు వారి మస్తిస్కంలో అలా ముద్రపడిపోతాయి. అలాగే చూసి చదివేటప్పుడు తొమ్మిదిని ఆరు అని, ఆరుని తొమ్మిది అంటుంటారు. కొన్నింటిని తిరగేసి పలుకుతుంటారు. 63ను 36 అని 69ని 96 అని చదువుతుంటారు. కాబట్టి మాటల తడబాటు నత్తికి మూలం ఏదో ముందు తెలుసుకోవాలి. నిపుణులు మాత్రమే ఈ తేడాలను గుర్తించి సరైన మార్గాలను సూచించి, తగిన చికిత్సను అందించగలరు. కాబట్టి ఎవరో చెప్పారని వస, తేనె నాకిస్తే సరిపోదు. అయితే వాటి ప్రభావాన్ని తక్కువ చేసి మాట్లాడలేం. పాత రోజుల్లో పిల్లలకు మాటలు బాగా రావడం కోసం ఇవన్నీ చేసేవారు. వాటిలోని ఔషధగుణాలు గొంతు, నాలుకా బాగా పనిచేయడానికి దోహదపడతాయి అనడంతో సందేహం లేదు. అయితే సమస్యకు తగిన చికిత్స ఎంచుకున్నప్పుడు మాత్రమే ఫలితం ఉంటుంది. సాధారణంగా నత్తి తడబాటు ఉన్నా వారిలో సిగ్గు, భయం, సామాజిక ఆందోళన ఉంటుంది. భయం, ఆందోళన, ఒత్తిడి ఒత్తిడి పెరిగినప్పుడు వారి సమస్య ఎక్కువ అవుతుంది. విషయం పట్ల స్పష్టత లేనప్పుడు ఆత్మవిశ్వాసం తగ్గినప్పుడు సమస్య వస్తుంది. మెదడులో డోపమైన్ స్థాయి పెరిగినపుడు సమస్య తలెత్తుతుంది. చాలా గొప్పగా ఊహించుకుని కొందరు ఆందోళనకు గురై తప్పులు మాట్లాడుతుంటారు. నిద్రలేమి, అసహనం, అనవసర ఆవేశం, మితిమీరిన ఉద్వేగాల వల్ల కూడ తడబాటు కలుగుతుంది. కాబట్టి మీ అమ్మాయిని ముందు సైకాలజిస్టుకు చూపండి. ఆయన కౌన్సెలింగ్, కాగ్నెటివ్ బిహేవియర్ థెరపీ ద్వారా తగ్గించేందుకు కృషిచేస్తారు. అవసరమైన స్పీచ్ థెరపిస్టు ద్వారాచికిత్స చేయించండి. నెమ్మదిగా మాట్లాడటం, శ్వాసను నియంత్రించడం ద్వారా కూడ సమస్యను తగ్గించవచ్చు. దీనికి ధ్యానం, ప్రాణాయామాలు తోడ్పడతాయి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



# అర్హతే కొలమానం

ఆధ్యాత్మికం



**ఆయన పుట్టినది** గురువారం. తనువును వీడినది గురువారము 25 ఫిబ్రవరి 1971. సాయిబాబాతో కేవలం 8 లేక 9 ఏండ్ల నుండి మాత్రమే అనుభవాలు మొదలయ్యాయి. ఆయన జీవించినది 83 ఏండ్లు. అయినా ఆయన సాయికి అంకిత భక్తుడుఅయ్యాడు. షిరిడీలోని వ్యక్తులకు సాయి బాబా ఎన్నో, ఎన్నెన్నో సంవత్సరముల నుండి తెలిసినా ప్రయోజనం శూన్యం. 8,9 ఏండ్లలోనే సాయిని ఆకట్టుకున్న వ్యక్తులను వేళ్ల మీద లెక్క పెట్టవచ్చును. అట్టి వారిలో ఒకడు మేఘశ్యామ భగవంత్‌రామ్ రేగే. శ్రీ బి.వి. నరసింహస్వామిగారి 'డివోటీస్ ఎక్స్‌పీరియన్సెస్'లో ఈయనదే అగ్రస్థానం. రేగే గారి జీవితంలో సాయి ప్రవేశించినది మొదలు. సాయితో సంబంధం ఉన్న ప్రతి సంఘటన ఆదర్శమైన ఘట్టమే అవుతుంది. ఈయన సుతి మెత్తని జీవిత సంఘటన ద్వారా, సాయి మహత్తును, భక్త సంరక్షణను, బోధనా పద్ధతిని, ఇంకా అనేక అంశాలను గ్రహించ వీలవుతుంది. ఆచరించదగ్గ విషయాలు అవి, కేవలం చదవటం మాత్రమే, వినటం మాత్రమే చేయ వీలులేనివి. సాయితో సాన్నిహిత్యం ఏర్పరచుకోదగిన విషయాలన్నీ ఆయన జీవితం చాటి చెబుతుంది. సాయి మహత్తు మహాసమాధితో పూర్తి కాలేదని, మహా సమాధి అనంతరం ఇంకా చురుకుగా ఆయన పరిమితులు లేని అనంతత్వం మానుష రూపంలో లీలా మాత్రంగా ఇమిడి పోయి, కనుల ముందు కదలాడుతున్నట్లు అనిపించేది. అయితే రేగే వెలె సాయితో సాన్నిహిత్యం పొందుదాం. 'నాకు అవసరమైనప్పుడల్లా, సాయిబాబా దర్శన మిచ్చి తగిన ధైర్యాన్నిస్తుంటారు అన్నాడు రేగే. ఆయన ఇచ్చే ఏకైక సందేశం ఆయన అనుభవం లోనిదే అది ఏమిటంటే.. సాయిబాబాను గాఢంగా, హృదయ పూర్వకంగా ప్రేమించండి. అందుకు షిరిడీ వెళాల్సిన పని లేదు. కానీ, షిరిడీ దర్శనం నిస్సందేహంగా సహాయపడుతుంది. సర్వేంద్రియాలను కేంద్రీకరించి ప్రేమతో వారిని ధ్యానిస్తే చాలు. ఎవరి అర్హతలకు తగ్గట్లుగా వారు సాయిబాబా నుండి తప్పక సహాయాన్ని పొందుతారు. తన 8 లేక 9 ఏండ్ల అనుభవంతో రేగే పలికిన మాటలు అవి. ఫిబ్రవరి 25 రోజు నుండి రేగే పలుకులను అనుభవంలోనికి తెచ్చుకుందాం. సాయి సాన్నిహిత్యాన్ని పొందుదాం.

- యం.పి.సాయినాథ్

# 109 పరుగులకే టీమిండియా ఆలౌట్



## తొలిరోజు ముగిసిన మూడో టెస్ట్‌మ్యాచ్

ఇండోర్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడో టెస్టు మ్యాచ్ ఇండోర్‌లో పోటాపోటీగా దిగిన ఆస్ట్రేలియా, భారత్ జట్లు మొదటిరోజు ఆటముగించాయి. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా పేలవమైన రీతిలో 33.2 ఓవర్లలోనే 109 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు ఆటముగిసేసమయానికి 156/4తో నిలిచింది. క్రీజులో పీటర్ హ్యాండ్స్‌కబ్ ఏడు పరుగులుచేసాడు. కామెరూన్‌గ్రీన్ పది బంతుల్లో ఆరు పరుగులుచేస్తే ఆస్ట్రేఇయా ప్రస్తుతం 47 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ జట్టు 109 పరుగులకే ఆలౌట్ అయిన పిచ్‌పై ఆస్ట్రేలియా జట్టు నిలకడగా ఆడింది. జట్టు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 147 బంతుల్లో 60 పరుగులుచేసాడు. నాలుగు బౌండరీలు కూడా సాధించాడు. ట్రావిస్ హెడ్ ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేస్తే మార్కస్ లబుషేన్ 91 బంతుల్లో 31 పరుగులుచేసాడు. కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 38 బంతుల్లో నాలుగు ఫోర్లతోకలిసి 26 పరుగులుచేసాడు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. కానీ క్రీజులో నిలిచారు. నలుగురినీ రవీంద్ర జడేజా ఔట్‌చేసాడు. సెటిలైన్ బ్యాటర్ ఎవ్వరూ క్రీజులో లేకపోవడంమాత్రమే టీమిండియాకు కలిసొచ్చింది. అశ్విన్ 16 ఓవర్లువేసినా కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతకుముందు భారత బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కి క్యూకట్టారు. తొలి సెషన్ ఆరంభంనుంచే రోహిత్‌శర్మ 12, శుభమన్‌గిల్ 21, పుజారా ఒకటి, విరాట్‌కోహ్లీ 22, రవీంద్రజడేజా నాలుగు, శ్రేయస్ అయ్యర్ నిల్, కెఎస్‌భరత్ 17, అశ్విన్ మూడు పరుగులు, ఉమేష్‌యాదవ్ 17 పరుగులుచేసారు. ఆస్ట్రేలియా స్పిన్నర్లముందు నిలవలేకపోయారు. చివరిలో సిరాజ్‌రనౌట్ అయ్యాడు. అక్షర్‌పటేల్ 12పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆసీస్ బౌలర్లలన కునెమన్ ఐదు వికెట్లుతీస్తే లయన్‌మూడు, మర్ఫీ ఒకటి వికెట్లు తీసారు.



## ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ రవిచంద్రన్ అశ్విన్

ఇండోర్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ నంబర్‌వన్ స్థానంలోనిలిచాడు. ఐసిసి విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్ సజాబితాలో ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ ఆండర్సన్‌ను వెనక్కి నెట్టిన అశ్విన్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానం సాధించాడు. ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా ఇటీవల జరిగిన రెండో టెస్టులో ఆరువికెట్లు తీయడంద్వారా అశ్విన్ టాప్‌లోకి వచ్చేసాడు. మరోవైపు న్యూజిలాండ్‌చేతిలో అనూహ్యంగా ఇంగ్లండ్ టీమ్ ఓడిపోగా జేమ్స్ ఆండర్సన్ రోజుల వ్యవధిలోనే తన అగ్రస్థానాన్ని చేజార్చుకున్నాడు. 2015లో నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచిన అశ్విన్ ఆ తర్వాతకూడా కొన్ని సందర్భాల్లో టాప్‌లో నిలిచాడు. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఆసీస్ ప్లేయర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు.

భారత క్రికెటర్లలో రిషబ్‌పంత్ 781 పాయింట్లు, రోహిత్‌శర్మ 7877 పాయింట్లతో వరుసగా 8,9స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అశ్విన్ 864 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే జస్‌ప్రీత్‌బుమ్రా 795పాయింట్లతోనాలుగోస్థానం రవీంద్రజడేజా 763 పాయింట్లతో ఎనిమిదోస్థానంలో ఉన్నారు.

ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. ఇక అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానం దక్కించుకోగా మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 283 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా మూడు కేటగిరీల్లో టాప్‌పదిలోనిలిచిన భారత క్రికెటర్లు వీరే. ఇండోర్‌వేదికగా మూడో టెస్టు జరుగుతోంది. మార్చి 9నుంచి అహ్మదాబాద్ వేదికగా నాలుగో టెస్టుమ్యాచ్‌జరగనుంది. ఈరెండు టెస్టుల్లో సత్తా చాటితే అశ్విన్; జడేజా ఆయా కేటగిరీల్లో టాప్‌లో కొన్నిరోజులుపాటు కొనసాగే అవకాశం ఉంది.





## ఇండోర్‌పిచ్‌పై కోహ్లీ స్టెప్పులు

ఇండోర్: భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మైదానంలో ఎంత సీరియస్‌గా ఉంటాడో అంతే సరదాగా అప్పుడప్పుడూ కనిపిస్తాడు. కెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎక్కువ ఎమోషన్ అవుతూ కనిపించిన కోహ్లీఇపుడు రిలాక్స్‌గా గ్రౌండ్‌లో కనిపిస్తున్నాడు. ప్రేక్షకుల్ని బ్యాట్‌తోనే కాకుండా తన డ్యాన్స్‌తోను అలరిస్తున్నాడు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో షారూఖ్‌ఖాన్ నటించిన పఠాన్ మూవీలోని సాంగ్‌కి డ్యాన్స్‌చేసిన కోహ్లీ ఇండోర్వేదికగా మూడో టెస్టులోను స్టెప్పులు వేస్తూ కనిపించాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అదికూడా కేవలం 33.2 ఓవర్లలోనే టీమిండియా కుప్పకూలింది. 52 బంతులాడిని కోహ్లీ రెండుఫోర్లతో 22పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన ఆసీస్‌జట్టు 12పరుగులవద్దే ట్రావిస్ హెడ్ వికెట్‌నష్టపోయింది. తర్వాత 108వరకూ రెండో వికెట్ ఇవ్వలేదు. దాదాపు 32 ఓవర్లు వికెట్‌పడకపోవడంతో కెప్టెన్ రోహిత్ బౌలర్లను పదేపదే మారుస్తూ ఫీల్డింగ్‌లోనూ మార్పులుచేసాడు. కానీ ఫలితం రాకపోవడంతో అసహనంతో ఉన్నాడు. అదేసమయంలో స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న కోహ్లీ సరదాగా డ్యాన్స్‌చేస్తూ కనిపించాడు. అదికూడా పాటపాడుకుంటూ స్టెప్‌లు వేసాడు.





## మూడో టెస్టులో రాహుల్ ఔట్!

ఇండోర్: అందరూ ఊహించినట్లే జరిగింది. ఫామ్ లేమితో ఇబ్బందులు పడుతున్న టీమిండియా వైస్‌కెప్టెన్ రాహుల్‌ను మూడో టెస్ట్‌కు తప్పించారు. ఆతని స్థానంలో ఓపెనర్‌గా శుభ్‌మన్‌గిల్‌కు చోటిచ్చారు. దీనితోనెట్టింట మీమ్స్ సందడిపోరిగింది. హమ్మయ్య వెంకటేశ్‌ప్రసాద్ ఇక హ్యాపీ అంటూ నెటిజన్లు వ్యాఖ్యలుపోస్టుచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో తొలి రెండు టెస్టులు ఆడిన రాహుల్ మూడు ఇన్నింగ్స్‌లో కేవలం 27,17,ఒక్కటి చొప్పున పరుగులుచేసాడు. దీనితో తుదిజట్టునుంచి తప్పించాలన్న డిమాండ్లు బలవంగా వచ్చాయి. ముఖ్యంగా మాజీ పేసర్ వెంకటేశ్ జట్టు యాజమాన్యంపై తీవ్రస్థాయిలోనే విమర్శలు చేసాడు. ఎందరో ఆటగాళ్లు జట్టులోస్తానంకోసం ఎదురుచూస్తుంటే కెఎల్‌రాహుల్‌కు పదేపదే అవకాశాలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. గణాంకాలను సైతం బయటపెట్టారు. ఆకాశ్‌చోప్రా వంటి మాజీ ఆటగాళ్లు మాత్రం రాహుల్‌కు అండగానిలిచారు. కెఎల్‌రాహుల్‌ణు తప్పించారని తెలియగానే నెట్టింట మీమ్స్ వెల్లువెత్తాయి.



## మహిళాప్రీమియర్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్

ముంబయి: మహిళా ప్రీమియర్‌లీగ్‌ప్రారంభం సీజన్ నేపథ్యంలోముంబయి ఇండియన్స్ తమ కెప్టెన్‌పేరును ప్రకటించింది. టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు తెలిపింది. హర్మన్‌ప్రీత్ భారత మహిళాక్రికెట్‌జట్టులో కీలక సభ్యురాలిగా ఉండి మిథాలీరాజ్ తర్వాత కెప్టెన్సీ పగ్గాలు అందుకుంది. ఇటీవల ముగిసిన ఐసిసి మహిళా టి20 టోర్నీలో జట్టును సెమీస్‌వరకూ చేర్చింది. అదేవిధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 150 టి20లు ఆడిన తొలి మహిళాక్రికెటర్ కౌర్‌కావడం గమనార్హం. 20ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన హ్మర్మన్‌ప్రీత్ సుమారు దశాబ్దకాలంగా అన్ని ఫార్మాట్లలోనూ జట్టుకు వెన్నెముకగా నిలిచింది. ఆమె అందించినసేవలకు గాను అర్జున అవార్డు లభించింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీలో అడుగుపెట్టిన హర్మన్ ప్రపంచ మహిళా లీగ్‌లో కెప్టెన్‌గా కొత్త ఇన్నింగ్స్‌లోకి వచ్చింది. ముంబయి ఇండియన్స్ వమిళా జట్టు హెడ్‌కోచ్‌గా ఉన్న చార్లెట్ ఎడ్వర్డ్‌తోపలు మ్యాచ్‌ల్లో తలపడిన హర్మన్ మెంటార్ ఝులన్‌గోస్వామి ఉన్న జట్టుకు సారథ్యం వహించడం విశేషం. ఇక ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్రగురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రోహిత్‌కెప్టెన్సీలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ మహిలా కోచ్‌గా చార్లెట్ ఎడ్వర్డ్ అయితే బౌలింగ్‌కోచ్ మెంటార్‌గా ఝులన్‌గోస్వామి, బ్యాటింగ్‌కోచ్ దేవికా పల్షికార్, ఫీల్డింగ్‌కోచ్ లిడియా గ్రీన్‌వేలు ఉన్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో హర్మన్‌ప్రీత్‌తోపాటు నాట్ సీవర్‌బ్రంట్, అమేలియా కెర్, పూజావస్త్రాకర్, యాస్తికా భాటియా, హీథర్‌గ్రామం, ఇసాబెల్లె వాంగ్, ఆమంజోత్‌కౌర్ ధారా గుజ్జర్ సైకా ఇషాక్ హేలీ మాథ్యూస్, క్లోట్రయాన్, హుమైరా కాజీ, ప్రియాంక బాలా, సోనమ్ యాదవ్, నీలం బిస్త్, జింటిమణి కలితలున్నారు.


# వాణిజ్యం

## యాక్సిస్ బ్యాంకులో సిటీ బ్యాంకు విలీనం

ముంబై, మార్చి 1: భారత్‌లో ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజం సిటీ గ్రూప్ సేవలకు గుడ్‌బై చెప్పింది. తన బ్యాంకును యాక్సిస్ బ్యాంకులో విలీనం చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 120 యేళ్లుగా బ్యాంకింగ్ సేవలందిస్తున్న సిటీ బ్యాంకు ఇక పాత జ్ఞాపకంగా మిగిలి పోనుంది. తాజాగా నెలకొన్న ప్రపంచ పరిస్థితులతో పాటు ఇతర కారణాల వల్ల బ్యాంకు సేవల్ని నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సిటీ బ్యాంకు అకౌంట్ల కార్యకలాపాలు యాక్సిస్‌బ్యాంకులో కొనసాగనున్నాయి. భారత్‌లో నమ్మకం నుంచే మొదలయ్యే బ్యాంకింగ్ బిజినెస్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అనేక దేశ, విదేశీ బ్యాంకులు పోటీపడ్డాయి. వాటిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం సిటీగ్రూప్‌కు చెందిన సిటీబ్యాంకు ఒకటి. సిటీబ్యాంకు సేవల్నిఅందించేందుకు 1902లో కోల్‌కతాలోని కనక్ బిల్డింగ్ ఆఫీస్‌లో తన మొదటి బ్యాంకును ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి నిర్విరామంగా కార్యకలాపాలు కొనసాగిస్తూనేఉంది. అలా 120యేళ్లుగా సేవలందిస్తున్న సిటీ బ్యాంకు గత యేడాది భారత్‌లోని బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ సేవల నుంచి వైదొలగినట్లు అధికారిక ప్రకటన చేసింది. సిటీబ్యాంకును యాక్సిస్‌బ్యాంకుకు అమ్ముతున్నట్లు తెలిపింది. బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులు, అవసరమైన భారీ పెట్టుబడుల విషయంలో విలీనానికి సిద్ధపడినట్లు సమాచారం. తాజాగా యాక్సిస్‌బ్యాంకులో కుదిరిన ఒప్పందంలో భాగంగా భారత్‌లో తన కార్యకలాపాలను సిటీ బ్యాంకు పూర్తిగా ఆపేసింది. ఒక నివేదిక ప్రకారం రూ.11,603 కోట్లకు యాక్సిస్ బ్యాంకు కొనుగోలు చేసింది. మార్చి 1 నుంచి ఇండియాలో బ్యాంకు సేవల నుంచి తప్పు కుంది. సిటిబ్యాంకు అకౌంట్ నంబర్లు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు నంబర్లు, చెక్ బుక్‌లు, ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లలో ఎలాంటి మార్పు ఉండదు. ఎప్పటిలాగే కొనసాగుతాయి. సిటీ బ్యాంకు మొబైల్ యాప్, సిటీ బ్యాంకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు ఎప్పటిలాగే పనిచేస్తాయి. క్రెడిట్, డెబిట్ కార్డు రివార్డు పాయింట్లు కూడా ఎప్పటిలానే ఉంటాయి. సిటీ ఇండియా ద్వారా ఎవరైనా ఇన్సూరెన్స్‌పాలసీ తీసుకుని ఉంటే ఆ సేవలను ఇకపై యాక్సిస్ అందిస్తుంది. సిటీ బ్యాంకు వినియోగదారులు ఇకపై యాక్సిస్ బ్యాంకు ఏటిఎంలను వినియోగించుకోవచ్చు. సిటీబ్యాంకు ఏటిఎంల్లో ఉన్న ఉచితలావాదేవీ పరిమితులు యాక్సిస్ బ్యాంకు ఎటిఎంల్లోనూ కొనసాగుతాయి. సిటీ బ్యాంకు ఎన్నారై డిపాజిట్లపై పాత వడ్డీ రేట్లే వర్తిసాయి. కొత్త డిపాజిట్లకు మాత్రం యాక్సిస్ బ్యాంకు వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

## అదానీ షేర్ల ర్యాలీ

ముంబై, మార్చి 1: షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అతలాకుతలమైన అదానీ గ్రూపునకు భారీ ఊరట లభించింది. బుధవారం నాటి మార్కెట్‌లో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్ షేర్లు భారీగా పెరిగాయి. దీంతో అదానీ గ్రూప్ టర్నోవర్ ఏకంగా రూ.39వేల కోట్లు మేర పెరిగింది. అదానీకి చెందిన రెండో విలువైన స్టాక్ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్. ఇప్పటి వరకు మార్కెట్ కేపిటలైజేషన్‌లో రూ.4,277 కోట్లు జోడించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 10శాతం పెరిగి రూ.1,500 స్థాయికి చేరుకున్నాయి. వీటితోపాటు అదానీ గ్రీన్ ఎనర్జీ బుధవారం నాటి ట్రేడ్‌లో అదానీ గ్రూప్ మార్కెట్



విలువను రూ.39వేల కోట్ల నుంచి రూ.7.50 లక్షల కోట్ల మార్కుకు పెంచిన స్టాక్‌లలో ఉన్నాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్ సమయానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరులన 10శాతం పెరిగింది. గత రెండు రోజుల్లో ఈ షేరు 29 శాతం పెరిగింది. అదానీ పోర్ట్స్ రూ.4,277 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ రూ.3,841 కోట్లు, అదానీ పవర్, అదానీ విల్మార్, అంబుజా సిమెంట్స్ రూ.2-3 వేల కోట్లను గ్రూప్ మార్కెట్ విలువకు జోడించడం విశేషం. కాగా కంపెనీ అనుబంధ సంస్థ ముంద్రా అల్యూమినియం, ఒడిశాలోని కుట్రుమాలి బాక్సైట్ బ్లాక్ తవ్వకాలకు ప్రాధాన్య బిడ్డర్‌గా నిలిచింది. ఒడిషాలోని కలహండి, రాయగడ జిల్లాల్లో ఉన్న ఈ బ్లాక్‌లో మొత్తం 128 మిలియన్ టన్నుల భౌగోళిక వనరులు ఉన్నాయి. దీనికి సంబంధించిన ఒడిశా ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందింది. మరోవైపు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు అదానీ గ్రూప్ సింగపూర్, హాంకాంగ్‌లలో ఫిక్స్‌డ్ ఇన్‌కం రోడ్‌షోను నిర్వహిస్తోంది. దీనికి తోడు అదానీ గ్రీన్ ఎనర్జీకి సంబంధించి 800 మిలియన్ల డాలర్ల రుణ సదుపాయాన్ని పొందనుందన్న నివేదికలు పాజిటివ్‌గా మారాయి.

## మళ్లీ పసిడి పరుగులు

ముంబై, మార్చి 1: అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న కారణంగా మళ్లీ యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెరుగుతాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో గత రెండు వారాల్లో ఏకంగా 1400 రూపాయల మేర బంగారం ధర తగ్గింది. అయితే బుధవారం అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1825 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, దేశీయ మార్కెట్లో బంగారం విషయానికి వస్తే బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.100 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా నమోదైంది. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,600లుగా ఉండ గా, 24 క్యారెట్లు రూ.56,270గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విజయవాడలో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. బెంగళూరులో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,500లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాము లకు రూ.56,170గా ఉంది.




ఇక వెండి ధరలు కూడా కాస్త పెరిగాయి. బుధవారం వెండి ధర కిలోకి రూ.200 మేర పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.69,200లుగా ఉండగా, ఢిల్లీలో మాత్రం వెండి ధరల్లో ఎలాంటి మార్పు లేదు.

## నాలుగు నెలల కనిష్టానికి ఉత్పత్తి రంగం

న్యూఢిల్లీ, మార్చి 1: భారత తయారీ రంగ కార్యకలాపాలు ఈ యేడాది ఫిబ్రవరిలో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. ముఖ్యంగా పెరుగుతున్న రుణ వ్యయం, తయారీలో ఇన్‌పుట్ ఖర్చులు మరింత పెరగడం, విదేశాల నుంచి కొత్త ఆర్డర్‌లు ఓ మోస్తరుగా మాత్రమే పెరగడంతో గత నెలలో ఐహెచ్ఎస్ మార్కెట్ ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) స్వల్పంగా 55.3 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు జనవరిలో పిఎంఐ సూచీ 55.4 పాయింట్లుగా నమోదైంది. ఇది వరుసగా 20వ నెలలో 50 మార్కు కంటే ఎక్కువగా నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచీ 50 పాయింట్ల కంటే ఎగువన ఉంటే వృద్ధిగానూ, దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అయితే అధిక ద్రవ్యోల్బణం, దేశీయ డిమాండ్ మద్దతుతో తయారీ రంగం ఇంకా పటిష్టంగానే ఉంది. అంతకుముందు రోజు మంగళవారం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో జిడిపి వృద్ధి రేటు 4.4 శాతానికి పరిమితమైంది. సమీక్షించిన కాలానికి తయారీ రంగం ఎగుమతుల్లో బలహీనత కారణంగా 1.1 శాతం క్షీణించింది. కంపెనీలు డిమాండ్ పెరుగుదలపై సానుకూలంగా ఉన్నాఇయ. ముఖ్యంగా విదేశీ కొత్త ఆర్డర్లు పాక్షికంగా మాత్రమే పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ మార్కెట్ కొత్త వ్యాపార వృద్ధి కీలకం కానుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియన డి లిమా పేర్కొన్నారు.

## ట్విట్టర్‌కు పోటీగా బ్లూ స్కై

వాషింగ్టన్, మార్చి 1: ట్విట్టర్ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే దానికి పోటీగా మరో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'బ్లూ స్కై'ని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్లూ స్కై యాప్‌ను ఇప్పటికే ఆపిల్ ఐఒఎస్‌పై పరీక్షిస్తున్నారు. ఆపిల్ యాప్ స్టోర్‌లో బ్లూ స్కైని గుర్తించొచ్చు. గతేడాది ట్విట్టర్‌లో తన వాటాలను టెస్లా అధినేత ఎలాన్‌మస్క్‌కు విక్రయించేసిన జాక్ డోర్సే అప్పటి నుంచి బ్లూ స్కై అభివృద్ధిపై దృష్టిపెట్టారు. ట్విట్టర్ మాదిరే దీనికీ బ్లూ రంగు అద్దారు జాక్ డోర్సే జ. ఇది కూడా మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ కావడం గమనించాలి. యాప్ స్టోర్‌లో ఉన్నప్పటికీ, ఇన్విటేషన్ ఉన్నవారే దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుని వాడుకోవడానికి వీలుంటుంది. బీటా టెస్ట్ తర్వాత బ్లూ స్కై త్వరలోనే అందరికీ అందుబాటులోకి రానుంది. డీసెంట్రలైజ్డ్





సోషల్ మీడియా ప్రోటోకాల్‌గా దీన్ని డిజైన్ చేశారు. ఫిబ్రవరి 17న యాప్ స్టోర్‌లోకి వచ్చిన బ్లూ స్కై యాప్‌ను 2వేల మంది ఇన్ స్టాల్ చేసుకుని పరీక్షిస్తున్నట్లు తెలిసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, మార్చి 1: ఎనిమిది రోజుల వరుస నష్టాల నుంచి స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. టిసిఎస్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్ల సూచీల లాభాలకు దోహదం చేశాయి. బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతు కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 448.96 పాయింట్లు లాభపడి 59,411.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు పెరిగి 17,450.90 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాత్రమే నష్టపోయాయి. ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీ ఎయిర్ టెల్, కోటాక్




మహీంద్రా బ్యాంకు, విప్రో వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. తమ కంపెనీలో ఏడు రోజుల పాటు కొనసాగిన ఆదాయపన్ను విభాగ సోదాల్లో అధికారులు ఎలాంటి అవకతవకల్ని గుర్తించలేకపోయారని ప్యాకేజింగ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ యుఫ్లెక్స్ ప్రకటించింది. దీంతో సంస్థషేర్లు బుధవారం 7.96శాతం పెరిగి రూ.408.80 వద్ద నిలిచింది. సిటీ బ్యాంకుతో కుదిరిన డీల్ ముగిసిన నేపథ్యంలో యాక్సిస్ బ్యాంకు షేరు 2.40శాతం పెరిగి రూ.864.40 వద్ద నిలిచింది.

## ఆర్‌బిఐ వడ్డీరేట్లు మరింత పెంపు

### ఇండియా రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ, మార్చి 1: ఇప్పటికే ఆర్‌బిఐ రెపోరేటును విపరీతంగా పెంచింది. దీంతో మార్కెట్లో లిక్విడిటీ తగ్గింది. అయితే ఇక రేట్ల తగ్గింపు చివరి అంకానికి చేరుకుంటుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఆశలను అడియాశలు చేసే వార్త మార్కెట్లో చక్కర్లు కొడుతోంది. ఈ యేడాది ఫిబ్రవరిలో రికార్డు స్థాయికి వేడి చేరుకుంది.






ఎండాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు, వేడి గాలులు భారీగా పెరగడం కారణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని రేట్లపెంపుకు వెళ్ల వచ్చని తెలుస్తోంది. ఈ విషయంపై దేశీయ రేటింగ్ ఏజెన్సీ హెచ్చరికలు జారీచేసింది. గడచిన 122 సంవత్సరాల్లో ఈ వేసవి అత్యంత వేడిగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతలు గోధుమ ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. గోధుమ ధరల పెరుగుదల డిసెంబర్, జనవరిలలో రిటైల్ ద్రవ్యోల్బణంలో పదవ వంతుకుపైగా కారణంగా నిలిచింది. ద్రవ్యోల్బణం లెక్కించే బాస్కెట్లో ఈ ధరల భారం పెరగడం కారణంగా రెపో రేటును ఆర్‌బిఐ పెంచవచ్చని రేటింగ్ సంస్థ హెచ్చరించింది. 2023లో తొలి ఎంపిసి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు రేట్ల దూకుడు తగ్గించి కేవలం 0.25 శాతం రెపో రేటును పెంచింది. దీంతో రెపో రేటు 6.50 శాతానికి చేరుకుంది. ఇప్పుడు రేటింగ్ సంస్థ అందించిన వివరాలను చూస్తుంటే రానున్న సమావేశంలో పెంపు కొనసాగవచ్చని ఇండియా రేటింగ్ సంస్థ తెలిపింది. గోధుమలు, కూరగాయలు, పాల ధరలు పెరగడం ద్రవ్యోల్బణం పెరుగుదలకు దోహదపడనున్నట్లు అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ బాలికల హాస్టల్ లో తనిఖీలు...



పెనుగొండ, మార్చి 01 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం పెనుగొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ బాలికల హాస్టల్ లో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీమతి బూసి వినీత ఆకస్మిక తనిఖీలు నిర్వహించినారు, ఈ తనిఖీలలో భాగంగా బుసి వినీత స్వయంగా విద్యార్థులతో సమావేశమై సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి క్లాస్ రూమ్ ని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వారి యొక్క విద్యా బోధన మరియు హాస్టల్ సౌకర్యాలు భోజన సౌకర్యాలను, మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, వంటశాలలో బియ్యం బస్తాలను, బాత్రూములు తనిఖీ చేసినారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో క్లాస్ రూమ్ లో శానిటైజర్ చేయమని



సూచనలు ఇచ్చారు, అదేవిధంగా పాఠశాల యొక్క టీచర్స్ ను కూడా విద్యాబోధన గురించి సిలబస్ గురించి పరీక్షలలో ఉత్తీర్ణశాతం గురించి గురుకుల పాఠశాల హాస్టల్ ప్రిన్సిపాల్ ఎస్తేరు క్వీనీ తంతటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి, చైల్డ్ కమిషనర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ,వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాపీ వర్కర్స్ యూనియన్ డైమండ్ జూబ్లీ



నర్సాపురం ప్రభాతవార్త : నరసాపురంలో 60 ఏళ్ల క్రితం ఏర్పడింది .తాపీ పనివాళ్ల సంఘం యొక్క డైమండ్ జూబ్లీ ఉత్సవం అత్యంత ఉత్సాహంగా సాగింది. బుధవారం ఉదయం ఎన్టీఆర్ కాలనీలో గల తాపీ వర్కర్ల సంఘ భవనం నందు తాపీ పని వారల సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొంతమంది సీనియర్లకు సన్మానం చేశారు . ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బండారు పటేల్ రాజా నాయుడు లను ఘనంగా సత్కరించారు . బిల్డింగ్ వర్కర్స్ పని వారల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అడబాల ప్రకాష్ మాజీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ తాపీ పనివారల సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవ అభినందనలు తెలిపారు . 60 సంవత్సరాల డైమండ్ జూబ్లీ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని బండారు అన్నారు . తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా కార్మికుల లకు తగినన్ని ప్రోత్సాహక నిధులతో పాటు కార్మికుల కష్ట నష్టాలను తెలుగుదేశం పార్టీ గుర్తించి తగినన్ని విధాలుగా కార్మికులను ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని మాధవ నాయుడు అన్నారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అడబాల ప్రసాద్ సుంకర ఆదినారాయణ బొట్టు మేస్త్రి పోలిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

భీమవరం మార్చి1 ప్రభాతవార్త : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం భీమవరం పట్టణ కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది స్థానిక 38వ వార్డు లంక పేటలో గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ గ్యాస్ బండ భుజాన్ని ఎత్తుకొని నిరసన తెలియజేసి ధర్నా చేశారు ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు కాలంలో 400 రూపాయల గ్యాస్ బండ 1200 రూపాయలకు పెంచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు పెరుగుతున్న ధరలతోనూ ఒకవైపు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పట్టుచందంగా పదేపదే గ్యాస్ రేట్లు పెంచుతున్నారని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలపై ఎటువంటి భారాలు వేయబోమని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలపై అనేక రూపాల్లో బారాలస్తుందని బడా పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెడుతుందని ఆయన విమర్శించారు రాష్ట్రంలో ఉన్న జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను



వ్యతిరేకించకుండా కేంద్రం చెప్పినట్టు ప్రజలపై రాష్ట్రంలో కూడ వైసిపి ప్రభుత్వం కరెంట్ చార్జీలు బస్సు చార్జీలు చెత్త మీద పన్ను వేసి ఎడాపెడా ప్రజలను వాయిస్తున్నారని ఆయన తెలిపారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని లేకుంటే రానున్న కాలంలో ప్రజలు తగినగుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చలబోయిన వెంకటేశ్వరరావు డి త్రిమూర్తులు సోమేశ్వరం కొమరగిరి సాయమ్మ ఇమ్మానియేల్ రమేష్ కుమారి మరియమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గుదిబండగా గ్యాస్ ధరలు

## చిరు వ్యాపారులకు మోయలేని భారం

నరసాపురం - ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సామాన్యులపై బాదుడు కార్యక్రమం ప్రారంభించారు. కొన్ని వస్తువులపై జిఎస్టి తగ్గించినట్లు బడ్జెట్ సమయంలో ఎంతో హడావిడి చేసి ఇప్పుడు నెమ్మదిగా ఒక్కో వ్యవస్థపైనా పెంచుకుంటూ వెళుతున్నారు. తాజాగా ఇంటిలో వినియోగించే 14.2 కిలోల గ్యాస్‌పై రూ.50 లు వడ్డించింది. గడిచన రెండు సంవత్సరాల్లోనూ వెయ్యి రూపాయల మైలేజి దాటించి మోడి ప్రభుత్వం ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. అసలే వ్యాపారాల్లేక షాపు అద్దెలు, మున్సిపల్ పన్నులు, వృత్తి పన్నులు చెల్లించడం భారగంగా మారిన చిరు వ్యాపారస్తులకు హోటల్ వ్యాపారస్తులకు ఒకేసారి భారీగా వడ్డించింది. 19 కిలోల కమర్షియల్ సిలెండర్‌పై రూ.351లు వడ్డించి సత్తా చాటుకుంది. ఇంత పెద్దమొత్తంలో పెంచడాన్ని వ్యాపారస్థులు తీవ్రంగా దుయ్యబడుతున్నారు. లాభాలు రాకపోయినా రోజువారీ చీటీలు కట్టడంకోసం హాకర్ టిఫిన్ సెంటర్‌ల వారు చిరు వ్యాపారాలు చేసుకుని బతుకుతున్నారు.



వీరికి చెప్పలేనంత భారాన్ని కేంద్రం మోపింది. గ్యాస్ ధరలు దారుణంగా పెంచడాన్ని సిపిఎం సిపిఐ నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

# సుస్థిర అభివృద్ధి సాధనకు అంకితభావంతో పనిచేయాలి

**ప్రభాతవార్త-ఏలూరు :** స్పందనలో అందిన సమస్య మనదే అన్న దృక్పథం కలిగిన విధంగా అధికారులు పనిచేస్తే తప్పక సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి జీఎస్ఆర్ కెఆర్.విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఏలూరు ఆశ్రం ఆస్పత్రి మినీ ఆడిటోరియంలో ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లు, పోలీసు, క్షేత్రస్థాయి అధికారులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్పందన కార్యక్రమాల పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మానవ అభివృద్ధికి సంబంధించిన సుస్థిర అభివృద్ధి సూచీల సాధన కోసం ప్రతి ఒక్కరూ మనసు పెట్టి పని చేయాలన్నారు. ఏ పని ఎవరి కోసం చేస్తున్నాం, ఎందుకోసం చేస్తున్నామనే ఆత్మావలోకనం చేసుకోవాలని, నిజమైన అభివృద్ధి కోసం పని చేస్తున్న అవకాశం వచ్చినందుకు అదృష్టంగా భావించి ఇష్టంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ముందుగా ఎస్.డి.జి లక్ష్యాలను ఎందుకు పెట్టవలసి వచ్చింది, వాటి ఉద్దేశ్యాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని అన్నారు. ఏ రంగంలో అయితే వెనక్కి తగ్గమో, అక్కడ పురోభివృద్ధి సాదించేందుకు గట్టి ప్రయత్నాలు చేయాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు జోడించడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాకు సంబంధించి ఆయా ఇండికేటర్స్ లక్ష్యాలకు జిల్లా స్థాయి నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్యా, వైద్యం, తదితర రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా, అందరిని అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రధాన అజెండా అని ఆయన పేర్కొంటూ, ఇది రాష్ట్రంలో చక్కగా జరుగుతున్నదన్నారు. వివక్షతలకు తావులేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు.



పలు అంశాలను విశదీకరిస్తున్న సమయంలో గర్ల్ చైల్డ్ టాయిలెట్ అంశాన్ని వివరిస్తూ, రన్నింగ్ వాటర్ కానీ టాయిలెట్ కు వాటర్ సదుపాయం లేకపోతే ఆ బాలికలు స్కూల్ కు వెళ్లేందుకు వీలు ఉండదని, అలాంటి సమయంలోనే డ్రాప్ అవుట్ లు జరుగుతాయన్నారు. ఆ విధంగా గత 10 నెలల నుండి బియాండ్ ఎసెల్ ఏ గ్రీవెన్సెస్ పరిష్కార శాతాన్ని 2 శాతానికి తగ్గించామన్నారు. స్పందన వినతులపై జె.జీవన్, గ్రామ, వార్డ్ వాలంటీర్ ఎస్డిజిలపై అనూషా, క్వాలిటీ ఎడ్యుకేషన్ పై డా. విజయ దుర్గా, హెల్త్ ఇండికేటర్స్ పై శివశంకర్ బాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై గీతా రాణి, మహిళా అభివృద్ధిపై రోజా రాణి, స్థానిక సంస్థల ఎస్డిజిలకు సంబంధించి ప్రసాద్, పట్టణాభివృద్ధి, పారిశుధ్యంపై రవీంద్ర బాబు తదితరులు పవర్ పాయింట్ ద్వారా అవగాహన కలిగించారు. ఏలూరు జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ ఎస్.డి.జీ ల పై ప్రణాళిక శాఖ కార్యదర్శి విజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్, ఇతర రిసోర్స్ పర్సన్స్ వివరించిన అంశాలు అత్యంత విలువైనవని వాటిని గుర్తించి ఎస్డిజి సూచీల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, సబ్ కలెక్టర్లు ఆదర్ష్ రాజేంద్రన్, డిఆర్ఓలు ఏవిఎన్ఎస్.మూర్తి, కె.కృష్ణకుమారి, రెండు జిల్లాల ఆర్డిఓలు, జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహాసిల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు ఎమ్మెల్యే జిఎస్ నాయుడు

## కుమార్తె వివాహానికి విచ్చేసిన సీఎం జగన్





నిడదవోలు ప్రభాతవార్త : నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు కుమార్తె రిషప్షన్ వేడుకలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఉదయం 10:50 గం. లకు నిడదవోలు సబ్బ రాజుపేట వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంగణానికి చేరుకు నారు సీఎం జగన్మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు, జిల్లా కలెక్టర్ మాధవీలత,ఎస్పీ సుదీర్ కుమార్, సిఎం కు స్వాగతం పలికిన వారిలోజిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాల కృష్ణ, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, హెూం మంత్రి తానేటి వనిత, ప్రభుత్వ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, జెడ్పీ చైర్మన్ లు విప్పర్తి వేణుగోపాల్, కవురు శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఈ రూడా చైర్ పర్సన్ షర్మిలా రెడ్డి, ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎంపీ మర్గాని భరత్ రామ్, శాసన సభ్యులు జక్కంపూడి రాజా, తలారీ వెంకట్రావు, సత్తి సూర్యనారాయణ రెడ్డి, పలువురు శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు. అనంతరం సెయింట్ అంబ్రోస్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు డా సౌమ్యశ్రీ, వెంకట శివ తేజ లను ఆశీర్వదించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ఉ .11.50 గం. లకు తిరిగి హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.











నిడదవోలు లో శాసన సభ్యులు జీ. శ్రీనివాస నాయుడు కుమార్తె వివాహం అనంతరం జరిగిన రిసెప్షన్ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్ మాధవీలత .



నిడదవోలు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రం మాలిక



సీఎంతో సెల్ఫీ ఆ ఆనందం వేరబ్బా



సీఎం జగన్ స్వాగతించిన నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస నాయుడు

# అటు తెరమంచు...ఇటు వడగాల్పు

నరసాపురం - ప్రభాతవార్త : మార్చి మొదటి వారం ఇంకా గడవకముందే వడగాల్పు సత్తా చూపిస్తోంది. 12-2 గంటల మధ్యలో బయటకు రావాలంటే రెండు కోసుల్లు దూరం నడవాలంటే బండిపై 5 కిలోమీటర్లు వెళ్లాలంటే వడగాల్పునకు బయపడాల్సివస్తోంది. ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం నగరాలతోపాటు సముద్రతీరప్రాంతంలో కూడా వేడిగాలులు అప్పుడే పెచ్చిరిల్లాయి. చిత్రంగా రాత్రివేళ మాత్రం అర్ధరాత్రి దాటాక చలివేస్తోంది. ఉదయం 8 గంటల వరకు మంచుతెర వదలడంలేదు. దీంతో బయటకు వచ్చామా జబ్బుతో మంచాన పడ్డామా అన్నట్లుగానేవుంది. మంచు కారణంగా వరిచేలకు కూడా తీరని నష్టం



వాటిల్లుతోంది. చీడపీఢలు పెరగడంతోపాటు పాలుపోసుకునే ధాన్యపు డిప్పలు విడిపోయి వాడిపోతాయని రైతులు చెబుతున్నారు. మరోవైపు తెల్లవారుజాము నుండి మంచు ముంచెత్తడంతో ఆక్వా చెరువుల్లో చేపలు, రొయ్యలు కూడా ఆక్సిజన్ అందక చాలాచోట్ల తెట్టులా తేరుతున్నాయి. అటు మంచు ఇటు వడగాల్పు చిత్రమైన వాతావరణంతో ప్రజలు చిత్రహింసలు అనుభవిస్తున్నారు. తగ్గని జలుబు రొంప జ్వరాలు దగ్గులతో ఉసూరుమంటూవున్నారు. ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పరీక్షల ముందు పిల్లలు రోగాలబారినపడి అయ్యో పరీక్షలు ఎలాని బెంగపడుతున్నారు. రానున్న రోజుల్లో లెనినో వల్ల ఎండలు మరింత పెరుగుతాయని ఉష్ణోగ్రతలు తట్టుకోలేరని ఇప్పటికే హెచ్చరికలు జారీఅయ్యాయి.

# విజయదుర్గమ్మ వారి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన విజయదుర్గమ్మ వారి ఆలయ ప్రతిష్ఠా మహెూత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. మారిశెట్టి అంజన్‌కుమార్, ఉదయశ్రీ దంపతులచే కలశస్థాపనతో ప్రతిష్ఠా మహెూత్సవాలకు శ్రీకారం చుట్టారు. వీరంపాలెం శ్రీబాలాత్రిపుర సుందరి పీఠం ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి ఈమని శశికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం విశ్రాంత ప్రధానాధికారి దోర్భల ప్రభాకర శర్మ పర్యవేక్షణలో 11మంది వేద పండితులచే కార్యక్రమం జరిగింది. తొలుత గ్రామదేవత శ్రీగంగానమ్మ వారి దివ్య సన్నిధి నుంచి 300 మందికి పైగా ముత్తయిదువులు సప్త నదీ జలాలతో, మంగళ వాయిద్యాలతో శోభాయాత్రగా ఆలయానికి చేరుకున్నారు. దోర్భల ప్రభాకర శర్మ, ఈమని శశికుమార్‌లు ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని వివరించారు. ఆలయ నిర్మాణ కమిటి అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహన్‌రావు ఉపాధ్యక్షుడు కందులపాటి శ్రీనివాసరావు తదితరులతో కూడిన కమిటీ ఈ కార్యక్రమంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్ని రామసత్యనారాయణ, కేఎల్ఎన్.ధనకుమార్, వీర్రాజు, చందు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీరుద్ర సహిత



చండీహెూమం జరిగింది. ఈటీవీ ప్రవచన కర్త గౌర్రి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు.

## 11 మిలియన్ కిలోల పొగాకు పండే అవకాశం



జంగారెడ్డిగూడెం -ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని టుబాకో బోర్డు వారి ఆధ్వర్యంలో పొగాకు వేలం కేంద్రం(32) రెండులో 2022-23 వర్జీనియా పొగాకు పంట సీజన్‌కు టుబాకో బోర్డు 4686 హెక్టార్లలో ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకును పండించడానికి అనుమతించిందని వేలం కేంద్రం నిర్వహణాధికారి జె.సురేంద్రకుమార్ మంగళవారం ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. ఈ సీజన్ పొగాకు పండించుకోవడానికి 2680 మంది రైతులు 2930 బ్యారన్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ సీజన్‌లో ఈ కేంద్రం పరిధిలో 10.25 మిలియన్ కిలోల పొగాకు పంట పండే అవకాశం ఉందని బోర్డు నిర్ధారణ చేసిందని వివరించారు. ఈ సీజన్‌కు 11 మిలియన్ల కిలోల పొగాకు ఉత్పత్తి అయ్యే అవకాశం కనబడుతుందన్నారు. ఈ వేలం కేంద్రం పరిధిలో జంగారెడ్డిగూడెం, టి.నర్సాపురం, బుట్టాయగూడెం, కామవరపుకోట, జీలుగుమిల్లి, తెలంగాణా రాష్ట్రంలోని అశ్వారావుపేట మండలంతో మొత్తం ఏడు మండలాలతో 115 గ్రామాలకు విస్తరించి ఉందన్నారు. పొగాకు రైతులకు ఎరువులు టార్పాలిన్లు, పసుపు అట్టలు, లింగాకర్షక బుట్టలు, ఇన్‌పుట్స్‌ను సబ్సిడీపై బోర్డు ద్వారా అందజేశామన్నారు. బ్యాంకుల ద్వారా రైతాంగం పంట రుణాలు పొందారన్నారు. ప్రస్తుతం రైతులకు పంట సస్యరక్షణతో పాటు గ్రేడింగ్ విధానంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మార్చి 2వ తేదిన జీలుగుమిల్లి సీటీఆర్ఐ కేంద్రదంలో పొగాకు రైతులకు వర్క్ షాపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టుబాకో బోర్డు అధికారులు, సీటీఆర్ఐ శాస్త్రవేత్తలు పాల్గొంటారని, ఆక్షన్ సూపరింటెండెంట్ సురేంద్రకుమార్ తెలిపారు.

## చిట్టూరి రాంబాబు మృతి టీడీపీకి తీరని లోటు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిట్టూరి రాంబాబు మంగళవారం సాయంత్రం మృతి చెందారు. జంగారెడ్డిగూడెం పట్టణ, మండల పార్టీ నాయకులు బుధవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పార్టీ కండువా వేసి నివాళులర్పించారు. రాంబాబు మృతికి సంతాపం తెలిపిన వారిలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, పార్టీ నాయకులు మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రామ్‌కుమార్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, షేక్ ముస్తఫా, నంబూరి రామచంద్రరాజు, కుక్కల మాధవరావు, తూటికుంట రాము, కొండ్రెడ్డి కిషోర్, అల్లూరి రామకృష్ణ, అల్లూరి ప్రసాద్, ముళ్ళపూడి శ్రీను, తూటికుంట దుర్గారావు, భోగవిల్లి రత్నాజీ, ఎలికే ప్రసాద్, పగడం దినేష్ తదితరులు ఉన్నారు.

## దివ్యంగునికి వీల్ చైర్ అందచేసిన జనసేన

తణుకు – ప్రభాత వార్త : తణుకు పట్టణం 2వ వార్డ్ కు చెందిన నక్క వెంకటేశ్వరరావు కుమారుడు నక్క మను అనే దివ్యాంగుడుకి తణుకు పట్టణం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ ఆర్థిక సాయంతో తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ద్వారా వీల్ చైర్ అందజేశారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ ,తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు, ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి కేశవ, నాలుగో వార్డ్ జనసైనికులు పవన్ కుమార్, మహమ్మద్ రియాజ్, చింతపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతం గోదావరి బ్రిడ్జి వద్ద బస్టాండ్ నిర్మించాలని విజ్ఞప్తి.

పెనుగొండ, మార్చి 1 ప్రభాత వార్త: పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలోని గోదావరి వంతెన వద్ద బస్టాండ్ నిర్మించాలని పరిసర గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధాన రహదారి ఒక వైపు రావులపాలెం, విశాఖపట్నం వెళ్ళుటకు మరొకవైపు ఏలూరు, విజయవాడ వెళ్ళుటకు పెనుగొండ మండల ప్రజలు సిద్ధాంతం గోదావరి వంతెన వద్దకే రావాలని, ఆ సమీపంలో బస్టాండ్ లేకపోవడం వలన ప్రయాణం చేయుటకు అనేక ఇబ్బందులు పడుతున్నామని,ప్రతినిత్యంతో వేలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉండటం వలన బస్టాండ్ లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని, రానున్న వేషవికాలం దృష్టిలో పెట్టుకుని ఇక్కడ బస్టాండ్ నిర్మించాలని పెనుగొండ మండలం ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి గోదావరి వంతెన సమీపంలో బస్టాండ్ నిర్మించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టీడీపీ అన్న కాంటీన్ వద్ద అన్నదానం



అత్తిలి – ప్రభాత వార్త ::తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీన్ లో 169వ రోజు హైదరాబాద్ వ్యాస్తవ్యులు కొమ్మాజోస్యుల వెంకట పార్థసారథి సహకారంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు,కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ,మాజీ ఏ.ఎమ్.సి.చైర్మన్లు దానం బాబ్జి,పోలిశెట్టి చంటి,అత్తిలి పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినీడి శ్రీనివాస రావు,,కానగాని హనుమంతరావు,బోడపాటి సూర్యచంద్రరావు,బొంతు నాగార్జున,చల్లా వెంకట రమణ చేకూరి రవి,బలుసు వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు

నిడదవోలు మార్చి–1 ప్రభాతవార్త : నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్న పర్యటన సందర్భంగా సి.పి.యం జిల్లా నాయకులు జువ్వల రాంబాబు,మహాసేన నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రకాష్, తూర్పుగోదావరి జిల్లా APTF ప్రధాన కార్యదర్శి పి.సువర్ణ రాజులను ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కి నిడదవోలు పోలీసులు తరలించారు.

### ఎమ్మెల్యే బాలరాజును పరామర్శించిన ఎం.పీ శ్రీధర్

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సత్వరమే కోలుకొని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. పోలవరం ఎమ్మెల్యే బాలరాజును బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో బుధవారం ఆయన పరామర్శించారు. ఆయన ఆరోగ్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఎం.పీ శ్రీధర్ వెంట వైసీపీ నాయకులు ఉన్నారు.

## శాశ్వత అన్నదాన ట్రస్ట్ కు 2లక్షలు విరాళం





ద్వారక తిరుమల ప్రభాతవార్త: ద్వారకా దీశుని ఆలయ శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు 2 లక్షల 2 వెయ్యి 232 విరాళాం సమకురింది. భీమవరం గ్రామానికి చెందిన వంగల వెంకట్రావు దంపతులు,1లక్ష 2వేల 116/– జోగన్న పాలెం కు చెందిన బలుసు పుల్లయ్య, 1లక్ష 2వేల 116/–అందించారు.సోమవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ ఆఫీసు వద్ద శాశ్వత అన్నదాన ట్రస్ట్ కు విరాళాన్ని సమర్పించారు. అధికారులు అన్నదాన పత్రం స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట పూజలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన శ్రీ గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు మొదటి రోజైన బుధవారం ఉదయం పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా వేద పండితులు వేదమంత్రాలు ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అలాగే విగ్రహ ప్రతిష్ట అనంతరం అభిషేకం, పూర్ణహుతి, అన్న సమారాధన కార్యక్రమాలు, విశేషా పూజా కార్యక్రమాలు ఈ మూడు రోజులు అత్యంత వైభవంగా జరగనున్నాయి. కావున భక్తులందరూ కూడా ఈ మూడు రోజులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

### బాలికపై అత్యాచారం చేయటానికి ప్రయత్నం చేసిన 5 గురి పై పోస్కో కేసు నమోదు

ద్వారకాతిరుమల ప్రభాతవార్త : మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం పాల్పడిన వారి పై కేసు నమోదు చేసినట్లు ద్వారకాతిరుమల ఎస్సై సుదీర్ తెలిపారు. పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 80/2023 పోస్కో యాక్ట్ ను నమోదు పరిచినట్లు.బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు పై ఐదుగురు వ్యక్తులపై ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ నందు కేసును నమోదు చేసి చట్టప్రకారం విచారణ జరిపి ముద్దాయిలపై చర్య తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

### మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన బీజేపీ బృందం



తణుకు – ప్రభాత వార్త :కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ను తణుకు పాతూరు లో ఉన్న నెంబర్ 1,5స్కూల్లో తణుకు బిజెపి బృందం పరిశీలించి అక్కడ జరుగుతున్న భోజన సదుపాయాలను విద్యార్థులను, వంట ఏజెన్సీ వారిని,టీచర్ల ను అడిగి తెలుసుకున్నారు వండిన వంటలు, వంటశాలను త్రాగునీటి వసతిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు పరిశుభ్రంగా క్వాలిటీ గా అందించాలని బృందం వారు సూచించారు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, తణుకు టౌన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు పెద్దమల్లు అవినాష్ కాంత్,బి. నాగరాజు, ఉపాధ్యక్షులు కట్టా సతీష్, టౌన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కిరణ్మయి బిజెపి నాయకులు పేకెటి రామారావు పాల్గొన్నారు ఈ బృందం వెంట స్కూలు హెచ్ఎం. హరిబాబు,రుద్రమదేవి, టీచర్లు పాల్గొన్నారు.

### జగనన్న గృహ నిర్మాణానికి ఐదు లక్షలు, టి డ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలి




ఉండి, మార్చి 1 ప్రభాత వార్త : జగనన్న గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 2 న విజయవాడలో జరుగనున్న మహాధర్నా విజయవంతం చేయాలని సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు కోరారు.బుధవారం ఉండి సీపీఐ కార్యాలయం నందు మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 1.80 లక్ష రూపాయలు పెరిగిన గృహ నిర్మాణ సామాగ్రి ధరలతో ఎంతమాత్రం నరిపోక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా జగనన్న గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని, టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలని, డిమాండ్ చేశారు. ఇసుక, సిమెంటు, ఇనుము ఉచితంగా లబ్ధిదారులకు అందజేయాలని కోరారు, .పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలకు ఇవ్వాలని కోరుతూ ఈనెల 2 న విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాధర్నాలో జగనన్న, టిడ్కో గృహాల లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీపీఐ నాయకులు సనపల శ్రీను, కోన గొల్లయ్య, పతివాడ గణపతి, షేక్ బాజీ, కొండ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోదండ రాముని ఉత్సవాలు

### నృత్య గాన కళాకారులకు సత్కారం

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం మెయిన్ రోడ్డు కుమ్మరివీధి రామాలయంలో కోదండ రామస్వామి వార్ల పునః ప్రతిష్టాపన ఉత్సవాలు గత మూడురోజుల నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నరసాపురం పట్టణానికి చెందిన ఆది పరాశక్తి నృత్య నికేతనం సంస్థ వి అనంతలక్ష్మి శిష్య బృందంచే ఏర్పాటు చేసిన శ్రీ రామ కీర్తన వైభవ కూచిపూడి నృత్యాలు, మోదుమూడి సుధాకర్ బృందం చేసిన గాన కచేరి అందరినీ అలరించింది. విశేష అతిథిగా డీఎస్పీ







రవి మనోహరాచారి పాల్గొని ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు. ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. కొవ్వలి రామ్మోహన్ వంటి వ్యక్తులు అందిస్తున్న సేవలు వల్ల ధర్మం పరిరక్షింపబడుతుందని అన్నారు. అనంతరం డిఎస్పీ మనోహరాచారితో పాటు అనంతలక్ష్మి, సుధాకర్ లను ఆలయ కమిటీ తరుపున ఘనంగా సన్మానించారు. పాలంకి మోహన్, ప్రసాద్, కడిమిల్ల ప్రసాద్, పేరాల మోహన్, కోట్ల రాజా, కోటిపల్లి వెంకటేశ్వరరావు, దొరయ్య, సంకు భాస్కరనాయుడు, బ్రహ్మానందం, గుడివాడ ప్రభాకరరావు, నెక్కంటి సుబ్బారావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమాలను మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని సందర్శించి రామ్మోహన్ ను అభినందించారు ఆలయంలో పూజలు జరిపారు.

## ఉన్నోడికి చేస్తేకాదు ముఖ్యమంత్రి పేదోడికి చెయ్యాలి





పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు నియోజవర్గంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి. కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు పట్టణం 30వ వార్డు లో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను నమోదు చేసు ఉన్నారు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలసి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానా యుడు వార్డులో ప్రచారం చేశారు. వైయస్సార్ పార్టీ పాలనలో ప్రజలు అన్ని విధాలా నష్టపోయారన్నారు. మున్సిపాలిటీల్లో ఏ ఒక్క పని జరగడం లేదని దోమలు పందులు కుక్కలు వల్ల ప్రజల జీవనం దుర్భరంగా మారింది అన్నారు.

## శ్రీసరమ్మ పేరంటాలు తల్లి తిరు నాళ్ళ మహోత్సవాలు

లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 1....లింగపాలెంలో ఈరోజు నుండి అంగరంగవైభవంగా ప్రారభం కానున్న శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి తిరునాళ్ళ మహోత్సవాలు మార్చ్ ఒకటవ తేదీన బుధవారం రాత్రి నుండి మార్చ్ 5వ తేదీ వారం వరకు డప్పులు డాన్సులతో, విచిత్ర వేషాలతో, మేళ తాళములతో, కోలాటములతో అమ్మవారి ఊరిగింపు మార్చి ఆరవ తేదీన సోమవారం మధ్యాహ్నం గంటలకు అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం మార్చ్ ఆరవ తేదీ నుండి రాత్రి నుండి మార్చు 12వ తేదీ వరకు ఆదివారం రాత్రి వరకు ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు మార్చి 13వ తేదీన సోమవారం ఉదయం11.00 గంటలకు అన్న సమారాధన..కార్యక్రమం ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేకపూజాకార్యక్రమాలు జరుగుతాయని కావున శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి తిరునాళ్ళ మహోత్సవాలకుయావన్మంది భక్తులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీసరమ్మ పేరంటాలు తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేసారు.

# మార్టేరులో అత్యవసర చికిత్సా క్లినిక్



పెనుమంట్ర ప్రభాతవార్త : పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరు లో ప్రసిద్ధ ఆర్థోపెడిక్ సర్జన్ డా. తేతలి దశరథరామారెడ్డి (యశోదా హాస్పిటల్స్, హైదరాబాద్) చేతుల మీదుగా శ్రీ కృష్ణ ఎమర్జన్సీ క్లినిక్ ప్రారంభింపబడింది. అనుభవజ్ఞులైన వైద్యులు డా. పులగం కళ్యాణ్ రెడ్డి మరియు డా.పులగం హనూషారెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహింపబడే ఈ ఆధునిక క్లినిక్, మార్టేరు పట్టణం, పరిసర గ్రామప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని రామారెడ్డి అన్నారు ఈ సందర్భంగా ప్రారంభకులు డా. దశరథరామారెడ్డి మాట్లాడుతూ ఏదేని ప్రమాదం సంభవించిన సమయాల్లో లేదా హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అత్యయిక పరిస్థితులలో, వైద్య పరిభాషలో 'గోల్డెన్ అవర్' అనబడే ప్రప్రథమ గంట సమయంలో తగిన అత్యవసర చికిత్స అందించడం అతి ముఖ్యమన్నారు. అటువంటి అత్యవసర చికిత్స, అవసరమైనచో మెరుగైన తదుపరి వైద్యంకోసం మరిన్ని సౌకర్యాలుగల పెద్ద హాస్పిటల్ కు బాధితులను పంపి ఆదుకోవడంలో ఈ ' శ్రీ కృష్ణ ఎమర్జన్సీ క్లినిక్' తోడ్పడుతుందని అన్నారు

## విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి పై అవగాహన కౌన్సెలింగ్

నరసాపురం ప్రభాతవార్త : నర్సాపురం స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నర్సాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఐసిటిసి సెంటర్,హౌఅడలిసెంట్ ఫ్రెండ్లీ హెల్త్ క్లినిక్ హౌనర్సాపురం గౌతమి స్కూల్ 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షల ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశం పై అవగాహన కౌన్సిలింగ్హౌనిర్వహించడం జరిగింది.హౌగౌతమి విద్యాసంస్థలో పదవ తరగతి విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వక్తగా నరసాపురం ప్రభుత్వాసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ జి. జేసు ప్రసాద్ బాబు విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు శారీరిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోవలని, పరీక్ష సమయంలో అధిక ఒత్తిడికి గురవకుండా ఉండటానికి గల సలహాలు సూచనలు చేశారు. పరీక్ష ఒత్తిడిని ఎదుర్కోవటానికి చదువుకొనుటకొరకుహౌ విద్యార్థులుహౌటైమ్ మేనేజ్మెంట్ చేసుకోవాలి,హౌఅలాగే మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం మంచిదిహౌ,హౌరాత్రి 10 గంటలకు నిద్రపోవడం మంచిదిహౌహౌ,హౌవేకువ జమునే లేచి చదువుకోవడం మంచిదిహౌ,హౌప్రతిరోజూ ఒకే సమయంలో తినడం మరియు నిద్రపోవడం మంచిది,హౌసమతుల్య ఆహారం తినడం,హౌప్రతి రోజు రెండు ఎండు ఖర్జూరం రాత్రి పుట నీళ్ళల్లో నానబెట్టుకొని ఉదయం పూట తినుట వల్ల ఫైబర్ అధికంగా ఉంటుంది,హౌవ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది,హౌరక్తం వృద్ధి అవుతుంది,హౌమెదడు చురుకుగా పనిచేస్తుంది. ఉడకపెట్టిన కోడి గ్రుడ్డు, ,పాలుహౌ,హౌతాజా పండ్లు,హౌకూరగాయలు,హౌతృణధాన్యాలు,హౌధాన్యాలు తీసుకోవడం మంచిది,హౌ జంక్ ఫుడ్స్హౌహౌ తినకుండా ఉండడం మంచిదిహౌ,హౌప్రతి రోజు కనీసం 20 నిమిషాలు వ్యాయామం గాని లేదా ఆటలు ఆడడం మంచిది,హౌ15 నిమిషాలు మేడిటేషన్ అంటే మౌన ధ్యాన సమయం చేస్తే మంచిది అప్పుడు మనసుకు ప్రశాంతంగా ఉంటుంది అని తెలియజేశారు లివిద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఆరోగ్యాన్ని కూడా కలిగి ఉండాలి గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ చిన్నమిల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థుల కోసం ఇటువంటి అవగాహన సదస్సులను నిర్వహించడం హర్షణీయమని తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. నర్సాపురం పట్టణ ఉపాధ్యక్షురాలు ఆర్. రాణి మాట్లాడుతూ గతంలో మన రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో కొంత మంది విద్యార్థులు పరీక్షల ఒత్తిడి తట్టుకోలేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని అలాంటి ఇబ్బంది పడకుండా వుండటం కోసం నర్సాపురం పట్టణ కమిటీ పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి కె.మనస్విని, ఈ.సన, ఫణి కుమార్, అరవింద్ రెడ్డి, అనిల్ కుమార్, కె.డి.ఎస్. వర్మ, ధనుంజయ్ మారుతి, తదితరులు పాల్గొన్నారు

# 12 కేసులలో 5 గురు అరెస్ట్

తణుకు – ప్రభాత వార్త ::తణుకు రురల్, అత్తిలి, ఇరగవరం పోలీస్ స్టేషన్లకు సంబంధించి 12 దొంగతనం కేసుల్లో అయిదుగురు నిందితులను తణుకు పోలీసులు అరెస్ట్ చేసారు .తణుకు రురల్ తణుకు రురల్ ఎస్సై కె.గుర్రయ్య. తెలిపిన వివరాలప్రకారం పెరవలి మండలం వెంకట్రాయపురం గ్రామానికి చెందిన యడ్ల శ్రీనివాస్ నిర్మాణంలో ఉన్న ఇంటి ఆవరణలో వాటర్ మోటార్లను అపహరించుకు పోతున్నాడు. ఈ విధంగా అతని వద్ద తణుకు రురల్, అత్తిలి, ఇరగవరం పోలీస్ స్టేషన్లకు పరిధిలో 10 కేసు లకు సంబంధించి 13 వాటర్ మోటార్లు స్వాధీనం చేసుకున్నారు. తణుకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసుల్లో నాలుగు బ్యాటరీలు, రెండుమేకలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తేతలి గ్రామానికి చెందిన వజ్జిపర్తి రామదుర్గాప్రసాద్, వడ్లూరు గ్రామానికి చెందిన రెడ్డి కృష్ణ, దేవరపు రవి, సత్యవాడ గ్రామానికి చెందిన అగ్రహారపు దుర్గాప్రసాద్ లను అరెస్ట్ చేశారు. మొత్తం 12కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 2 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కేసుల్లో సహకరించిన ఎస్సై గుర్రయ్య, కానిస్టేబుళ్లు అక్బర్, ఆన్వర్ ,మహేష్, మాధవ్ లను తణుకు సిఐ సీహెచ్ ఆంజనేయులు ఆభినందించారు.




## తోకపేట అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ



పెనుమంట్ర, మార్చి- 01, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు తోక పేట అంగన్వాడీ కేంద్రాలైన కోడ్ నెంబర్- 40, 41 లను కర్రీ అనురాధ జోగిరెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న హారపదార్థాల నాణ్యతను పరీక్షించారు. పిల్లలతో మాట్లాడుతూ మీకు అన్ని పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గర్భిణీలకు మరియు చిన్న పిల్లలకు పోషకాహారం అందించేందుకు అంగన్వాడి కేంద్రాలకు అధిక ప్రోటీన్ విలువలు గల ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఆహార పదార్థాలు సక్రమంగా చిన్నపిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందాలని సూచించారు, గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యతమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేసి పిల్లలకు వడ్డించే ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఏ యజ్ఞకుమారి, కే ధనలక్ష్మి, హెల్పర్లు వి సాయి లక్ష్మి, ఏ మోహన్ సంతోషి పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం



**నిడమర్రు, మార్చి 1, ప్రభాతవార్త :** విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా తీర్చిదిద్దడమే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని అడవికొలను జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. బైజూస్ యాప్ విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురానున్నదన్నారు. తరగతి గదిలో అర్థం కాని అంశాలను బైజూస్ ద్వారా పునశ్చరణ చేసుకోవచ్చన్నారు. ట్యాబ్‌లను వినియోగించుకుని ఉన్నతంగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సోమనాదేశ్వరస్వామిని దర్శించిన ఎమ్మెల్యే వాసుబాబు



**ఉంగుటూరు (నిడమర్రు), మార్చి 1, ప్రభాతవార్త :** ఉంగుటూరు మండలం వెల్లమిల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఉమాసోమనాదేశ్వరస్వామి వారిని బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) దర్శించుకున్నారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆయన ఆలయానికి విచ్చేశారు. నీ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపిలో పనిచేసే వారికి సరైన గుర్తింపు ఉండడం లేదు
## వాడపల్లి రాధాకృష్ణ



కొయ్యలగూడెం, మార్చి-01, ప్రభాతవార్త: మండలంలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన వారికి సరైన గుర్తింపు ఉండడం లేదని తెలుగు రైతు జిల్లా కార్యదర్శి వాడపల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలం మంగపతి దేవిపాలెంలో వాడపల్లి రాధాకృష్ణ పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన సోదరుడు వాడపల్లి నాగార్జున తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా సంవత్సర కాలం పని చేశారని ప్రమాదవశాత్తు ఆయనకు గుండెపోటు రావడంతో మరణించారని అన్నారు. అప్పటినుండి మండల అధ్యక్షుని పదవి ఖాళీగా ఉంటుందని, ఆ పదవిని సానుభూతిపరంగా తమ కుటుంబంలోని ఒకరికి అయినా వాడపల్లి రాధాకృష్ణ అను నాకు మండలంలోని ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధ్యక్ష పదవిని ఇవ్వాలని సానుభూతిపరంగా తెలపడంతో గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బోరగం శ్రీనివాస్ ను కలసినట్లు తెలిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ని కలవమని శ్రీనివాస్ తెలపడంతో ఆయనను కూడా కలవడం జరిగిందని అన్నారు. ఇంతలో వివిధ పత్రికలలో మండల పార్టీ అధ్యక్షులుగా మండలానికి చెందిన ఒకరిని నియమించారని వార్తలు రావడం జరిగిందని అన్నారు. తనకు తెలుగు రైతు జిల్లా కార్యదర్శి పదవిఇచ్చారని, ఆ పదవికి తాను అవసరమైతే రాజీనామా చేస్తానని, పార్టీలోనే కొనసాగుతానని, పత్రికల్లో వచ్చిన సమాచారాన్ని తిరస్కరిస్తున్నామని రాధాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సుధాగాని సత్యనారాయణ, ఉప్పటి వెంకటేశ్వరావు, మాజీ ఎంపీటీసీ గరికపాటి సత్యనారాయణ,కంచి వరదరాజు, చాంద్ర కొండయ్య,వాడపల్లి బాబి , ఇళ్ల నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్లో ఘనంగా సైన్స్-డే



పెనుమంట్ర, ఫిబ్రవరి-28, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు వివేకానంద పాఠశాలలో మంగళవారం సైన్స్-డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గత రెండు రోజులు నుండి సైన్స్-డే సందర్భంగా తయారు చేసిన ప్రాజెక్ట్ రిపోర్టులనను మంగళవారం సమావేశంలో వివరించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా గుండె ఎలా పనిచేస్తుంది? మెదడు ఎలా పనిచేస్తుంది? సెతస్కోప్ ఎలా పనిచేస్తుంది? చెక్ చేసి చూపించారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు ముందే వీరి ప్రయోగాలు చేసి చూపించారు. సైన్స్-డే సందర్భంగా స్కూల్ అంత విద్యార్థులు తల్లిదండ్రులు రోజంతా సందడి వాతావరణం నెలకొంది. కరస్పాండెంట్ గుడిమెట్ల రామరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి చే వాళ్ళ చేసిన ప్రాజెక్టును వివరించారు. బాగా చేసిన విద్యార్థులును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొనాల శ్రీనివాస రెడ్డి, టీచర్లు తులసి, భారతి, కిరణ్మయి, భ్రమరాంబ, రాజీ, స్పందన, రమ్య, రూప, కరుణ, అరుణ, పెద్దిరాజు, యశ్వంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.


## అభయాంజనేయ స్వామి దర్శించుకున్న జనసేన పార్టీ ఇన్సర్చ్ జుత్తిగ నాగరాజు

ఉండి ,మార్చి 1.ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆరేడు గ్రామంలో ఏం చేసి ఉన్నా శ్రీ అభియ ఆంజనేయ స్వామి నీ ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .గత తొమ్మిది రోజులుగా అభయాంజనేయ స్వామి 52వ వార్షికోత్సవమహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు .ఈ అఖండ సమారాధన కార్యక్రమానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు .భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు .ప్రజలంతా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు .రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఉండి నియోజకవర్గం లో విజయ డంక మోగించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఉండి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు ,కాళ్ల మండల పార్టీ అధ్యక్షులు ఏరు బండి రామాంజనేయులు ,పాలకోడేరు మండలం పార్టీ అధ్యక్షులు గాదం నానాజీ ,ప్రధాన కార్యదర్శులు పోలిశెట్టి బ్రహ్మానందం ,గేదల నరసింహులు ,కార్యదర్శిలు కుచ్చు శివకృష్ణ ,మంచె0సత్యనారాయణమూర్తి ,పోతుల లక్ష్మీనారాయణ ,పిచ్చుకల సత్యనారాయణ ,పిప్పిరిసెట్ సుబ్బారావు ,ఏలూరు సత్తిరాజు ,కే శివ ,కార్యదర్శులు సంయుక్త కార్యదర్శి గ్రామ పార్టీ జన సైనికులు పాల్గొన్నారు .

## "ఉద్యోగ మేళ "లో ఆరుగురు ఎంపిక

గణపవరం మార్చి 1ప్రభాతవార్త : అపోలో ఫార్మసీ, మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జవహర్ నాలెడ్జ్ సెంటర్ గణపవరం వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 6 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ఎంపికైన అభ్యర్థులకి నెలకు 11 వేల రూపాయలు వేతనం ఉంటుందని ఆమె అన్నారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు కళాశాల జెకెసి కోఆర్డినేటర్ పి మధురాజు, కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అక్కిరాజు, ఐ వి ఎల్ ఆర్ కే ప్రసాద్ లను కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి అభినందించారు. భవిష్యత్తులో జరిగే క్యాంపస్ ఇంటర్వ్యూలో కళాశాల నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక అవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి వి వి చిన సత్యనారాయణ, అధ్యాపక, అధ్యాపకు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకున్న అనితమ్మ



జీలుగుమిల్లి, మార్చి-01, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసియున్న శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ఏలూరు పార్లమెంటు సభ్యులు కోటగిరి శ్రీధర్ బాబు సోదరి అనితమ్మ బుధవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈమెకు ఆలయ కమిటీ చైర్మన్ చాట్రాతి భవాని శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనితమ్మ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిట్టి బొమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి.


ఉండి ,మార్చి1 ప్రభాతవార్త : ఎమ్మెల్యే రామరాజు . మండల పరిధిలోని ఉణుదుర్రు గ్రామం లో ఏం చేసియున్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమం లో రామరాజు బుధవారం పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునర్ ప్రతిష్ట చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉణుదుర్రు గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు వీర రాఘవులు ,పార్టీ సీనియర్ నాయకులు జుత్తిగ శ్రీనివాస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బోర్డర్ ఎస్ఈబి చెక్ పోస్ట్ సీఐ మణికంఠ రెడ్డి బదిలీ



జీలుగుమిల్లి, మార్చి-01, ప్రభాతవార్త: మండలంలోని తాటియాకులగూడెం రాష్ట్ర సరిహద్దు ఎస్ ఈ బి రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ సీఐ మణికంఠ రెడ్డి మచిలీపట్నం ఎస్ ఈ బి చెక్ పోస్ట్ కు బదిలీ అయినట్లు ఆయన బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా రేషన లైజేషన్లో ఈ బదిలీ జరిగినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ చెక్ పోస్ట్ కు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఇన్చార్జిగా వ్యవహరించినట్లు తెలిపారు. ఇక నుండి ఎస్ ఐ స్థాయి అధికారి ఫణి భాస్కర్ జీ ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఇప్పటివరకు చెక్ పోస్టులో విధులు నిర్వహించిన ఎస్సై ఎల్ రమాదేవి .ఏలూరు ఇంటిలిజెన్స్ వింగుకు బదిలీ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తనకు విధి నిర్వాహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# కంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నిడమర్రు, మార్చి 1, ప్రభాతవార్త :** కంటి సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెదనింద్రకొలను సొసైటీ చైర్మన్ దాట్ల శివ వర్మ అన్నారు. బుధవారం మండలంలోని పెదనింద్రకొలను సొసైటీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత శిబిరాన్ని సొసైటీ చైర్మన్ శివ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిలో ఏ చిన్నపాటి సమస్య వచ్చినా వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని, లేకుంటే చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైద్య నిపుణులు 165మంది రోగులకు కంటి పరీక్షల చేశారు. వీరిలో 160మందికి కళ్ళజోళ్లు అవసరంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, కైతేపల్లి భీమేష్, సొసైటీ సభ్యులు పేపకాయల ఆంజనేయులు, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోమనాదేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠలో జనసేన ధర్మరాజు



**ఉంగుటూరు (నిడమర్రు), మార్చి 1, ప్రభాతవార్త :** ఉంగుటూరు మండలం చినవెల్లమిల్లి ఎరామంలో శ్రీపంచాయతన సహిత మరకత లింగ సహిత శ్రీఉమాసోమనాదేశ్వరస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో బుధవారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయన వెంట జనసేన నాయకులు పొత్తూరి కృష్ణంరాజు, చెన్నా లక్ష్మణరావు, గ్రామ జనసైనికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో భాష్యం రామకృష్ణ పుట్టినరోజు



**దేవరపల్లి మార్చి 1(ప్రభాత వార్త): భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థులు గొల్లగూడెంలోని భారతివికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించి పళ్ళు మరియు బియ్యం వితరణ చేసారు.విద్యార్థులను వికలాంగుల ఆశ్రమ నిర్వాహకులు కాగితపు భాస్కరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి. పేరయ్యనాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షబానా,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.**

## మొగల్తూరు కోట వద్ద గ్రామంలో జనంలోకి జనసేన బొమ్మిడి



మొగల్తూరు మార్చ్ 1 ప్రభాతవార్త : రాష్ట్ర జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనంలోకి జనసేన అనే కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళతో కలిసి మండలంలోని మొగల్తూరు కోట గ్రామంలో బుధవారం పాదయాత్ర నిర్వహించి జనసేన పార్టీ వోచర్స్ ను ప్రతి ఇంటికి వెళ్లి ఆయన స్వయంగా అందజేసి జనసేన పార్టీ యొక్క విధివిధానాలు ప్రజలకి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా నాయకర్ విలేకరుల సమస్యలు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నరసాపురం నియోజకవర్గంలో జనంలోకి జనసేన అన్న కార్యక్రమాన్ని భాగంగా 14వ రోజు ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క యోగక్షేమాలు ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు అందుతున్నాయి లేదని ప్రజలు అడిగి తెలుసుకున్నారు రానున్న రోజుల్లో రాష్ట్రంలో జనసేన పార్టీ గద్దె ఎక్కడ ఖాయమని ఆయన జోష్యం చెప్పారు అంతేకాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజల వద్దకు వచ్చి మాట తప్పను మడు తిప్పను నినాదాలు ఏమయ్యాయి ప్రశ్నించారు అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతిలో రాజధాని ఉండాలని ఇప్పుడేమో రాజధాని 3 చోట్ల నిర్మించాలని ఎంతవరకు సమానేశం అన్నారు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపికృష్ణ, దూది బాబు, ఉప్పులూరి రాంబాబు, మాదిరెడ్డి బాలాజీ, లక్కు బాబి, అయితం చిన్ని, దాసరి కృష్ణాజి,నల్లి నాగరాజు, అందే దొరబాబు, అందే కొండ, వాసర్ల ఆంజనేయులు, జంపా వాసు, పులపర్తి వీరబాబు, కొల్లాబత్తుల మహేష్, కొండేటి తాతాజీ, కటకంశెట్టి సాయి, కడలి త్రిమూర్తులు, గజ్జరపు ఫణి,వాటాల రామారావు మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నార

## బీసీ వర్గాల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం ...
### సోషల్ మీడియా జిల్లాకో ఇన్చార్జ్ పాటూరి శ్రీనివాస్, దొరబాబు

ఉండి, మార్చి1. ప్రభాత వార్త : బీసీ వర్గాల ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని సోషల్ మీడియా జిల్లా కో ఇన్చార్జ్ పాటూరు శ్రీనివాసరావు అన్నారు .మండల పరిధిలోని పెద్దపుల్లేరు గ్రామంలో శ్రీనివాస్ నివాసంలోబుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్న జగన్మోహన్ రెడ్డికి బీసీలందరూ అండదండగా ఉండాలన్నారు .బీసీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదని విమర్శించారు .టిడిపి అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఏం చేసిందని ప్రశ్నించారు.టిడిపి అధికారం కోల్పోయిన తర్వాత బీసీలు గుర్తొచ్చారని ఎద్దేవ చేశారు . యువ గళం పాదయాత్రలో లోకేష్ బాబు ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు చేయడం తగదని హితవు పలికారు .టిడిపి, జనసేన ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన 2024లో వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అత్యధిక శాతం ఎమ్మెల్యే సీట్లు గెలిచి రెండోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి ,సంక్షేమ, రెండు కళ్ళుగా పాలన సాగుతుందని తెలిపారు ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ అందరూ ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు .పార్టీ కార్యక్రమాలను అభివృద్ధి, సంక్షేమం ,పథకాలను విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు .

## ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జి ల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, బందోబస్త్ ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులతో రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంకే.మీనా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఏలూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుహక్కు వినియోగించుకునే ప్రజాప్రతినిధులకు గుర్తింపు కార్డులు, ఓటర్ స్లిప్ లు అందిస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా 8 మంది డిఎస్పీ లు, 10 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 230 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్త్ ప్రణాళిక రూపొందించామన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై అధికార్లతో సమీక్షించారన్నారు. పోలింగ్ నిర్వహణకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ అధికారులుగా తాసిల్దార్, డిప్యూటీ తహసీల్దార్లను నియమించామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. పోలింగ్ సిబ్బందికి మార్చి 2వ తేదీన, మైక్రో ఆబ్జర్వర్లకు మార్చి 4వ తేదీన శిక్షణ అందిస్తున్నామన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు కూడా ఏర్పాట్లు పూర్తి చేశామని, కౌంటింగ్ కు 5 టేబుల్స్ ఏర్పాటు చేశామని, 5 టేబుల్స్ కు 5 గురు జిల్లా అధికారులను పర్యవేక్షకులుగా నియమించామన్నారు. జిల్లాలో ఓటర్ కార్డుకు ఆధార్ అనుసందాన ప్రక్రియను 89.51 శాతం పూర్తి చేశామని, దీనిని 93 శాతానికి తీసుకువెళ్తామన్నారు. ఎన్నికల సామాగ్రి స్థానికంగా కొనుగోలు చేసేందుకు ఏలూరు ఆర్డీఓ ని నోడల్ అధికారిగా నియమించామన్నారు. కౌంటింగ్ సిబ్బందికి మార్చ్ 4వ తేదీ, 15వ తేదీన శిక్షణ అందిస్తున్నామన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను వెబ్ క్యాస్టింగ్ కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఎక్కడా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు లేవని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి . అరుణ్ బాబు, డిఆర్వో ఏవిఎన్ఎస్.మూర్తి, సెబ్ అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ లు పెంచెల్ కిశోర్, ఝాన్సీరాణి, జిల్లాపరిషత్ సీఈఓ కె. రవికుమార్, డీఆర్డీఏ పీడీ విజయరాజు, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఎన్. బాలకృష్ణన్, నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, డ్వామా పీడీ రాంబాబు, కలెక్టరేట్ ఏఓ రమాదేవి, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పశ్చిమ జిల్లా ప్రజా ప్రయోజనాల శాశ్వత న్యాయపీఠం చైర్ పర్సన్ గా మేరీ గ్రేస్ నియామకం



ప్రభాతవార్త-ఏలూరు : ప్రజా ప్రయోజనాల శాశ్వత న్యాయ పీఠాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు న్యాయ సేవాధికార సంస్థ భవనంలో బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా ప్రయోజనాల శాశ్వత న్యాయపీఠం చైర్ పర్సన్ గా ఎ.మేరీ గ్రేస్ కుమారి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ 2002వ సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థ చట్టం 1987 సవరణ ద్వారా ప్రజా ప్రయోజనాల శాశ్వత న్యాయ పీఠం చట్టాన్ని అమలులోకి తెచ్చిందని తెలిపారు. దీని ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రజలు ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వారి సమస్యలు కోర్టులో వేయకుండా ఉన్నవారికి నేరుగా ఈ న్యాయ పీఠాన్ని ఆశ్రయించి వచ్చిన తెలిపారు. వీరికి న్యాయపరంగా ఉచితంగా సమస్యను పరిష్కరించడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ శాశ్వత లోక్ అదాలత్ లో కోటి రూపాయల వరకు సమస్యలను విచారించడం జరుగుతుందన్నారు. ఇరువురి పార్టీల సమన్వయంతో, సామరస్యంగా వ్యాజ్యాని త్వరిత గతిని పరిష్కరించి అవార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇరు పార్టీల మధ్య రాజీ కుదరని పక్షంలో ఇరు పార్టీల యొక్క వ్యాజ్యము మరియు వారి సమర్పించిన పత్రాలు పరిశీలనకు తీసుకొని అవార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. శాశ్వత అవార్డు పొందిన తర్వాత ఈ అవార్డును వేరే కోర్టులో అప్పీలు, ఛాలెంజ్ చేసుకునే అవకాశం లేదని తెలిపారు. ఈ ప్రజా ప్రయోజనాలు శాశ్వత న్యాయ పీఠం కేసులు మార్చి ఒకటి నుంచి పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రజా ప్రయోజనాల న్యాయ పీఠంలో 10 సమస్యలకు సంబంధించిన కేసులను స్వీకరించడం జరుగుతుందని జరుగుతుందని చెప్పారు. వీటిలో రవాణా కు చెందిన గాలి, రోడ్డు మరియు వాటర్ సంబంధించిన సమస్యలు, తపాలా, టెలిఫోన్, టెలిగ్రాఫ్, సర్వీసెస్ సేవలు, త్రాగునీరు, విద్యుత్తు, సంబంధించిన సేవలు, పారిశుద్ధ్యం, ఆసుపత్రి సర్వీస్, ఇన్సూరెన్స్ సేవలు, విద్య మరియు విద్యాసంస్థలు సమస్యలు, గృహాలు మరియు రియల్ ఎస్టేట్ సేవలు, బ్యాంకు, ప్రైవేటు ఫైనాన్స్ సమస్యలు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సంబంధించిన సేవల సమస్యల ను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ ప్రజాప్రయోజనాలు శాశ్వత న్యాయ పీఠాన్ని ప్రజలందరూ సద్వినియం చేసుకొని సుఖంతమైన జీవితాన్ని గడపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ముందు ప్రజా ప్రయోజనాల శాశ్వత న్యాయ పీఠం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మేరీ గ్రేస్ కుమారికి ప్రముఖ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.